

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 26, ఆగష్టు 2025 16 పేజీలు






## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలి

కలెక్టర్ ఎం. హనుమంతరావు



పురుగులు పడుతున్న వైనం

ఆదేశాల కోసం ఎదురుచూపులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,116 చౌక ధరల దుకాణాలు

దొడ్డు బియ్యం భద్రపరిచేందుకు ఇబ్బంది పడుతున్న డీలర్లు

# భద్రత..భారం

### ఆరు మాసాలుగా నిల్వ ఉన్న దొడ్డు బియ్యం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
పేద ప్రజల సంక్షేమం దృశ్య ఏళ్ల తరబడి చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం సరఫరా చేస్తున్నారు. మొదటినుంచి దొడ్డు బియ్యాన్ని ప్రజలకు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు రూపాయలకు కిలో బియ్యం అందించారు. ఆ తర్వాత రూపాయికి కిలో బియ్యం అందించారు. దొడ్డు బియ్యంతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. గురుకుల పాఠశాలలకు, సంక్షేమ వసతి గృహాలకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండడంతో విద్యార్థులకు అన్నం మింగుడు పడటం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిమిత్తం కూడా దొడ్డు బియ్యాన్ని సరఫరా చేశారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.

దొడ్డు బియ్యం తో తయారు చేసిన అన్నం తినేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపలేదు. అంతేకాకుండా దొడ్డు బియ్యము బ్లాక్ మార్కెట్కు కూడా తరలింది. మధ్య దళారీలకు దొడ్డు బియ్యం వ్యాపారం ఎంతగానో ఉపయోగపడింది. ఈ బియ్యం వ్యాపారం కొంతమందిని ధనవంతులుగా మార్చగా మరి కొంతమంది కేసులపాలై నానా అవస్థలు పడ్డారు. దొడ్డు బియ్యం పంపిణీ పక్కదారి పడుతుందని, పేద ప్రజలకు ఆశించిన ప్రయోజనం కలగడం లేదని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. మార్చి 30న ఉగాది పర్వదినం సందర్భంగా హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం



2 లో..



2 లో..

# అయ్యోపాపం.. అందని జీతం

అర్ధాకాలితో అలమటిస్తున్న చిరు ఉద్యోగులు

11 మాసాలుగా నిల్చిపోయిన వేతనాలు

సమస్యల సుడిగుండంలో బాధిత కుటుంబాలు

దాటవేసే ధోరణిలో ఏజెన్సీల నిర్వాహకులు

భువనగిరి, ప్రభాతవార్త
దినం పనిచేస్తే పూట గడవని చిరు ఉద్యోగులకు నిధుల లేమి సమస్య కొట్టుమిట్టాడుతుంది. రెగ్యూలర్ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఔట్ సోర్సి ంగ్, కాంట్రాక్టు ఉద్యోగులు కీలక విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఏళ్ల తరబడి నుంచి విధులు నిర్వహిస్తున్నా ఔట్ సోర్సి ంగ్ సిబ్బందికి ఏనాడు నెల వారిగా వేతనాలు అందిన దాఖలాలు లేవు. చేసేది చిరు ఉద్యోగం అయినా గత 11 మాసాలుగా వేతనాల చెల్లింపులు నిల్చిపోయాయి. ప్రధానంగా భూ సేకరణ విభాగంలో కీలక

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అన్ని రిజిస్టర్లను

## సక్రమంగా నిర్వహించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఆగస్టు 25 ప్రభాతవార్త తిప్పర్తి
ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా ,తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ,ఈడిడి రిజిస్టర్ లను పరిశీలించారు.



2 లో..

# భారమైన భద్రత

(మొదటి పేజీ తరువాయి..)

పంపిణీ ప్రారంభించారు. ఏప్రిల్ మాసం నుండి పేద ప్రజలకు రేషన్ కార్డులు కలిగిన వారికి సన్నబియ్యాన్ని అందజేస్తున్నారు. అంతకు ముందు ఉన్న దొడ్డు బియ్యాన్ని పక్కనపెట్టి డీలర్లు నిల్వ ఉంచారు. ప్రతి నెల వస్తున్న సన్నబియ్యాన్ని మాత్రం ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. సన్న బియ్యం పంపిణీకి రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన వచ్చింది. ప్రతి ఒక్క రూ హర్షం వ్యక్తం చేస్తూ సన్నబియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా పొందుతూ మూడు పూటలా కడుపునిండా అన్నం తింటున్నారు. అంతేకాకుండా కొత్త రేషన్ కార్డులను కూడా ప్రభుత్వము పంపిణీ చేసింది. జూలై 14న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. వారికి కూడా సన్న బియ్యం పంపిణీ తో పాటు ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దీంతో ఇప్పటికీ రేషన్ కార్డులను అర్హులందరూ పొందుతున్నారు. సన్నబియ్యం అందుకుంటూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటున్నారు. ఈ రెండు కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. అయితే దొడ్డు బియ్యం మాత్రం భద్రపరచాలంటే ఆరు మాసాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా చౌక ధరల దుకాణాల డీలర్లకు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో దొడ్డు బియ్యాన్ని ఏప్రిల్ మాసం నుండి నేటి వరకు డీలర్లు భద్రపరుస్తూ వస్తున్నారు. దీంతో పురుగులు పడుతున్నట్లు డీలర్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బియ్యం ముక్క వాసన కూడా వస్తున్నాయి. కొన్నిచోట్ల డీలర్లకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో వర్షాలకు దొడ్డు బియ్యం తడిసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎంతకాలం దొడ్డు బియ్యాన్ని నిల్వ ఉంచాలో అర్థం కాని పరిస్థితి డీలర్లకు నెలకొంది. దొడ్డు బియ్యం లో పోర్డు పైడు రైను కలపడంతో పురుగులు పట్టి తుట్టెలు కడుతున్నాయి. కొన్నిచోట్ల ఎలుకలు కూడా తింటున్నాయి. అంతేకాకుండా ఎం ఎల్ ఎస్ పాయింట్ల లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం పరిస్థితి కూడా అదే విధంగా తయారైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2,116 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో సుమారు 12,085 క్వింటాళ్ల దొడ్డు బియ్యం నిల్వ ఉన్నట్లు సమాచారం. దీని విలువ సుమారు 4.35 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. నల్లగొండ జిల్లాలో సుమారు 9540 క్వింటాళ్ల బియ్యము నిల్వ ఉండగా 3.43 కోట్ల రూపాయలు విలువ ఉంటుందని అంచనా. యాదాద్రి భువనగిరి జిల్లాలో 16 వేల క్వింటాళ్ల దొడ్డు బియ్యం నిల్వ ఉందని దీని విలువ సుమారు 5.76 కోట్ల రూపాయలు ఉంటుందని అంచన. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 37,624 క్వింటాళ్ల దొడ్డు బియ్యం నిల్వ ఉన్నట్లు తెలుస్తోంది. వీటి విలువ 13.54 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలలో 610 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. అదేవిధంగా నల్గొండ జిల్లాలో 33 మండలాలు 844 గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో ఒక చౌక ధరల దుకాణం ఉంది. అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు 421 గ్రామాలు ఉన్నాయి. ప్రతి చౌక ధరల దుకాణంలో కొంత మొత్తంలో దొడ్డు బియ్యము నిల్వలు ఉన్నట్లు స్పష్టమవుతుంది. నిల్వ ఉన్న దొడ్డు బియ్యానికి పురుగులు పడుతున్నట్లు డీలర్లు భద్రపరచటము భారమవుతుందని తమ దృష్టికి వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కానీ ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు వచ్చేంతవరకు దొడ్డు బియ్యాన్ని జాగ్రత్తపరచాల్సిన బాధ్యత డీలర్ల దేనని అధికారులు అంటున్నారు. డీలర్లు మాత్రమే తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతము గురుకుల హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యాన్ని అందజేస్తుండడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి కూడా మంచి స్పందన వచ్చింది.



# సైబర్ నేరాలకు పాల్పడుతున్న 13 మంది వ్యక్తుల అరెస్టు

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

గత రెండు రోజుల క్రితం ఎన్‌సీఆర్‌పీ (నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్) ద్వారా జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు అందిన ఫిర్యాదుల మేరకు టేకులపల్లి పోలీసులు, జిల్లా సైబర్ క్రైం పోలీసులు సంయుక్తంగా ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉన్న 13 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారని ఎస్పీ రోహిత్‌రాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. టేకులపల్లి మీ సేవా కేంద్రాన్ని నడుపుతున్న బోడా శ్రీధర్ అనే వ్యక్తికి టెలిగ్రామ్ యాప్ ద్వారా పరిచయమైన సైబర్ నేరగాళ్లు ఇతరులకు నగదును బదిలీ చేస్తే కమీషన్ ఇస్తామని చెప్పడంతో ఇతనితో పాటు టేకులపల్లి మండలానికి చెందిన మరో 12 మంది చదువుకున్న యువకులు నకిలీ పత్రాలతో 60 కరెంట్ అకౌంట్ల తెరిచి ఇతరుల బ్యాంకు ఖాతాల్లోకి నగదును పంపిస్తూ కమీషన్లు పొందుతూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. గత ఆరు నెలలుగా మొత్తం రూ.8.5 కోట్ల లావాదేవీలు జరిగినట్లుగా గుర్తించడం జరిగింది. వీరి వద్ద నుంచి 12 సెల్ఫోన్లు, ఒక బ్యాంకు పాస్ బుక్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. దేశవ్యాప్తంగా వీరి బ్యాంకు ఖాతాలపై 108 ఫిర్యాదులు అందాయి. పట్టుబడిన వారిలో ఏ1గా బోడా శ్రీధర్, బోడా రాజేష్, బోడా రాజన్న, బానోత్ జగదీష్, తేజావత్ నరేష్, పి.పవన్‌కల్యాణ్, భూక్యా వీరన్న, జాటోత్ నరేష్, బోడా జంపన్న, బోడా రాజారాం, భూక్యా ప్రవీణ్, మాలోత్ ప్రవీణ్, ఉరిమళ్ల భరత్ కృష్ణ ఉన్నారు. పట్టుబడిన ఈ 13 మంది వ్యక్తులను జుడీషియల్ రిమాండ్ నిమిత్తం ఇల్లెందు కోర్టుకు తరలించడం జరిగింది. సైబర్ నేరగాళ్లను టేకులపల్లి పోలీసు అధికారులు టేకులపల్లి సీఐ సత్యనారాయణ, ఎస్సై రాజేందర్, సైబర్ క్రైం సీఐ జితేందర్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా అమాయకుల ఖాతాల నుంచి డబ్బులను కాజేయాలని చూస్తున్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా సైబర్ నేరానికి గురై నగదును కోల్పోతే వెంటనే 1930కి ఫిర్యాదు చేస్తే కోల్పోయిన నగదును తిరిగి పొందే అవకాశం ఉంటుందని చెప్పారు.

# అయ్యో పాపం.. అందని జీతం..

(మొదటి పేజీ తరువాయి..)

ఫైల్స్‌ను చూసే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు నిల్చిపోవడంతో ఆర్థికలితో అలమటిస్తున్నారు. ఇదే తరహాలో విద్యా, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, పురపాలక శాఖ, రెవిన్యూ శాఖలో పనిచేసే సిబ్బంది సైతం నెలల తరబడి వేతనాల చెల్లింపులు నిల్చిపోతున్నాయి. దీంతో వేతనాలపై ఆదారపడిన కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది. కుటుంబం గడవడమే తమకు భారంగా మారిందని, బకాయి వేతనాల ను సకాలంలో చెల్లించాలని సంబంధిత ఉన్నతా ధికారులకు వారి గోడును వినిపించుకున్నా కనుకరించే నాథుడే కరువయ్యాడు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కొనసాగుతున్న రెవిన్యూ, విద్యా, వైద్య ఆరోగ్యశాఖ, మైనింగ్, పంచాయతీరాజ్, భూ సేకరణ, చేనేత జౌళీశాఖ, వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్ విభాగాల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందికి వేతనాలు సక్రమంగా జరుగకపోతుండటం తీరు పట్ల తమ గోడు ఎవ్వరికి చెప్పుకుంటే తీరుతుందో తెలియని గందరగోళ పరిస్థితుల నడుమ కాలం వెల్లదీయాల్సిన దుస్థితి నెలకొందని పలువురు ఔట్ సోర్సింగ్ సిబ్బంది "ప్రభాతవార్త"తో వాపోతున్నారు. దొరికిన చోటల్లా అప్పులు.. సప్పులు చేసి కుటుంబ భారాన్ని నెట్టుకొస్తున్నా తమ గోస మాత్రం తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి వేతన బకాయిలు పేరుకపోయి ఆర్థికలితో అలమటిస్తున్నా చిరు ఉద్యోగులకు నెల వారీగా వేతనాల చెల్లింపులు జరిగేలా సంబంధిత విభాగాల శాఖా అధిపతులు ఎలా చొరవ చూపి అపన్న హస్తం అందిస్తారో వేచి చూడాల్సిందే.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అంతేకాక ఆసుపత్రిలో ప్రదర్శించిన ఈ డి డి బోర్డును పరిశీలిస్తూ ఈడిడి బోర్డు,రిజిస్టర్ లో అందరు గర్భిణీ స్త్రీల ప్రసవ తేదీలు,వారి పూర్తి



వివరాలు లేకపోవడంపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్టర్లలో పూర్తి వివరాలు అన్నింటిని నమోదు చేయాలని ,ఈ వివరాల వల్ల భవిష్యత్తులో సక్రమ చికిత్స కు ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా వారి విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు .గతంలో తాను పాఠశాలను సందర్శించినపటికి ఇప్పటికీ పాఠశాల విద్యార్థులు చదువులో ఎంతో మెరుగ్గా ఉన్నారని, ఇలాగే చదువుకోవాలని, బాగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, తహసిల్దార్ రామకృష్ణ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తీసుకోవాలి

## నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు

## కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి

**కారేపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త**

సింగరేణి మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసే గణేష్ మండపాలకు నిర్వాహకులు తప్పనిసరిగా వివిధ శాఖల అనుమతులు తీసుకోవాలని తెలుపుతూ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని కారేపల్లి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి ఎస్సై బైరు గోపి లు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం నిర్వాహక కమిటీ సభ్యులు ప్రజలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో. సి ఐ మాట్లాడుతూమండపాలకు కర్రలు, ఇనుప పైపు, రేకులను నాణ్యమైన వాటిని వినియోగించి పటిష్టంగా ఏర్పాటు తీసుకోవాలని సూచించారు.ఇలా చేయడం ద్వారా గాలి, దుమారం వచ్చినప్పుడు మండపానికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. గణనాథుడి వద్ద దీపాలు వెలిగిస్తుండడాన్ని దృష్టిలో ఉంచుకొని దానికి దగ్గరలో అగ్నికి అంటుకునే స్వభావం కలిగిన వస్త్రాలు పూలదండలు, అలంకరణ సామగ్రి, పెట్రోల్, కిరోసిన్ లాంటి వాటిని ఉంచవద్దు అన్నారు. దీంతో పాటు విద్యుత్ తీగల ముందు మండపాలను ఏర్పాటు చేయరాదు. నిమజ్జనానికి తరలించే సమయంలో గణనాథుడిని వాహనంలోకి ఎక్కించే క్రమంలో ప్రమాదం జరిగే అవకాశం పొంచి ఉండే అవకాశం ఉందని అందుకే అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు.విద్యుత్ ప్రమాదాలపై ప్రధాన దృష్టి పెట్టాలని విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. మండపాల నిర్వాహకులు ఎక్కువ మంది అధికారికంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోకుండా స్తంభాలకు వైర్లను వేలాడదీస్తుంటారు. విద్యుత్ ప్రమాదాలు జరిగేందుకు ఇక్కడే అవకాశం ఉంటుందన్నారు. వినాయక చవితి ఉత్సవాలలో నిర్వాహకులు భక్తిరసమైన పాటలను మాత్రమే పెట్టాలి. అలాకాకుండా సినిమా పాటలు పెట్టి పవిత్రతను కోల్పోనియొద్దన్నారు.

# ఇద్దరు మావోయిస్టులను అరెస్టు చేసిన పోలీసులు

## ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో పోలీసులను హతమార్చిన, హింసాత్మక సంఘటనలలో పాల్గొన్న సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ మెంబర్, పార్టీ మెంబర్లను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించారు. కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ నిషేధిత సీపీఐ




మావోయిస్టులు సంచరిస్తున్నారని సమాచారం మేరకు సోమవారం ఉదయం వన్‌టౌన్ సిబ్బంది, జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు, మహారాష్ట్ర పోలీసులు సంయుక్తంగా బస్టాండ్ ఏరియాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు మావోయిస్టు సభ్యులను అరెస్టు చేయడం జరిగింది. వీరిలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తొంవిమ్మనార్ గ్రామానికి చెందిన ఒయం భూదు అలియాజ్ అశోక్ అలియాజ్ మదన్, అతని భార్య అయిన పోడియం రామే అలియాస్ శిల్పాలను అరెస్టు చేశారు. గత కొంత కాలంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీపై చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర పోలీసుల గాలింపు చర్యల నేపధ్యంలో వారి స్థావరాల నుంచి తప్పించుకుని చిన్న చిన్న గ్రుపులుగా ఏర్పడి వివిధ ప్రదేశాల్లో పారిపోతున్నారని, దీనిలో భాగంగా జిల్లా పోలీసులకు పట్టుబడ్డారని అన్నారు.

## స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 25*



నార్కట్ పల్లి పట్టణం లో పవన్ యాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన స్వస్తిక్ మోటర్స్‌ని నార్కట్ పల్లి మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంఉపాధితో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని అన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు ,మాజీ ఎంపీటీసీ సిలువేరు హేమలత గిరి,భరత్,జెనిగా ఐలయ్య, గొలుసుల చందు, ప్రజ్ఞపురం సత్యనారాయణ,వేముల సత్తయ్య,జాల సైదులు మంజుల, జేరిపోతుల భరత్, రాగిరి శివశంకర్, ఆకుల సత్తయ్య పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 25*




పెండింగ్‌లో ఉన్న 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంటును వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ డిమాండ్ చేసింది.సోమవారం విశ్వవిద్యాలయ ఆవరణలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో యూనివర్సిటీ కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 8,300 కోట్లకు ఏర్పడి పెండింగ్లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన రెండు సంవత్సరాలు కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలు పట్ల నిర్లక్ష్యం చేస్తూ వ్యవహరిస్తున్న తీరు పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారిందని మండిపడ్డారు. ఇంటర్మీడియట్,డిగ్రీ, పీజీ,ఇంజనీరింగ్ పూర్తి చేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్ ,స్కాలర్షిప్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్మెంట్ వస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న యజమాన్యాలపై ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు.ఒకవైపు రియంబర్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడవలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మోర పెట్టుకుంటున్నారని అన్నారు.ప్రభుత్వం హాస్టల్స్ లో సరైన మౌలిక వసతులు లేక రాష్ట్రంలో పూటకు ఒకచోట ఫుడ్ పాయిజన్స్ తో విద్యార్థుల జీవితాల పై రాష్ట్ర ప్రభుత్వం చలగాటమాడుతు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని వారు అన్నారు.ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదని యూనివర్సిటీ లలో అనేక సమస్యలు ఉన్న కానీ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయకుండా సరైన నిధులు కేటాయించకుండా యూనివర్సిటీ విద్యా వ్యవస్థని బ్రస్టు పట్టిస్తుంది అన్నారు.

విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదని ఉన్న విద్యాలయాలను విద్యా వ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదన్నారు.హాస్టల్ సమస్యలు పరిష్కరించి స్కాలర్షిప్‌లు విడుదల చేయక పోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ చేపడతామని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ శీనీది కన్వీనర్ రాజేష్, కార్యకర్తలు రాజు,కిరణ్, ఆకాష్,దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యురియాను అందజేయాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 25*

రైతులకు యూరియాను సకాలంలో అందించడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని,వెంటనే రైతులకు సరిపడా యూరియాను అందుబాటులోకి తేవాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల వ్యవసాయ అధికారి గౌతమ్‌కు వినతి పత్రం ఇచ్చి ఆఫీస్ ముందు రైతులతో ధర్నా నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చలగాటమాడొద్దునివ్యవసాయ శాఖ మంత్రి రైతన్నలను నిర్లక్ష్యం చేయొద్దని తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయడంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రా రైతాంగానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని, దీనివల్ల రాష్ట్రంలో రైతాంగం రోడ్లమీదకి వచ్చి క్యూ లైన్ లో నిలబడి తీవ్రమైన ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కోసం లైన్ కట్టేది రైతులే కాదు వాళ్ళు పనికిరాని వాళ్ళు, రోడ్లమీద తిరిగేవాళ్లు అని నీశిగ్గు గా మాట్లాడుతూ రైతన్నలను అపాస్యం చేసాడని ఆవేదన వ్యక్తం చేసారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 25*



ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే పేద విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించి పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని కోరారు మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు పి.రాంరెడ్డి .సోమవారం లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, పెన్సిల్లతో కూడిన కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసి కార్యనకమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు ఇంతటి సహాయ సహకారాలను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.క్లబ్ అధ్యక్షుడు పోరెడ్డి నరసింహ్మారెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయ సహకారాలను అందించడం ఆనందంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,చెర్వుగట్టు మాజి ధర్మకర్త గడ్డం పశుపతి, మాజి వార్డు సభ్యులు బెల్లి లింగయ్య, బాలల హక్కుల విద్యా కమిటి చైర్మన్ వస్తుప్పల చవంరదయ్య, యూత్ లీడర్ మేడబోయిన కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను వెంటనే తొలగించండి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 25*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని కూరగాయల అంగడి స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆద్వర్యంలో స్థానిక ఎంపిడిఓ ఉమేష్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని కూరగాయల అంగడి స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని పలుమార్లు అధికారులను కలసి కోరగా ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు అని విమర్శించారు, అంతేకాకుండా హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న చికెన్ సెంటర్ ను మూసివేయాలని కోరినా కూడా స్పందించడం లేదు అని అన్నారు.చికెన్ సెంటర్ నుండి వచ్చే దుర్వాసన వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తక్షణమే అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను తొలగించాలని లేనిచో పట్టణ ప్రజల సహకారంతో భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో ఆక్రమణలు తొలగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు నోముల నాగరాజు, పాల్వాయి భాస్కర్ రావ్,బెక్కంటి గణేష్, యవ మోర్చా మండల ఉపాధ్యక్షుడు ఏర్పుల పరమేష్, నాయకులు వడ్డెగోని రామలింగం, మేడబోయిన శేఖర్, లింగాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంచర్ల జన్మదిన వేడుకలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 25*



మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ విద్యార్థి నాయకులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ భూపాల్ రెడ్డి సారథ్యంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని,విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన కృషి విశేషమని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయనను చూసి యువత ప్రేరణ పొందుతున్నాము" అని గుర్తుచేశారు.భూపాల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆటో డ్రైవర్లందరూ లైసెన్సు కలిగి ఉండాలి




*హుజూర్ నగర్ క్రైమ్ ,ఆగస్టు 25 , ప్రభాతవార్త:*

ప్రతి ఆటో డ్రైవర్ చెల్లుబాటు అయ్యే లైసెన్సు కలిగి ఉండాలని ఎస్ఐ బి మోహన్ బాబు సూచించారు. సోమవారం పోలీస్‌స్టేషన్ లో ఆటో డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై అవగాహన కలిగించారు. మద్యం , మత్తు పదార్థాలు సేవించి ఆటో నడపరాదని , ఆటోలను అతివేగంగా నడపరాదని, ప్రతి ఒక్కరూ యూనిఫామ్ ధరించాలన్నారు. ఆటో డ్రైవర్ లు మహిళా ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని హెచ్చరించారు. ఎటువంటి నేరాలకు పాల్పడకుండా గమ్యస్థానాలకు చేరవేయాలన్నారు. ఆటోల్లో అనుమానాప్పద వ్యక్తులు ఎక్కినప్పుడు వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు నోటీసు చేస్తే తమకు తెలియచేయాలన్నారు. ప్రతి ఆటోకు ఇన్సూరెన్స్ ,ఫిట్ నెస్ డాక్యుమెంట్స్ ఉండాలని ,ఆటోలలో నిబంధనలు అధిగమించి ప్రయాణికులను ఎక్కించరాదని ,శక్తికి మించి ఓవర్ లోడ్‌తో వెళ్లకూడదని ఎస్ఐ హెచ్చరించారు.

## ఆత్మరక్షణకు కరాటే అత్యవసరం




*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 25*

నేటి సమాజంలో ముఖ్యంగా మహిళలకు ఆడపిల్లలకు ఆత్మ రక్షణ విద్య అత్యవసరమని కరాటే మాస్టర్ శ్రీపతి గణేష్ అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఎంతో మంది విద్యార్థులకు కరాటేలో శిక్షణను అందిస్తున్న గణేష్ ఇటీవలి నల్లగొండ జిల్లా కేంద్రంలో మహిళా పోలీసులకు ఆత్మరక్షణకు సంబంధించిన శిక్షణను మెళకువలను నేర్పించినందుకు గాను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆయనను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని ,పురస్కారాన్ని అందించారు.జిల్లా స్థాయిలో ప్రశంసా పత్రాన్ని పొందిన గణేష్‌ను పట్టణ కేంద్రంలోని ఆయన బంధు మిత్రులు,శ్రేయోభిలాషులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థి దశనుండే తమ పిల్లలకు ఆత్మరక్షణ కొరకు కరాటేను నేర్పించడం ఎంతో అవసరమని అన్నారు.దీనిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు.ప్రతి సంవత్సరం వేసవి శిబిరంలో బాగంగా తాను ఎంతో మంది విద్యార్థులకు కరాటేలో శిక్షణను ఇస్తున్నానని అన్నారు. చదువుతో పాటు కరాటే, ఆటలు వంటివి కూడా తప్పనిసరి అని అన్నారు.

## యూరియా కోసం పడిగాపులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 25*

ఎన్ని చర్చలు సాగినా, ఎంతమంది ఆవేదన వ్యక్తం చేసినప్పటికీ రైతన్నలకు అగచాట్లు తప్పడంలేదు.ఒక వైపు సాగుకు సిద్ధమవుతున్నా



మరోవైపు యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు.మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో రైతు వేదిక వద్ద రైతన్నల కష్టాలు కొనసాగుతున్నాయి.యూరియా కోసం తెల్లవారుఝామున 5 గంటల నుండే రైతులు బారులు తీరారు.యూరియా నిల్వలు తక్కువగా ఉన్నాయని అధికారులు ప్రకటించడంతో రైతులు తీవ్ర ఆందోళణ చెందుతున్నారు.తమ పంటలకు కీలకమైన యూరియా అందక ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు వెంటనే స్పందించి యూరియాను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు.

# నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడమే కళాశాల లక్ష్యం

**కోదాడ, ఆగస్ట్ 25, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన సాంకేతిక విద్యను అందించటమే కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. సోమవారం కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు. కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అని, రెండు దశాబ్దాల నుండి వందలాది మంది విద్యార్థినులు



ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ కళాశాలలోని వసతులను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కళాశాలలో చదువులతోపాటు కరికులం, కోకరికులం అంశాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో అర్హత కలిగిన



అధ్యాపకులతో పాటు ల్యాబ్లు, డిజిటల్ లైబ్రరీ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్‌రెడ్డి, స్రవంతి, జనార్ధన్, ఎజాజ్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు, తల్లితండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.




## సరిపడ యూరియా అందించాలని ఆందోళన

**నడిగూడెం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**



యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నందున సరిపడా యూరియా అందించాలని రైతులు స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం నందు సోమవారం ఆందోళన చేశారు. ఒక్కొక్క రైతుకు ఒక బస్తా చొప్పున యూరియా ఇవ్వడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అధికారులతో వాదనకు దిగారు. ప్రస్తుతము 10 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నందున అందుకు అనుగుణంగా రైతులకు ఒక బస్తా చొప్పున యూరియా అందిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్ రైతులకు వివరించారు. అయినప్పటికీ రైతులు సంతృప్తి చెందక అధికారులతో వాదనకు దిగారు. ప్రస్తుతము ఉన్నవరకు యూరియా తీసుకెళ్లాలని తిరిగి యూరియా సరఫరా కాగానే అందజేస్తామని తెలిపారు. దీంతో రైతులు ఆందోళన విరమించి బస్తా చొప్పున యూరియా తీసుకువెళ్లారు. నానో యూరియాను తీసుకునేందుకు రైతులు ఆసక్తి చూపటం లేదు. దీంతో ఉన్న యూరియా రైతులకు సరిపడా అందడం లేదు. ప్రభుత్వము తమ ఇబ్బందులను గుర్తించి అవసరానికి తగిన విధంగా యూరియా అందించాలని రైతులు కోరారు.

## సత్యాగ్రహ దీక్షకు మునగాల బీసీ నాయకుల సంఘీభావం

**మునగాల ఆగస్టు 25 ప్రభాతవార్త:**



బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కోసం బీసీ సబ్ ప్లాన్ కేటాయించాలని సోమవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ నందు బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నిర్వహిస్తున్న సత్యాగ్రహ దీక్షా కార్యక్రమానికి మునగాల మండల బీసీ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం సగానికి పైగా ఉన్న బీసీలకు అన్ని పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి. రంగా, వేట. శివాజీ, పోలంపల్లి సుధాకర్ గౌడ్, బత్తులకిరణ్, గంటపంగు. బుచ్చయ్య, సతీష్, నరేష్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామర్థ్యాల పెంపునకు టీఎల్ఎం మేళా

ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు

**అనంతగిరి ఆగస్టు 24 ప్రభాత వార్త:**





అభ్యసన సామర్థ్యాల పెంపునకు టీఎల్ఎం మేళాలు దోహదపడుతాయని ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీఎల్ఎం మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎల్ఎం మేళాతో పిల్లలకు సులభతరంగా బోధన చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రదర్శనగా తీసుకొచ్చిన టీఎల్ఎం మేళాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు పిల్లల మనస్సులో నిలిచిపోతాయనీ అభినందించారు. విద్యార్థులకుసులభతరంగా బోధించేందుకు ఈ మేళాలు ఉపకరిస్తాయన్నారు. మండల వ్యాప్తంగా 25 పాఠశాలల నుండి 96 ఎగ్జిబిట్స్ రావడం జరిగిందని, వాటిలో ప్రతిభ కనబరిచిన పదింటిని జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పురుషోత్తం, త్రిపురవరం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లక్ష్మీనరసయ్య, రిసోర్స్ పర్సన్స్ శేఖర్, నాగేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, మీరావలి, రమేష్, ఏడుకొండలు, రంగయ్య, సతీష్, సిఆర్పిలు వెంకటరమణ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ప్రతిమల్ని పూజించి పర్యావరణాన్ని కాపాడాలి

**కోదాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త:**




పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి శ్రీధర్ పేర్కొన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణంలో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత సన్నే శశికుమార్ దంపతుల సహకారంతో 500 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణం దెబ్బతింటుందని, ప్రతి ఒక్కరు పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారుగండ్ల ప్రవీణా రాజశేఖర్, రంగారావు, వెంపటి ప్రసాద్, భార్గవి తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయక విగ్రహాలతో ర్యాలీ

అభినందించిన ఎమ్మెల్యే

**నడిగూడెం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**



నడిగూడెం మండలంలోని కరివిరాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ నిర్మూలించే క్రమంలో మట్టి గణపతిని తయారు చేయాలనే దృఢ సంకల్పంతో విద్యార్థులు వివిధ రకాల గణేశుని విగ్రహాలను బంకమట్టితో తయారుచేసి గ్రామంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో పిల్లలు ర్యాలీ నిర్వహిస్తుండగా స్థానిక కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి విద్యార్థులకు ఎదురుపడి వారిని ఎంతో ఆప్యాయంగా పలకరించి వారు చేసిన విగ్రహాలను చూసి సంతోషించి మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం సాయి ఈశ్వరి విద్యార్థులతో చేయించిన మట్టివిగ్రహాలను చూసి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ప్రిన్సిపాల్, విద్యార్థులను అభినందించారు. మట్టి విగ్రహాలని పూజించాలని విద్యార్థులు ఈ సందర్భంగా సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాల వినియోగము అవసరమన్నారు. రంగురంగుల రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఉపయోగించడం ఆ తర్వాత నీళ్లలో నిమజ్జనం చేయడం ద్వారా మీరు కలుషితమవుతుందని పర్యావరణానికి దెబ్బ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వీరశేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల ధర్నా : తాసిల్దార్ కి వినతి

**మునగాల ,ఆగస్టు 25 , ప్రభాతవార్త:**



మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు రేషన్ డీలర్లు ధర్నా నిర్వహించి తహసిల్దార్ సరిత కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం జిల్లా కార్యదర్శి గొల్లపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ 2025 సంవత్సరం ఏప్రిల్ నెల నుండి ఆగస్టు నెల వరకు గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు ఇవ్వాల్సిన కమిషన్ నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో, రేషన్ డీలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అప్పులపాలై జీవనం గడిస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఐదు నెలల కమిషన్ బకాయిలు రేషన్ డీలర్ల ఖాతాలలో జమ చేయాలన్నారు, రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలో రేషన్ డీలర్ల ఖాతాలో ఒకేసారి జమ చేసేలా నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు రమాదేవి, ఆంజనేయులు, సైదులు, నాగుల్ మీరా, శోభ, వెంకన్న, కళింగ రెడ్డి, మల్లికార్జున్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల పరామర్శ

**నడిగూడెం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్.కె. మస్తాన్ అస్వస్థత కు గురికావడంతో సోమవారము మండల సిపిఎం నాయకులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, శాఖ కార్యదర్శి కె. భద్రయ్య, అంజయ్య పరామర్శించిన వారిలో ఉన్నారు.

## రేషన్ డీలర్లకు 5 నెలల కమీషన్ ఇప్పించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 25 ప్రభాతవార్త*

రేషన్ డీలర్లకు 5 నెలలుగా ఇవ్వవలసిన కమీషన్‌ను వెంటనే ఇవ్వాలని రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షురాలు ఇట్టిమళ్ల సువార్త మధు, ప్రధాన కార్యదర్శి రాగం లింగయ్యలు కోరారు. సోమవారం తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ హుజూర్‌నగర్ ఆర్డీవో వి.శ్రీనివాసులుకు డీలర్లు వినతిపత్రం అందించిన సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న రేషన్ షాప్ డీలర్లకు 5నెలలుగా సుమారు రూ.50 వేలు కమీషన్ చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. హమాలీ ఖర్చులు, ఎగుమతి, దిగుమతి, రవాణ ఖ ర్చులు పెరిగిపోయి వాటిని చెల్లించేందుకు ప్రభుత్వం నుంచి రావాల్సి న కమీషన్ రాకపోవడంతో ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు లచ్చుమళ్ల నాగేశ్వరరావు, ధనమూర్తి, బి.నాగేశ్వరరావు, సతీష్‌కుమార్, కాశయ్య, అజ్మతుల్లా, నాగమణి, దివ్య, సీతారాములు, సమ్మెట సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన ..

### .. ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ మోహన్‌బాబు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 25 ప్రభాతవార్త*




సోమవారం వార్త పత్రికలో ప్రచురితమైన 'ఆటోలపై సర్కస్ ఫీట్ల ప్రయాణం' కథనానికి స్పందించిన హుజూర్‌నగర్ ఎస్ఐ బండి మోహన్‌బాబు ఆటో డ్రైవర్లను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సి లింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ బండి మోహన్‌బాబు మాట్లాడుతూ ఆటోలలో నిర్ధేశించిన విధంగా మాత్ర మే ప్రయాణీకులను ఎక్కించుకొని వారిని తరలించాలని అలాగే వాహనాలకు అన్ని రకాల రవాణా అనుమతులైన వాహనం ఆర్‌సి, ఇన్సూ రెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు కలిగి ఉండటంతోపాటు ప్రతి డ్రైవర్ విధిగా లైసెన్స్ బ్యాడ్జితోనే వాహనాలు నడపాలన్నారు. గూడ్స్ వాహనాలలో ప్రయాణీకులను ఎక్కించుకొని రవాణ చేయరాదని తెలిపారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపరాదని, లైసెన్స్ లేకుండా ఇతర ధృవపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే డ్రైవర్లపై పోలీస్ కేసులు నమోదు చేసి ఆటోలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రయాణీకులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాల్సి న బాధ్యత ఆటో డ్రైవర్లపై ఉంటుందనే విషయం గుర్తుంచుకొని వాహనాలు వేగంగా నడపకుండా జాగ్రత్తపడాలని వారికి తెలిపారు.

## శ్రీస్వయంభును దర్శించుకున్న హుజూర్‌నగర్ మెజిస్ట్రేట్



*మేళ్లచెరువు ఆగష్ట్ 25 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును సోమవారం హుజూర్‌నగర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు. మహాలింగార్చన, ఏకాదశ రుద్రాభిషేకములు, మంగళ హారతులు కార్య క్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి జడ్జి దంపతులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదములను అం దజేశారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



*మఠంపల్లి. ఆగస్టు 25 ప్రభాతవార్త:*

ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు మట్టంపల్లి శ్రీ. బాబు మండల కేంద్రంలోని మాంట్ ఫోర్ట్ పాఠశాలలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగాపనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, తిగిలీ కార్డ్ వివరాలు, వీగిశి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 ..టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారంఇవ్వాలని కోరారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యమంలో పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ రెడ్డి, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ సునీల్, లింగరాజు, హోమ్ గార్డ్ రవి, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, కృష్ణ, విద్యార్థిని విద్యార్థులు మరియు బోధన సిబ్బంది పాల్గొన్నారు...

## రేషన్ డీలర్ల కమీషన్ చెల్లించాలంటూ వినతి

*కట్టంగూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త,*



గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు రావల్సి న కమీషన్‌ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం మండల రేషన్ డీలర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు డిప్యూటీ తహసీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్ కు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బెల్లి సింహాద్రి, ప్రధాన కార్యదర్శి కొండ నరసింహలు మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు కమీషన్ రావాల్సి ఉన్నప్పటికీ చెల్లింపులు జరగకపోవడం తో డీలర్లు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావల్సి న కమీషన్‌ను వేర్వేరుగా కాకుండా, గతంలో మాదిరిగానే ఒకేసారి చెల్లించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బెల్లి సింహాద్రి, కొండ నర్సింహా, నాయకులు గాదగోని వెంకన్నగౌడ్, ఇల్లెందుల రామ్మూర్తి, ఆకుల సోమేశ్వర్, చింతల శంకర్, నర్సింగ్ లింగయ్య, శనోముల సుకునమ్మ, కొండ్ర పుష్ప, వీరమల్ల మంజుల, చింత నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా చేయాలంటూ సిపిఎం వినతి

*కట్టంగూర్, ఆగస్టు 25, ప్రభాత వార్త,*

కట్టంగూరు మండల కేంద్రంలోని పిఎసిఎస్ సహకార సంఘం దగ్గర రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు విమర్శించారు. మేరకు సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయ అధికారులు పంపించినటు వంటి నివేదిక ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు యూరియా పంపిణీ చేయలేదని, యూరియా కోసం రైతులు ఎదురు చూస్తున్నార న్నారు. మండలానికి అవసరమైన యూనియన్ అందించడంలో కేంద్ర బిజెపి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతుల పట్ల నిరక్ష్యంగా ఉన్నాయని, ఇప్పటికైన రైతాంగానికి అవసరమైన యూరియాను అందించాలని వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు గోగిరెడ్డి సందీప్ రెడ్డి, రైతులు అవుట అంజయ్య, అబ్బగోని యాదగిరి, సాగర్ రెడ్డి, అంజిరెడ్డి, రేణుక , నరసింహ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని

*..హుజూర్ నగర్ రూరల్ ,ఆగస్టు 25, ప్రభాత వా*



మ్తండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ బొల్లం వెంకటేశ్వర్లు విద్యార్థులకు 6 వేలు విలువ చేసే క్రీడా దుస్తులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు పెంపుదలకు తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీడీ వి.మైసయ్య, నాగమోహన్ రావు, శ్రీనివాస్ ,రామకృష్ణ, నరేష్, జైరామ్ ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ అమ్మవారి జాతర.



*.హుజూర్ నగర్ రూరల్ ,ఆగస్టు 25, ప్రభాత వార్త*

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో రెండు రోజుల పాటు జరిగే ముత్యాలమ్మ జాతరలో భాగంగా సోమవారం గ్రామ ప్రజలు కనకదుర్గ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఊరేగింపుగా ట్రాక్టర్ ప్రభలతో, అమ్మవారి వేషధారణలతో ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. బూరుగడ్డ గ్రామంలో గత 100 సంవత్సరాల క్రితం వెలసి నడయాడిన కనకదుర్గమ్మ తల్లి తిరిగి తన దివ్య రూపంలో భక్తులకు కనువిందు చేయడంతో గ్రామ ప్రజలు ఆనందోత్సవాల మధ్య జాతరను జరుపుకున్నారు. అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ్, యరగాని గురవయ్య, యరగాని నాగరాజు, గూడెపు నవీన్, యరగాని బిక్షం , మట్టయ్య , నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబండగూడెం జిపికు టేబుల్, చైర్లు బహుకరణ

*మేళ్లచెరువు ఆగష్ట్ 25 ప్రభాతవార్త*



మండలంలోని నల్లబండ గూడెంలో సోమవారం గ్రామ పంచాయితీ కార్యాలయంనకు తుమ్మ కొమ్మ నగేష్ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు సంధ్యారావు, వెంకటేశ్వర్లు టేబుల్, చైర్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బండి రామకృష్ణ, రమేష్, నాగరాజు, నాగిరెడ్డి, నర్స య్య, వీరబాబు, శేఖర్, రాంరెడ్డితోపాటు అనేక మంది గ్రామ పెద్దలు పాల్గొని దాతలను అభినందించారు.

## ప్రధానోపాధ్యాయులు గోవిందునాయక్ మృతి బాధాకరం

*మేళ్లచెరువు ఆగష్ట్ 25 ప్రభాతవార్త*

మండలంలోని వెంకటరామాపురంలో సోమవారం జరిగిన సంతాపసభలో మాజీ సర్పంచ్ బేత కల్పన వీరనాగిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షేక్ కరీం మాట్లాడుతూ వెంకటరామాపురంలో 2013 నుంచి 2024 వరకు 11 సంవత్సరాలు ప్రధానోపాధ్యాయులుగా శ్రద్ధగా పనిచేసిన గోవిందునాయక్ గుండెపోటు తో మృతి చెందటం బాధాకరమని అన్నారు. గోవిందునాయక్ కుటుంబ సభ్యులకు తమప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. కుటుంబ స భ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గోవిందునాయక్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యా యులు వల్లంగుంట రామకోటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్, ఉపాధ్యాయులు వి. హనుమంతరావు, భూక్య రూప్లానాయక్, భూక్య జయంత్, శ్రీను, గ్రామపెద్దలు గజ్జల గోవర్ధన్‌రెడ్డి, బేత వెంకటరెడ్డి, బేత రాంరెడ్డితోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు, ఆశ కార్యకర్త లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి సరిపడ యూరియా అందచేయాలి

## బ్లాక్ దందాను అరికట్టాలి. కలెక్టరేట్ ఎదుట నిరసన, జాయింట్ కలెక్టర్కు ఏ.ఐ.కే.ఎం.ఎస్ వినతి....

*.!!ప్రభాత వార్త నకిరేకల్ ఆగస్టు 25*



జిల్లాలో వ్యవసాయ రంగానికి సరిపడా యూరియా అందించాలని, వర్షాల మూలంగా నష్టపోయిన పంటలను గుర్తించి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలి సంఘం ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి జిల్లా జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా అఖిల భారత రైతుకూలీ సంఘం ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షుడు జ్వాలా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పాల్గొని మాట్లాడుతూవర్షాకాలం సీజన్లో తెలంగాణ రాష్టనికి 10 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం పడుతుందని అన్నారు, ముందస్తుగా రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసి కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తే ఇప్పటివరకు 9 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందిని తెలిపారు, కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాల మూలంగా యూరియా కొరతతో రైతులు నరకయాతన పడుతున్నారని, వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటుందని, యూరియా పంపిణి కేన్ద్రద్ర వద్ద రైతులు వేలాదిగా క్యూ లైన్ లో వారల తరబడి ఇబ్బంది, పడుతున్నారని, ఆకలి దప్పులు మరిచి అరణ్య రోధనకు గురవుతున్నారని, వారం రోజులు లైన్ లో నిలబడిన 3 యూరియా కట్టలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని, యూరియా ఎప్పుడు ఇస్తారో తెలియక, రోజుల తరబడి లైన్ లో నిలబడి అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు, వెంటనే ప్రభుత్వం వ్యవసాయానికి సరిపడ యూరియా అందించాలని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేయాల్సింది పోయి, కేవలం కేంద్ర ప్రభుత్వం కి లేఖలు రాసి చేతులు దులుపుకుందని, ఓట్లు సీట్లు తప్ప రైతాంగ సమస్య పై స్పందించడం లేదని, 4 నెలల నుండి రైతులు ధర్నా లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా సరిగా పట్టించుకోవడం లేదని, యూరియా స్థానంలో నానో యూరియా ని వాడమనిరైతుల పై ఒత్తిడి చేస్తున్నారని, నానో యూరియా వల్ల రైతులకు ఎలాంటి అవగాహనా కల్పించకుండా ఇలాగ వ్యవహరించడం సరికాదని, ఇదే అదునుగా భావించిన కొంతమంది వ్యాపారస్థులు బ్లాక్ మార్కెట్ లో ఒక్క యూరియా కట్ట ని 600 రూపాయలకి,అమ్ముకుంటున్నారని, వెంటనే యూరియా కొరతని నివారించి, సరిపడా యూరియా ని అందించాలని అన్నారు. మండలంలోని మందుల షాపు దుకాణాల యజమాన్యాలు యూరియా నిల్వ ఉన్నప్పటికీ వేరే వస్తువు కొంటేనే యూరియా బస్తాలు ఇస్తామని రైతులను ఇబ్బంది పెడుతున్నారని, వెంటనే వాటిని గుర్తించి మందుల షాపులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు,మరోవైపు గత వారం రోజుల క్రితం కురిసిన వర్షాలతో అనేక ప్రాంతాలలో పంటలు నీట మునిగి కొట్టుకుపోయాయని ఇసుక మేటలు తేలి పంటలు నష్టపోయాయని ఇలాంటి పంటలను వెంటనే గుర్తించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు గజ్జి రవి, కల్లూరి అయోధ్య, బి నగేష్, ఎం వెంకటేశ్వర్లు, వెంకన్న, నరసయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కళ్లజోళ్ల పంపిణి

*చండూరు రూరల్,25ఆగష్టు,ప్రభాతవార్త:*

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు కళ్లజోళ్లను మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పల్లె వెంకన్నగౌడ్ సోమవారం పంపిణీ చేశారు.మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో ఆయన 70మంది లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యే కోమటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ నెల 3వ తేదీన బంగారిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత కంటివైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా 646మందికి కంటిపరీక్షలు నిర్వహించి,అందులో కంటిఆపరేషన్ అవసరమైన 195మందికి ఉచితంగా ఆపరేషన్ చేయించారు.205మందికి ఉచిత కళ్లజోళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఇరిగి రాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి నర్సింహ్మ,దేవాదాయ డైరెక్టర్బోయపల్లి రాములు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి చెన్నయ్య,పార్టీ నాయకులు సుంకరి యాదయ్య, బొడ్డు ముత్తయ్య,సుంకరి శివనారి,బోయపల్లి సైదులు,బొడ్డు ప్రభాకర్,ఇర్గి సాల్మన్,ఇరిగి నర్సింహ్మ,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్డీలర్ల సంఘం సమ్మెకు సిద్దం...



*గట్టుప్పల్,25ఆగష్టు,ప్రభాతవార్త:*

తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్టవ్యాప్తంగా సమ్మెకు సిద్ధంఅవుతున్నట్లు మండల అధ్యక్షుడు గోలి యాదగిరి తెలిపారు.ఇందులో భాగంగా సోమవారం స్థానిక తహసీల్దార్కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టవ్యాప్తంగా ఉన్న రేషన్డీలర్లు అనేక సమస్యలతో ఆంధోళనతో ఉన్నారని,ఎన్నోసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఎటువంటి పరిష్కారం లభించలేదన్నారు. డీలర్లకు కమీషన్లు పెంచాలని,హామీలు అమలు చేయాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర రేషన్డీలర్స్ సంఘం పిలుపుమేరకు సెప్టెంబర్ 5రోజులపాటు సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు.డీలర్ల సమస్యలపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పెద్దఎత్తున ఆంధోళనలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల కమిటీ నాయకులు బి.రాజు, ఎం.వెంకటేష్,ఎం.వెంకటేశ్వర్లు,ఎం.నాగేశ్వర్రావు,జి.వెంకటమ్మ,వి.వెంకటేష ,వి.శేఖర్,జగదీష్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## వార్త ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

*కట్టంగూర్,ఆగస్టు 25, ప్రభాతవార్త,*



సమాజాభివృద్ధిలో తమవంతు పాత్రను పోషిస్తూ జర్నలిజంలో వృత్తి విలువలను కాపాడే పత్రిక వార్త దినపత్రి అని నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్ లు పేర్కొన్నారు. సోమవారం వారు కట్టంగూరులో ప్రజల అండగా 29వ ఏళ్ల పండగ జరుపుకుంటున్న శుభ సందర్భంలో వార్త జాతీయ దినపత్రిక ప్రచురించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా చరిత్ర ప్రత్యేక కథనాల సంచికను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు పోగుల సాయికుమార్ గౌడ్, అంతటి రమేష్, పెద్ది మహేష్, భూపతి గణేష్, అంతటి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం




*గట్టుప్పల్,25ఆగష్టు,ప్రభాతవార్త:*

రైతాంగానికి అత్యవసరమైన యూరియాను సరిపడా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండా శ్రీశైలం మండిపడ్డారు.సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి రేవతికి సిపిఎం,రైతుసంఘం ఆధ్వర్యంలో .వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి సరిపడా యూరియానుకేటాయించకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,9.80 లక్షల మెట్రిక్టన్నుల యూరియా అవసరం ఉండగా,ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్టన్నులుమాత్రమే అందించారని,యూరియాకోసం రైతులు బారులు తీరి,అస్వస్థతతకు గురవుతున్నారని ఆంధోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులసమస్యలపై మూగబోయిందని అన్నారు.అధికారులుసరిపడా యూరియా ఉందని చెప్పడం సరికాదని, రాష్ట్రానికి సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకలు చాపల మారయ్య,మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,అచ్చిన శ్రీనివాస్,కర్నాటి వెంకటేశం,పెద్దగాని నరసింహ,సీనియర్ నాయకులు ఎండి రబ్బాని,బుచ్చిరెడ్డి,శివన్నగూడెం సింగిల్విండో చైర్మన్ బలం నరసింహ,రైతు నాయకులు పసుపుల చెన్నయ్య,కర్నాటి యాదయ్య,గిరి భిక్షం,బండారు కృష్ణయ్య,కట్ట పెద్దయాదయ్య,గాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల జన్మదిన వేడుకలు

*చిట్యాల రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త :*



నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను తన స్వగ్రామమైన చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, గ్రామస్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భూపాల్ రెడ్డి హాజరై ముందుగా స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి స్వామివారి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి పంచిపెట్టారు. పలువురు ఆయనకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచి సుంకరి యాదగిరి గౌడ్, సాగర్ల వెంకన్న, సుంకరబోయిన నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ముత్తయ్య మరణం బాధాకరం ...ఎమ్మెల్యే బాలునాయక్



*కొండమల్లేపల్లి,25ఆగష్టు,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి,కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకుడు జాగటి ముత్తయ్య మరణం బాధాకరమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.సోమవారం గ్రామంలోని స్వగృహంలో ముత్తయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారివెంట నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ఖాన్,పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్రెడ్డి,మాజి ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్రెడ్డి,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు,మాజీఎంపిటిసి రాజునాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,మంగ్యానాయక్,తదితరులు ఉన్నారు.

## భిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 25*

మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో ఇటీవలి మృతి చెందిన కుకుట్ల భిక్షం దశదిన కర్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి పరామర్శించారు. కార్యక్రమంలో నేతగాని కృష్ణ,గడుసు శశిధర్ రెడ్డి, వారాల రమేష్, భిక్షం కుటుంబ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*కట్టంగూర్,ఆగస్టు 25, ప్రభాతవార్త,*

మండల కేంద్రమైన కట్టంగూర్ లో విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ఉబ్బెపల్లి హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున గ్రామ ప్రజలందరూ విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# సకాలంలో రైతులకు యూరియా అందించి పంట పొలాలను ఆదుకోవాలి



**నకిరేకల్ .ప్రభాతవార్త .ఆగస్టు 25**

సోమవారం నకిరేకల్ మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియా అందించడంలో వివక్ష చూపిస్తుందని అన్నారు. నాట్లు వేసి నెలరోజులు గడుస్తున్న యూరియా దొరకక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు యూరియా కొరకు రైతులు రోజు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, అరకోరగా వచ్చే యూరియా కొరకు రోజంతా లైన్లో నిలబడి ఒకటి, రెండు బస్తాలు దొరకడమే గగనం అయిపోయిందని, సొసైటీల ద్వారా వచ్చిన యూరియాను అధికార పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు కాజేస్తున్నారని సామాన్య రైతులకు కష్టతరంగా మారిందని అన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ దందా నడుస్తుందని ఫర్టిలైజర్ షాపులలో ఇష్ట రాజ్యాంగ అధిక ధరలకు విక్రయిస్తూ, పైగా ఇతర పురుగు మందులు కూడా కొనుగోలు చేయాలని నిబంధనలు పెట్టి రైతులను దోచుకుంటున్నారని వారు అన్నారు. రాష్ట్రానికి కావాల్సినంత యూరియా అందించడంలో బిజెపి ప్రభుత్వం, బిజెపి యెతారా ప్రభుత్వాల రాష్ట్రాల పైన వివక్ష చూపిస్తుందని, కేంద్రం నుంచి కావాల్సినంత యూరియా రాబట్టడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని అన్నారు. ఖరీఫ్ కు ముందు ప్రభుత్వం,అధికారులు కావలసినంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని పేర్కొన్నారని, ఇప్పుడు ఆ స్టాక్ అంతా ఏమైపోయినట్లని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ టౌన్ కార్యదర్శి వంటే పాక వెంకటేశ్వర్లు ఆకుల భాస్కర్ పార్టీ సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి బచ్చుపల్లి ప్రకాశరావు వంటే పాక కృష్ణ నరసింహా చిన్న బోయిన నాగమణి గింజల లక్ష్మి ఎర్కలి అంజయ్య అక్కెనపల్లి సైదులు గురుజస్వరూప పాలడుగు పరమేష్ బండమీద ఎల్లయ్య బచ్చుపల్లి లక్ష్మణరావు మర్రి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా కంచర్ల జన్మదిన వేడుకలు



**చిట్యాల, ఆగస్టు 25, ప్రభాతవార్త**

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాల లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కనకదుర్గ దేవాలయం సెంటర్లో జరిగిన కార్యక్రమంలో కంచర్ల భూపాల్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు, అంతకుముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్ నాయకులు పాటి నర్సిరెడ్డి, తోకల నరేందర్ రెడ్డి, కూరెళ్ళ లింగస్వామి, అప్సర్, గుత్తా సతీష్ రెడ్డి, చేపూరి సత్తిరెడ్డి, ఆరూరి సత్తయ్య తదితరులు ఉన్నారు.

# సి పి ఎస్ అంతం పి ఆర్ టి యు పంతం



**చిట్యాల, ఆగస్టు 25, ప్రభాతవా**

ఉపాధ్యాయులకు పెన్షన్ హక్కును హరిస్తూ అమలులో ఉన్న సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిందే అని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరగనున్న మహా ధర్నాలో ఉపాధ్యాయులు బహుళంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ధర్నా పిలుపు నేపథ్యంలో పీఆర్ టి యు తెలంగాణ చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ చిట్యాల పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఉపాధ్యాయులు అందరూ ఒకే తాటిపైకి వచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని మండల శాఖ అధ్యక్షులు కంచర కుట్ల సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు పనకంటి వెంకటరావు, మహిళా కార్యదర్శి కందిమల్ల యశోదర రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాదం బిక్షపతి, బచ్చు లుకేందర్ రెడ్డి, పల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రేబల్లె శరత్, మిద్దెల శ్రీధర్తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేతేపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇవ్వాలి



**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 25**

ఈరోజు కేతేపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు పిట్టల వెంకట్ ఆధ్వర్యంలో కేతేపల్లి మండలంలో గల వివిధ రకాల సమస్యలపై ఎంపీడీవో శ్రీనివాసరావు మెమోరండం ఇవ్వడం జరిగినది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ జిల్లా బిజెపి కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు హాజరై, కేతేపల్లి గ్రామానికి మొదటి విడత లో ఏ ఒక్క కుటుంబానికి కూడా ఇల్లు ఇవ్వలేదని ప్రజలకు ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, రెండవ విడత లో కేతేపల్లి గ్రామానికి ఇల్లు ఇస్తామని మాయ మాటలు చెబుతున్నారని, నమ్మి ఓట్లు వేసిన ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు ఇవ్వకుండా నట్టేట ముంచుతుందని, వెంటనే మొదటి విడత లోనే కేతపల్లి గ్రామానికి ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అయిత గోని అనిత,చినేని జానయ్య, తాడోజు నరసింహ చారి,ఇరగ దిండ్ల పద్మ , సమ్మెట విజయ లక్ష్మి, వీరబోయిన పాల నాగయ్య గారు,తోవిటి అఖిల్ గారు,బొడ్డుపల్లి నరసింహ, లింగాల లక్ష్మయ్య పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 25**

కేతేపల్లి మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఇబ్బంది పడుతున్నారు,రైతులు రోజులు తరబడి ఎరువుల కోసం క్యూలలో నిలబడి అవస్థలు పడుతున్నారూ,ఈ పరిస్థితి పూర్తిగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం,కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడింది,నాలుగు నెలల క్రితమే రైతుల అవసరాలు తెలిసినా, ఎరువులను,సమయానికిరప్పించడంలో ప్రభుత్వం విఫలమైంది,యూరియా నిల్వలు ముందుగానే చేయకుండా ప్రభుత్వం నిరక్ష్యం చేసింది,సీఎం రేవంత్ రెడ్డికి రైతుల సమస్యలపై అసలు పట్టింపు లేదు,రైతుల కోసం సీఎం సమయానికి నిర్ణయాలు,తీసుకోవాలి కానీ, ఈ ప్రభుత్వం ఫోటోలు, ప్రచారాలతోనే బిజీగా ఉంది,కేంద్రం నుండి యూరియా కోటా రప్పించడంలోనూ కాంగ్రెస్ సర్కార్ నిరక్ష్యం చేసింది,పేద రైతులు, కౌలు రైతులు ఎరువులు దొరకక పంటలు నాశనమవుతున్నాయి,గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది,సమయానికి యూరియా, విత్తనాలు అందించి, రైతు బంధు, రైతు భీమా, ఉచిత 24 గంటల కరెంట్తో రైతుకు అండగా నిలిచింది,ప్రతీ సీజన్ తగినట్లు ఎమ్మెల్యేలు మంత్రులు అధికారులతో సమీక్షలు నిర్వహించేవారు,ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందే చర్యలు తీసుకునేది,కానీ రాష్ట్రంలో ఇప్పుడు పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి,రైతు కోసం యూరియా దొరకడం లేదు, దళారులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారు,దళారీ వ్యవస్థను రేవంత్రెడ్డి ప్రత్యేకంగా ప్రోత్సహి స్తున్నారు, చంటిబిడ్డలతో లైన్లో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు,రేవంత్ రెడ్డి వల్లే రాష్ట్రం దివాలా తీసింది,కాంగ్రెస్ నాయకులు మాటలు కోటలు దాటిన చేష్టలు మాత్రం గుండు సున్నా,రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ తో కాలయాపన చేస్తున్నారు,నల్లగొండ జిల్లాకు రావాల్సిన నీరు వృధాగా పోతున్నా జిల్లా మంత్రులకు సోయి లేదు,అబద్ధాలు, అమలు కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుంది,ముఖ్యమంత్రి సీటును కాపాడటం కోసమే రేవంత్ రెడ్డి డిల్లీ పర్యటనలు చేస్తున్నాడు,గత పదెండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి దేశమంతా మాట్లాడుకుంది,నేడు కాంగ్రెస్ అసమర్థ పాలనలో రాష్ట్ర పరువు నిలువునా తీస్తున్న దద్దమ్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అధికార యంత్రాంగం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసి, బ్లాక్ మార్కెట్పై కఠిన చర్యలు తీసుకోవాలి,కేంద్రం నుండి సరిపడ యూరియా కోటా తెప్పించేలా ఒత్తిడి చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నకిరేకల్ మాజీ మార్కెట్ ఛైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బడుగుల శ్రీను, బొబ్బని సురేష్, కొండేటి సైదిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మారం బిక్షం రెడ్డి, బంటు మహేందర్, వార్డ్ మెంబర్లు, నాయకులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం

**చిట్యాల రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త :**

క్రీడలతోనే మానసికోల్లాసం లభిస్తుందని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడా రంగంలో రాణించి భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటాలని జిల్లా ఎఫ్ఏఓ యోగేంద్రనాథ్, చిట్యాల ఎంఈవో పానుగోతు సైదానాయక్ అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సోమవారం మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఎదుళ్ల రఘుపతిరెడ్డి ఆర్థిక సహకారంతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయగా, మధ్యాహ్న భోజన వసతిని కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పి.శ్రీధర్, ఉపాధ్యాయులు లుకేందర్రెడ్డి, రాధ, యశోధరరెడ్డి, కైలాష్, లచ్చిరెడ్డి, యాదగిరిరెడ్డి, రవీందర్, విజయలక్ష్మి, యుగేందర్ రెడ్డి, పీఈటీలు బ్రహ్మయ్య, శ్రీదేవి, రమణ, జానకి, గఫార్, జోజిరాణి, శంబులింగం పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమీషన్ చెల్లించాలి



**చిట్యాల, ఆగస్టు 25, ప్రభాతవార్త**

గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు రావల్సిన కమీషన్ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని చిట్యాల మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంతటి శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం చిట్యాల తహసీల్దార్ క్రిష్ణనాయక్ కు అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీను మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు కమీషన్ రావాల్సి ఉన్నప్పటికీ చెల్లింపులు జరగకపోవడంతో డీలర్లు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావల్సిన కమీషన్ను వేర్వేరుగా కాకుండా, గతంలో మాదిరిగానే ఒకేసారి చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింహాచారి, కోశాధికారి వి. రవి, సభ్యులు గోలి అంజనేయులు, శివకోటి రంగయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, విఠల్ రెడ్డి, సత్తయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ మండల సమస్యలపై నాయబ్ తహాసీల్దారు కు వినతి

మండల బిజెపి అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్

*నల్గొండ రూరల్ ఆగస్టు 25, ప్రభాతవార్త:*

బిజెపి నల్గొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల నాయబ్ తహశీల్దార్ సబిత కు వినతిపత్రం అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ.. ముషంపల్లి, నర్సింగ్ భట్ల గ్రామాల నుండి నల్లగొండ వరకు రోడ్డు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోకిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు నల్లగొండ మండల ఇన్చార్జి గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, జిల్లా కార్యాలయం సహాయ కార్యదర్శి మంగలిపల్లి కిషన్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బిజెపి నల్గొండ మండల ప్రధాన కార్యదర్శులు బాకీ నరసింహ, సురుకంటి వెంకట్



రెడ్డి, జిల్లా నాయకులు బుచ్చాల నాగరాజు గౌడ్, చామకూరి మహేష్,దొడ శ్రీనివాస్ రెడ్డి,పెరిక నర్సింహ, మండల ఉపాధ్యక్షులు రేగట్టే రూప్న గౌడ్, మండల కార్యదర్శులు సుంకరబోయిన లింగస్వామి యాదవ్, పగిళ్ల వెంకన్న, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పోతేపాక శంకర్, మండల నాయకులు మేకల అనిల్ కుమార్ యాదవ్, బొప్పని అంబేద్కర్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎస్.కె సాదిక్, కొప్పోజు సైదాచారి, ముప్పిడి వెంకట్ రెడ్డి, దుబ్బాక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ధనవంతుల మాదిరిగానే పేదవారికి అధునాతన వైద్య సౌకర్యాలు

*నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త ఆగస్టు 25*

ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సుమారు కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్ యూనిట్ ను పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించగా, రాష్ట్ర మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలో మెడికల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే గర్వించదగ్గ పద్మ విభూషణ్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అధునాతన వైద్య సదుపాయాలు కలిగిన లాప్రోస్కోపిక్ యూనిట్ ప్రారంభించడం సంతోషమని అన్నారు. నల్గొండ జిల్లాలో పేద ప్రజలకు మంచి వైద్యం అందించేందుకుగాను గతం నుండి తాను కృషి చేస్తున్నానని, సంవత్సరంలోపే ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించామని, 40 కోట్లతో నర్సింగ్ కళాశాలను సైతం కట్టిస్తున్నామని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో లాప్రోస్కోపిక్ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల చిన్న చిన్న ఆపరేషన్లను ఇక్కడే నిర్వహించే విధంగా, పేదవారికి మేలు చేసేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి చేయాలని, పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఏఐజి



ఆసుపత్రిలో ఇంటర్న్షిప్ శిక్షణ చేసేందుకు అవకాశం కల్పించాలని ఆయన డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి జీజీహెచ్ కు వెళ్లేందుకు గాను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. పద్మ విభూషణ్, ప్రముఖ గ్యాస్ట్రోఎం టరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక, ఉన్నత స్థాయి ప్రమాణాలు కలిగిన లాప్రోస్కోపిక్ యూనిట్ ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అభినందించారు. దీని ద్వారా పేద ప్రజలు వివిధ రకాల శస్త్ర చికిత్సల కు హైదరాబాదు కు వెళ్ళాల్సిన అవసరం లేదని అన్నారు. తన తండ్రి ఆశయం మేరకు పేద ప్రజలకు సేవలు అందించడమే కాకుండా, వైద్య విద్యార్థులకు శిక్షణ, పరిశోధన వంటి వాటిలో తాను కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే ఏఐజి ఆసుపత్రిని స్థాపించడం జరిగిందని తెలిపారు. జీవితంలో అందరికీ అవకాశాలు వస్తాయని, వాటిని అందిపుచ్చుకున్న వారే ముందుకు వెళ్తారని తెలి తెలిపారు. ఏఐజి అనేది ఆస్పత్రి మాత్రమే కాదని, ఇది పరిశోధనా కేంద్రం అని ,ఇక్కడ ఇంటర్న్షిప్ తో పాటు, వివిధ రకాల పరిశోధనలు చేసే విద్యార్థులు సైతం ఉన్నారని చెప్పారు .

## నడ్డివారిగూడెం నుండి డీవీకే రోడ్డు వరకు డబుల్ సిసి రోడ్ నిర్మాణం చేయాలి

*నల్గొండ రూరల్ ఆగస్టు 25, ప్రభాతవార్త:*

నల్గొండ పట్టణం 9వ వార్డు పరిధిలోని నడ్డివారిగూడెం కు రోడ్డు లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే నడ్డివారిగూడెం నుండి దేవరకొండ రోడ్డు వరకు డబుల్ సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నడ్డివారి గూడెం నుండి మన్నెగూడెం గంద వారి గూడెం అక్కలాయగూడెం దేవరకొండ రోడ్డు ప్రకాశం బజార్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ.. 20 సంవత్సరాలు నల్గొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రోడ్డు భవనాల శాఖ మంత్రిగా 20 నెలలు



గా పని చేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లా కేంద్ర పట్టణంలో ఉన్న తొమ్మిదో వార్డు నడ్డివారు గూడానికి రోడ్డు లేక అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా రాక ప్రాణాలు పోతున్నప్పటికీ రోడ్డు వేయాలని దృష్టి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. నడ్డివారిగూడెంలో పాము తేలు ఇతర ప్రమాదాల్లో వైద్యం అందుబాటులోకి రాక నలుగురు మరణించారని గుర్తు చేశారు.

## జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టాలి

*నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 25 :*

నల్గొండ జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ లలో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్స్ పోస్టులు భర్తీ చేయాలని, విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలంలో డ్రైనేజీలు, మురికి గుంటలలో పారిశుద్ధం లోపించడంతో గ్రామాలలో ఈగలు, దోమలు, పందులు, విష సర్పాల బారినపడి అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటల సర్వీసును నిర్వహించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల టెస్టులతో పాటు స్కానింగ్, ఎక్స్ రే తదితర పరికరాలను ఏర్పాటు చేసి కుక్క కాటుకు, పాము కాటుకు ఎమర్జెన్సీ సేవలను అందించాలని, నిరంతరాయంగా అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్ లో డాక్టర్స్, నర్స్ పోస్టులను భర్తీ చేయాలని, గుండె, బ్రెయిన్, లివర్, లంగ్స్, కిడ్నీ లాంటి వ్యాధులకు పరికరాలను అందుబాటులో ఉంచాలని, అన్ని రకాల మందులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో పనిచేస్తూ ప్రైవేటు క్లినిక్ లలో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. అర్హత లేని డాక్టర్లను ప్రైవేటు యాజమాన్యాలు నియమిస్తే వాటిని సీజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు బందారు వెంకన్న, అంబటి నరసయ్య, దాసరి నరసింహ, బి నగేష్, డి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి

*నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 25 :*

విద్యార్థులు కష్టపడి చదివి ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని వికారాబాద్ డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సంతోషి సూచించారు. సోమవారం నల్గొండ పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెలోక్యూర్ స్పెక్ట్రాస్కోపీ పై గెస్ట్ లెక్చరర్ గా హాజరై మాట్లాడారు. బీఎస్సీ కెమిస్ట్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు కెమిస్ట్రీ సలహాలు సందేహాలను నివృత్తి చేసి పలు విషయాలను వివరించారు. అనంతరం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సంతోషినీ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలోఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. శ్రీనివాసరాజు, డాక్టర్ కె. వెంకటకృష్ణ, సిఓఈ డాక్టర్ ఏ. వసంత, హెచ్ ఓ డి కే.నరేష్, డాక్టర్ ఏ. దయానంద్ పాల్గొన్నారు.

## మట్టి గణపతుల పంపిణీ

*నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 25 :*

ప్రభుత్వ మహిళా కళాశాల నల్లగొండలో సోమవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో మట్టి గణపతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. శ్రీనివాసరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు చైతన్య సుధా, ఏ. వసంత, ఏ. దయానంద్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ సాలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 31లోపు పెండింగ్ కమిషన్ విడుదల చేయాలి

– జిల్లా కలెక్టర్‌కి ఆర్డీఓకి రేషన్ డీలర్లు వినతి



నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 25 :జిల్లా వ్యాప్తంగా ఐదు నెలలుగా రేషన్ కమిషన్ అందక ఇబ్బందులు పడుతున్న జిల్లాలోని పట్టణ, గ్రామీణ రేషన్ డీలర్లు సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి, ఆర్డీవో అశోక్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రేషన్ డీలర్ల సంఘం కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, రూ.300 కమిషన్ ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ ఇప్పటివరకు గౌరవ వేతనం అమలు కాలేదనీ, అలాగే ఐదు నెలలుగా కమిషన్ పెండింగ్‌లో ఉందన్నారు. ఈ నెల 31లోపు పెండింగ్ కమిషన్ విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని, ఈనెల 31లోపు కమిషన్ అందించకపోతే మళ్లీ ఆందోళన చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ, నల్లగొండ డివిజన్ అధ్యక్షులు సత్తి రెడ్డి, నకిరేకల్ ఐ ఎం జి పాయింట్ అధ్యక్షులు జాఫర్, నల్లగొండ పట్టణ, గ్రామీణ రేషన్ డీలర్లు సముద్రాల యాదయ్య, జావేద్, కొడదల యాదయ్య, కొంగరి శీను, సత్యనారాయణ, అశోక్ రెడ్డి, దుర్గా, పద్మ, సంధ్య జిల్లా రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న నల్లగొండ బీసీ నేతలు

*నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 25*

: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ సత్యాగ్రహ దీక్ష చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య దీక్షకు నల్లగొండ బీసీ నేతలు హాజరయ్యారు. బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్దకు వెళ్లి ఆర్.కృష్ణయ్య చేస్తున్న దీక్షకు మద్దతు పలికారు.

## రేషన్ డీలర్లు తహసిల్దార్ కు వినతి

*పెద్దవూర ఆగస్టు 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రేషన్ డీలర్లు సోమవారం తహసిల్దారుకు వినతిని అందజేశారు. రేషన్ డీలర్ల అధ్యక్షులు సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ 6 నెలలుగా ఉన్న పెండింగ్ కమిషన్ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉదయం నుంచి సాయంత్రం వరకు బియ్యం పంపిణీ చేశామన్నారు. రాష్ట్రంలో రేషన్ డీలర్లు 17200 మంది ఉన్నారన్నారు. కమీషన్ సకాలంలో చెల్లించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ, శ్రీరాములు, రమేష్ తదితరులు ఉన్నారు.

## కొండమడుగులోని ప్రభుత్వ భూమిని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలి

*బీబీనగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:*

కొండమడుగు లో సర్వే నెం. 120 లోని ఏడకరాల ప్రభుత్వ భూమిని పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని, అదేవిధంగా నిర్మాణమై శిథిలావస్థకు చేరుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పేదలకు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కొండమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి వై. వెంకటేష్ కు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ మండలంలోనే మేజర్ గ్రామ పంచాయతీ కొండమడుగు పారిశ్రామిక ప్రాంతం కావడంతో స్వంత స్థలాలు లేని పేదలు మార్కెట్లో ఉన్న ధరలతో పోటీ పడలేక స్వంత స్థలాలను కొనుగోలు చేసుకునే స్థితిలో లేరని అన్నారు. ఇతర ప్రాంతాల వారు ఇక్కడి పరిశ్రమలలో పనిచేస్తూ ఇక్కడే నివాసం ఉంటూ స్వంత ఇళ్లు



లేకుండా కిరాయి ఇళ్లల్లో ఉంటూ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గతంలో గ్రామసభ తీర్మానం చేసినవిధంగా సర్వేనెం. 120 లోని ఏడెకరాల ప్రభుత్వ భూమిని ఇళ్ల స్థలాల కోసం కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 9 సంవత్సరాల క్రితం నిర్మాణం పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు కేటాయించకపోవడంతో అట్టి ఇల్లు నేడు శిథిలావస్థకు చేరుతున్నాయని, వెంటనే వాటిని అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి, శివగల్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి

*బీబీనగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:*

బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉద్యోగాలు కల్పిస్తామంటూ అక్రమాలకు పాల్పడే దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిఎన్ పీ. వర్గీస్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొంతమంది ఆస్పత్రి అధికారుల పేర్లు దుర్వినియోగ పరిచే విధంగా పాల్పడుతున్న విషయం ఎయిమ్స్ సంస్థ అధికారుల దృష్టికి వచ్చిందని, దీనిపై ప్రజలను అప్రమత్తం, జాగ్రత్త పరిచే విధంగా పలుమార్లు పలు ప్రకటనలు, నోటీసులను జారీ చేసినట్లు తెలిపారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో అన్ని నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్టు పద్ధతి నియామకాలు పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎయిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగ నియామకాలపై ఎయిమ్స్ వెబ్ సైట్ లో, వార్తాపత్రికల ద్వారా తెలపడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అవనీతి అయిన దేశానికి విఘాతం అని అన్నారు. అవినీతికి పాల్పడే వారిపట్ల, అవినీతిని ప్రోత్సహించే వారి పట్ల



బాధ్యతాయుత పౌరులుగా జాగ్రత్తగా ఉండి వాటి నిర్మూలన కోసం కృషి చేయాలని అన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రి పట్ల, అధికారుల పేరు దుర్వినియోగ పరిచే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజలకు, సమాజానికి, దేశానికి సేవ చేయడంలో ముందంజలో ఉండే ఎయిమ్స్ బీబీనగర్ జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ పేరును అప్పతిష్ట పాలు చేసే వారి పట్ల, క్రిమినల్ నేరాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఉద్యోగాల పేరుతో మోసాలు, అక్రమార్కుల ఉచ్చులో చిక్కోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాంటి మోసాల పట్ల మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## ఎయిమ్స్ లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



*బీబీనగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త*

:బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎయిమ్స్ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చి ఎయిమ్స్ ఆస్పత్రి ముందు నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పిట్టల అశోక్ ముదిరాజ్, మల్ల గారి శ్రీనివాస్ గుప్తా లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచే ఎయిమ్స్ ఆస్పత్రి బీబీనగర్ లో బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కృషివల్లే ఏర్పాటు జరుగుతున్నదని తెలిపారు. బీబీనగర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఎయిమ్స్ ఆస్పత్రి రావడం వల్ల బీబీనగర్ వాసులు సంతోషం వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. ఎయిమ్స్ ఆసుపత్రి కోసం తమ భూములు సైతం రైతులు ఇచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. తమ భూములు కోల్పోయి, ఎయిమ్స్ ఆస్పత్రి వల్ల పర్యావరణ ఇబ్బందులు ఎదుర్కొంటూ రోగాల బారిన పడుతున్న బీబీనగర్ వాసులకు మాత్రం ఎయిమ్స్ ఆస్పత్రి అధికారులు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. స్థానికులకు చిన్నపాటి ఉద్యోగాలు కూడా కల్పించకుండా లోపాయి కారకంగా ఉద్యోగాలను కాంట్రాక్టర్లు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు తప్ప స్థానికులకు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. అలాంటి కాంట్రాక్టర్లపై ఎయిమ్స్ అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదని విమర్శించారు. చిన్నపాటి ఉద్యోగాలకు లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేస్తూ ఉద్యోగాలు అమ్ముకుంటున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని అన్నారు. దీనిపై ఎయిమ్స్ అధికారులు సమాధానం చెప్పే వరకు దీక్షను విరమించేది లేదని బిస్మించుకొని కూర్చున్నారు. అనంతరం ఎయిమ్స్ అధికారులు స్పందించి సమస్యలు వినేందుకు ఆహ్వానించగా ముఖ్య నాయకులు తమ సమస్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి లక్షీ మ్మనారాయణ,అమృతం శివకుమార్, దేవరకొండ శ్రీనివాస్, దవాడి బాలయ్య, పంజాల మహేష్ గౌడ్, దేవరుప్పుల పృథ్వీరాజ్,పొట్ట శ్రీనివాస్, ఎండి. మిట్టు, పొట్ట రాజు, పేరబోయిన నరేష్, వంగరి పరాంశం , బోయిన కృష్ణ, మిట్టు, మహమ్మద్ జానీ పాషా, ముతోజు అశోక్ చారి, మర్రి శ్రీకాంత్, రాంపల్లి కుమార్ పాండురంగ చారి, ఉడుత మహేష్, గోరుకొండ శివ, వేముల శ్రీకాంత్, ఎండి ఫసివుద్దీన్ , ఆకుల సాయి జడ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమిషన్ ను వెంటనే విడుదల చేయాలని తాసిల్దార్ కు వినతి

*బొమ్మలరామారం ఆగస్టు 25 ప్రభాతవార్త:*

గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ రాక రేషన్ డీలర్ల కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వము రేషన్ డీలర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఐదు నెలల కమిషన్లను వెంటనే మంజూరు చేయాలని బొమ్మలరామారం రేషన్ డీలర్ల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం మండల శాఖ అధ్యక్షులు ధీరావత్ దశరథ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వము రేషన్ డీలర్లకు ఇస్తానన్న గౌరవ వేతనం ఇవ్వడం లేదని కనీసం ప్రతినెల డీలర్లకు రావలసిన కమిషన్ కూడా ఐదు నెలల నుండి రాకపోవడంతో డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన అన్నారు మూడు నెలల బియ్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే నెలలో అమ్మాలని ఆదేశాలు ఇవ్వడంతో ఎన్నో సాధక బాధకాలు భరించి కూడా ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జులై ఆగస్టు సెప్టెంబర్ మూడు నెలల బియ్యాన్ని ప్రజలకు అందించామని ఆయన తెలిపారు ఆ మూడు నెలల కమిషన్ తో పాటు అంతకుముందు రెండు నెలల కమిషన్ కలుపుకొని ఇప్పటివరకు డీలర్లకు ఐదు నెలల కమిషన్ రాకపోవడంతో డీలర్లు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన ఆవేదన వెలిబుచ్చారు రేషన్ డీలర్ల రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తాసిల్దార్ శ్రీనివాసరావు ఆర్ఐ వెంకటరెడ్డికి తక్షణమే కమిషన్ చెల్లించాలని వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు






## సాగునీటి కాలువలను త్వరితగతిగా పూర్తి చేయాలి

*రామన్నపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:*



సౌకర్యార్థం సాగునీటి కాలువలైన ధర్మారెడ్డి పిల్లాయిపల్లి కాలువలను త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మొగులయ్య మాట్లాడుతూ గత 20 ఏళ్ల నుండి కాలువల్లో భూమి కోల్పోయిన రైతులకు సరైన నష్టపరిహారం ఇంతవరకు అందించలేదని, వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా గుంతల మయమై ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నాయని వాటిని శాశ్వతంగా మరమ్మత్తులు చేయాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా తీర్చిదిద్దెల, అలాగే పట్టణంలోని సుభాష్ సెంటర్ నుండి బీసీ కాలనీ వరకు డబుల్ రోడ్డు కి నిధులు కేటాయించి త్వరితగతిన ఆ పనులను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ర్యాగింగ్ చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

*రామన్నపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:*



కళాశాలలో జరిగే ర్యాగింగ్ పై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రహత్ ఖానం సూచించారు. సోమవారం పోలీస్ అధికారులు కళాశాల యాజమాన్యంతో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. విద్యార్థులు చెడు అలవాట్లు నుండి దూరంగా ఉండాలని, స్నేహభావంతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఫోక్సో చట్టంపై ప్రతి విద్యార్థినికి తెలిసి ఉండాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## నానో యూరియా వలన ఖర్చు తగ్గించుకోవచ్చు

*వలిగొండ ఆగస్టు 25 ప్రభాతవార్త :*

నానో యూరియా వాడకం వల్ల రైతులు ఖర్చు తగ్గించుకోవచ్చునని ఏఈఓ సాయి రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని కేర్చిపల్లి గ్రామంలో ఏఈఓ నానో యూరియా వాడకంపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఘన రూపంలో ఉన్న యూరియా కి ప్రత్నామ్నాయంగా ద్రవ రూపంలో ఉన్న నానో యూరియాని వాడడం వలన తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చు అని వివరించారు. అదేవిధంగా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ఉపయోగించవచ్చు,పంట పొలాలలో నానో యూరియా ని పిచికారి చేయడం వలన మొక్కలకు కావాల్సిన నత్రజని సమర్థవంతంగా వినియోగించుకొనిన ఎదుగుదలకు ఉపయోగపడుతుంది, దీనిని నిల్వ చేసుకోవడం, రవాణా చేసుకోవడం కూడా సులభం ప్రధానంగా పంట ఉత్పాదకతను పెంచి సాగు ఖర్చును తగ్గిస్తుంది తద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుంది. ఒక ఎకరానికి స్ప్రే చేయడానికి 500 నానో యూరియా అవసరపడుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## నూతన పంచాయితీ భవనానికి భూమిపూజ

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి

మాడుగులపల్లి,ఆగష్టు 25(ప్రభాతవార్త)

నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి, అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేసిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలం లోనే, అనేక సంక్షేమ పథకాలను అందించిందని, వాటన్నిటిని, రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రజలకు, గడప, గడపకు వివరించాలని, ఇంకా ఎవరైనా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు రానివారుంటే దరఖాస్తూ చేసుకోవాలని, వారందరికీ వచ్చేందుకు కూడా కృషి చేస్తానని మాట్లాడారు. కార్యక్రమం లో పాములపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సబ్బు



హరికృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు మాంద్ర గిరి యాదవ్, మాజీ సర్పంచ్ పోలిశెట్టి ఉపేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట సత్తి రెడ్డి,మాజీ ఎంపిటీసీ కళింగ రెడ్డి, తోట కరుణాకర్ రెడ్డి, రావు వెంకట్ రెడ్డి, మామిడి సైదులు, తీగల సతీష్, కనుకుంట్ల అంజయ్య, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, మండల అధికారులు మొదలగువారున్నారు.

## యూరియా కోసం తప్పని తిప్పలు



మిర్యాలగూడ. ఆగస్టు 25 ప్రభాతవార్త

వానాకాలం పంటల సాగు ప్రారంభమై రెండు నెలలు కావస్తుంది. సీజన్ ప్రారంభం లోనే రైతులు బోర్లు బావుల కింద సాగు కు సన్నద్ధం కాగా నీటి విడుదలతో సాగ ర్ ఎడమ కాల్వ పరిధిలో రైతులు సైతం నారు మల్లు సిద్ధం చేసుకున్నారు. నాటు వేసిన రైతులు యూరియా.అదుగు మందు కోసం ఎరువుల విక్రయ కేంద్రాల చుట్టూ రోజుల తరబడి తిరుగుతూ ఉన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని ఆలగడప పిఏసిఎస్ సొసైటీకి యూరియా కోసం పెద్ద సంఖ్యలో రైతులు వచ్చారు. సాగు పనులు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న యూరియా అందుబాటులో ఉంచక పోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని సాకుగా చూపి రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు.గ్రామాల్లో నా నో యూరియా పై అవగాహన కల్పించడంలో విఫలం అయిన వ్యవసాయ అధికారులు నిరక్ష ్యం వల్లే ప్రతి ఏటా యూరియా కొరత ఏర్పడుతుందని, ముందస్తు ప్రణాళిక తయారు చేయడంలో వ్యవసాయ అధికారుల నిరక్ష ్యం ఉందన్నారు. రైతులకు మద్దతు తెలిపిన టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిలకల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ యూరియా కోసం రైతులు చెప్పులు క్యూలో పెట్టే పరిస్థితి వచ్చిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి తక్షణమే రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

## ఎన్ఎఫ్బిఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -డిప్యూటీ తహశీల్ధార్ రజనీకాంత్




మిర్యాలగూడ, అగస్టు 25 ప్రభాతవార్త

దారిద్ర్యరేఖకు దిగువ నుండి 18 నుండి 59 ఏళ్ల వయసు గల కుటుంబ యజమానిచనిపోతే అతని కుటుంబాన్ని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయకుటుంబ ప్రయోజన పథకాన్ని(ఎన్ఎ ఫ్బిఎస్)సద్విని యోగం చేసుకోవాలని మిర్యాలగూడ డిప్యూటీ తహశీల్ధార్ రజనీకాంత్ తెలిపారు.సోమవారం స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలో దరఖాస్తులను పొందేందుకు ప్రత్యేక కౌంటర్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 12 ఏప్రిల్ 2017 తర్వాత కుటుంబ యాజమయాని చనిపోతే ఆ కుటుంబాన్నిపోషించే బాధిత మహిళా కుటుంబానికి రూ.20వేలు ప్రయోజనం కొరకు అవసరమైన ధృవపత్రాలతో తమ కార్యాలయంలో సమర్పించాలన్నారు. దరఖాస్తుతో పాటు మరణ ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా పుస్తకం, ఆదార్కార్డు, రేషన్కార్డు, రూ.60 వేలలోపు వార్షికాదాయం గల ఆదాయ ధ్రువీకరణ పత్రం తదితరములను జత చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 52, మండలంలోని 39, మొత్తం ఇప్పటి వరకు 91 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అదనపు సమాచారం కొరకు కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు కృష్ణయ్య, రాగూర్ రామకృష్ణ, ఎపిఎం నిజామొద్దీన్, జూనియర్అసిస్టెంట్ మృదుల, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా




మిర్యాలగూడ, ఆగస్టు 25 ప్రభాతవార్త

రైతులకు వెంటనే యూరియా అందించి పంట పొలాలను కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానికఏఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రైతు సంఘంజిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరంఉండగా కేంద్రం కేవలం 9.80లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందన్నారు. ఇప్పటి వరకు కేవలం 5లక్షలమెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందించిందన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, పంటలు సాగు చేసుకొని రైతులు యూరియా కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే సమస్య తీవ్రంగా ఉందని, రాష్ట్రానికి కేటాయించినయూరియాను తెప్పించడంలో బిజెపి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. యూరియా కొరత నివారించకపోతేభవిష్యత్లో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్,డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, పాండు, రాంమూర్తి, ఊర్మిళ, అరుణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్రెడ్డి, గోవింద్రెడ్డి, రమేష్, చౌగాని వెంకన్న,కృష్ణయ్య, ఏసు, కరీం, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సుందర్నగర్లో బెల్ట్షాపులు, గంజాయిని అరికట్టాలి

మిర్యాలగూడ, అగస్టు 25 ప్రభాతవార్త

పట్టణంలోని సుందర్నగర్లో విచ్చలవిడిగా గంజాయి, మద్యం బెల్ట్షాపులు నిర్వహిస్తున్నారని, సంబంధిత అధికారులుఏ మాత్రం పట్టించుకోవడం లేదని పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త అకారపు సైదులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ వార్డులో సుమారు 2500మంది జనాబా ఉండగా అక్రమంగా బెల్ట్షాపులు23 ఉన్నాయని, నిత్యం షాపుల్లో మద్యాన్ని విక్రయిస్తున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువైయ్యారన్నారు.దీనికి తోడు గంజాయితోయువకులు నిత్యం మత్తులో జోగుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని,కొందరు



పోకిరిలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. సుందర్నగర్కాలనీకి అతి సమీపంలోనేప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్స్టేషన్ ఉన్నాయని, వారి ఆగడాలు అరికట్టలేక పోతున్నారన్నారు. అధికారులు బెల్ట్షాపులు, గంజాయి మత్తుపదార్థాలను అరికట్టాలన్నారు. పోలీసులు కాలనీపై ప్రత్యేక నిఘా ఉంచి అసాంఘీక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.ఈ సమావేశంలో పెరుమాళ్ల కుమారి, లక్ష్మమ్మ, బొంగరాల వెంకటయ్య, మల్లయ్య, కొండల్, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక సమస్యల పై వినతిపత్రం అందచేత

మాడుగులపల్లి, ఆగష్టు 25(ప్రభాత వార్త)



స్థానిక సమస్యలపై భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఇంటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ సరోజాపావనికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలో రైతులకు యూరియా అందుబాటులో ఉండే విదంగా చూడాలని, తహసీల్దార్ కార్యాలయం లో రైతులు, వారి సమస్యలపై వస్తే అధికారులు ప్రదీక్షణలు చేయుస్తూన్నారని, కేంద్రం ద్వారా అందే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని మాట్లాడారు. వారి వెంట బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నర్సింహా, యువ మోర్చా నాయకులు కడియం సైదులు,బోలాగాని ప్రభాకర్ గౌడ్, ఇందిరా, నాగరాజు, మొదలగు వారున్నారు.

## డీలర్ల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేత

మాడుగులపల్లి, ఆగష్టు 25(ప్రభాతవార్త)



మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు గత ఐదు నెలలుగా తమకు రావలసిన కమిషన్ భకాయిలను విడుదల చేసేందుకు కృషి చేయాలని, సోమవారం నాడు తహసీల్దార్ సరోజపావనికి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు సృజనా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. కార్యక్రమం వారి వెంట జిల్లా జిల్లా అధ్యక్షులు పగిళ్ల వెంకటేశ్వర్లు, రాచురి రాము, చంద్రయ్య, వేణు మొదలగువారున్నారు.

## మహిళ అదృశ్యం

మిర్యాలగూడ. ఆగస్టు 25 ప్రభాతవార్త

మహిళ అదృశ్యం అయిన సంఘటన పై సోమవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. వన్ టౌన్ సీఐ మోతీ రాం తెలిపిన వివరాల ప్రకారం... హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన రావు పద్మ(34)అనే మహిళ ఈ నెల 23 ఉదయం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిందని, బంధువులను విచారించినా ఆచూకీ దొరకలేదన్నారు. మహిళ తల్లి కందిమల్ల లక్ష మ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్న సీఐ, మహిళకు సంబందించిన సమాచారం తెలిస్తే 9014555290, 8686304024, 871 26 70149 నెంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు

## విద్యార్థులు క్రీడలపై అసక్తి పెంచుకోవాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఆగస్టు 25 ప్రభాతవార్త



విద్యార్థులు క్రీడలపై అసక్తి పెంచుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారె డ్డి(బిఎ ల్ఆర్) కోరారు. సోమవారం స్థానిక జూని యర్ కళాశాల మైదానంలో నిర్వహించిన మండల స్థాయి అండర్-14, 17 బాలికల వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలనుఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు పోటీలో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్నాయకులు దీరావత్ స్కైలాబ్నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుపొదిల శ్రీనివాస్, మండల విద్యాధికారి లావూరి బాలునాయక్, మాజీ కౌన్సిలర్ రవినాయక్, పీడీలు శ్రీనివాస్రెడ్డి, బాల్తి వెంకటరత్నం, సైదులు, మనోహరి, ఇందిర, షహిద్పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని పెంపొందించిన టి ఎల్ ఎం మేళా ప్రదర్శన

*నేరేడుచర్ల ఆగస్ట్ 25 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోనిపీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రదర్శించిన మండల స్థాయి టి ఎల్ ఎం మేళా విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా ప్రదర్శించారు, ఈ మేళాను నేరేడుచర్ల తాహసిల్దార్ సురగి సైదులు పురపాలిక కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి లు ప్రారంభించారు, తరగతి గదిలో విద్యార్థులకు సులభతరంగా బోధించే విధంగా ప్రయోగాత్మక సామాన్య ఆంగ్లము భాష వివిధ పదార్థాలను ప్రదర్శించారు, ఈ సందర్భంగా తాసిల్దార్ కమిషనర్ లుమాట్లాడుతూ ఉత్తమ బోధనకు బోధనోపకరణాలు ఎంతో దోహదపడతాయని అభ్యసన సామర్ధ్యాలను విద్యార్థులు సులభంగా సాధిస్తారని అన్నారు , మండల విద్యాధికారి పుట్లూరు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూమండల స్థాయి నుండి పదింటిని దిర్శించర్ల, కందుల వారి గూడెం, చింతబండ, పులగం బండ తండా, బూర్గుల తండా, పెంచికల్ దిన, సోమవారం నేరేడుచర్ల పాఠశాలలు ప్రదర్శించిన ప్రదర్శనలను ఎంపిక చేసిజిల్లాస్థాయి మేళాకు పంపుతున్నట్లు,నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సహకారంతో ఎంపికైన 10 మంది కి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమం లో కార్యక్రమంలో నేరేడుచర్ల, పెంచికల్ దిన్నె కాంప్లెక్స్ ల ప్రధానో పాధ్యాయులు బి మధు ఎల్ శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాలల ప్రధానో పాధ్యాయుల శ్రీనివాస్ రెడ్డి, సీనయ్య, సత్యనారాయణ, అక్కయ్య బాబు, మూలగుండ్ల వెంకటరెడ్డి, చల్ల వెంకటేశ్వరరావు, ప్రసాద్, కంది బండి అనసూయ, జమీల, మజీదా బేగం, అనసూర్య అలివేలు పాల్గొన్నారు

## వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

*నేరేడుచర్ల ఆగస్ట్ 25 ప్రభాతవార్త*



విద్యార్థులు వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎం జె ఎఫ్ సుందరి నాగయ్య అన్నారు, ఆయన సోమవారం నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువ ప్రేరణ కార్యక్రమంలో విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సమాజాన్ని అర్థం చేసుకొని ఉత్తమ సామర్థ్యాలతో దేశాభివృద్ధికి దోహదపడాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## డీ జె లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు

*నేరేడుచర్ల ఆగస్టు 25 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణ మండలంలో వినాయక చవితి ఉత్సవాలలో డీజే లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ సోమవారం హెచ్చరించారు, అన్ని ఉత్సవాలలో శాంతి భద్రతల దృష్ట్యా ప్రభుత్వం, అధికారుల నుండి ఉత్సవాలలో డీజే లు ఉపయోగించవద్దని ఆదేశాలు ఉత్తర్వులు ఉన్నాయని. గతంలో డీజే యజమానులందరిని తహశీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందని కొందరు డీజే యజమానులు గణేష్ ఉత్సవాలకు డీజే పెడతామని అడ్వాన్సు తీసుకున్నట్లుగా మా దృష్టికి వచ్చిందని, ఎవరైనా నిబంధనలను చట్టాన్ని అతిక్రమించి గణేష్ ఉత్సవాలను డీజే లు ఉపయోగించినట్లయితే చట్టప్రకారం చర్య తీసుకోవడంతో పాటు, తాహసీల్దార్ ముందు హాజరు పరిచి బైండ్ ఓవర్ చేయనున్నట్లు తెలిపారు, చేయబడును.డీజే యజమానులు సహకరించాలన్నారు

## నక్కగూడెంలో ఆరోగ్య ఉప కేంద్ర భవనానికి శంకుస్థాపన ..

*చింతలపాలెం (ప్రభాత వార్త) ఆగస్టు 25:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం నక్కగూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దొజు శంకరాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిఆరోగ్య ఉప కేంద్ర భవన (హెల్త్ సబ్ సెంటర్) శంకుస్థాపన కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి హాజరయ్యారు. హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఉపకేంద్రాలు నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ తోట అంజయ్య, నాయకులు చొక్లా నాయక్, బాదే కాశయ్య, చిలకల శ్రీనివాసరెడ్డి, లకావత్ సైదులు, దేశినేని రామారావు, నాగేశ్వరరావు, లాలు, రుక్మా నాయక్, పప్పుజాన్, దాదాబుడే, తొండపు శ్రీనివాసరెడ్డి, సైదుస్సేన్, తిరుపతిరావు, బత్తుల సైదిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ దొంగల కార్తీక్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధిపై అవగాహన




*నేరేడుచర్ల ఆగస్టు 25 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీలో100 రోజుల ప్రణాళిక కర్యక్రమంలో భాగంగా 85 వ రోజు సోమవారం స్థానిక 12వ వార్డులోని ప్రగతి స్కూల్ ఏరియా నందు తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. 12వ వార్డులోని ప్రగతి స్కూల్ ఏరియా నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు ,పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు విధి వ్యాపారులు సిఐజి గ్రూపుల ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు. 12వ వార్డులోని ప్రగతి స్కూల్ ఏరియా నందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. 1వ వార్డు, 8వ వార్డు మరియు 9వ వార్డులలోని వాటర్ ట్యాంకులు క్లీనింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఓజి.శ్రీనివాస రావు , కార్యాలయ వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘాంసభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి లేని ప్రజా పాలన

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 25, ప్రభాతవార్త*



:గ్రామాల్లో అనేక ప్రజా అభివృద్ధి సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని సిపిఎం జిల్లా కమిటీ నాయకులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ లు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి హుజూర్నగర్ పట్టణం లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కార సాధన కోసం చేయనున్న పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధు లు లేక ప్రజా సమస్యలు పట్టించుకు నే పాలకూడే లేకుండా పోయారన్నారు గ్రామాల్లో పారిశుధ్యం, అభివృద్ధి పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్చార్జి అధికారుల పాలన గ్రామాల్లో ఇంకా ఎంతకాలం నడిపిస్తారని ప్రశ్నిం చారు. ఇటీవల కురుస్తున్న భారీ తుఫానుల వల్ల జనజీవనం దుర్భరం గా మారిందని అన్నారు ప్రభుత్వం వెంటనే వరద బాధితులను ఆదుకో వాలని డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో యూరియా అందించి కొరత లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు తంగెళ్ల. వెంకటచంద్ర, పిన్న పురెడ్డి. వెంకటరెడ్డి సిద్దిల. వెంకటయ్య మాడూరి నరసింహచారి, నెట్టే వెంక టేశ్వర్లు, వెల్లంశెట్టి వీరస్వామి పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మిక జిల్లా సభలను జయప్రదం చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 25, ప్రభాతవార్త :*

భవన నిర్మాణ కార్మిక చట్టాలను, హక్కులను కాపాడుకోవడం కోసం జరిగే ఉద్యమంలో భాగంగా సెప్టెంబర్ 1న తుంగతుర్తి కేంద్రంలో నిర్వహిస్తు న్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం హుజూ ర్ నగర్ టౌన్ ప్రధాన కార్యదర్శి కొమర రాజు అన్నారు. పట్టణంలోని కార్మికు ల అడ్డా వద్ద సెప్టెంబర్ 1న జరిగే జిల్లా మహా సభల కరపత్రాలను కార్మికుల తో కలిసి విడుదల చేసి ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర నూతన ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. రానున్న రోజుల్లో జరిగే స్థానిక ఎన్నికల్లో కార్మిక శక్తి ఏంటో ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో ప్రభుత్వం షెడ్లు నిర్మించి అందులో మోలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలను పెంచాలని వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల అభివృద్ధి కొరకే ఖర్చు చేయాలని డిమాండ్ చే శారు. ఈ కార్యక్రమంలో పట్టణ వ ర్కింగ్ ప్రెసిడెంట్ నకరికంటి అంజయ్య మండల కోశాధికారి కస్తాల శాంతయ్య నాగులు, కరుణాకర్ నరసింహారావు, సైదులు, ఇతర అడ్డా కార్మికులు పాల్గొ న్నారు




## అంగన్వాడి కేంద్రం తనిఖీ



*నేరేడుచర్ల ఆగస్ట్ 25 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5 వ అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్.వెంకటలక్ష్మి ్మ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి లు తనిఖీ చేశారు, గర్భవతులు ,బాలింతలు తల్లులతో సమావేశం ఏర్పాటు చేసి అంగన్ వాడి కేంద్రం పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. గుడ్లు,ఆహార పదార్థాలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం యొక్క సేవలు అందరికీ ప్రతినెల అందుతున్నాయ అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్ రాజ్యలక్ష్మి ్మ గర్భవతులు ,బాలింతలు తల్లులు ఉన్నారు

## రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలని వినతి



*నేరేడుచర్ల ఆగస్టు 25 ప్రభాత వార్త*

గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు పెండింగ్ లో ఉన్న కమిషన్ ను విడుదల చేయాలని సోమవారం రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులుకు వినతి పత్రాన్ని అందజేశారు, గత ఏప్రిల్, నెలలో నెలవారీగా బియ్యం పంపిణీ చేశామని. జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల బియ్యాన్ని ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు బియ్యం పంపిణీ చేయగా ఐదు నెలల డీలర్ల కమిషన్ విడుదల చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ ను వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలో రెండు ప్రభుత్వాలు ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు, వినతి పత్రం ఇచ్చిన వారిలో మండలడీలర్ల సంఘం అధ్యక్షుడు కరణం పాండయ్య, రేషన్ డీలర్లు చింతమల్ల సైదులు, నరేష్, సత్యనారాయణ, భాస్కర్, పోతుగంటి రవి, తిక్కల శ్రీకాంత్, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కిరణ్ రెడ్డి, శ్రీనివాస్, ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, స్వప్న, నరేష్ ఉన్నారు

## కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

*నేరేడుచర్ల ఆగస్టు 25 ప్రభాత వార్త*

ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ టేకెన్ ఓవర్ కళాశాలల ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంకెన కరుణాకర్ రెడ్డి సోమవారం డిమాండ్ చేశారు, సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని పిలుపునిచ్చారు, పెన్షన్ ప్రతి ఉద్యోగి హక్కని భిక్ష కాదని తెలిపారు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ ద్వారా ఉద్యోగులకు సామాజిక భద్రత లోపించిందని. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 28 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకంలో మార్పులు సూచించడానికి 2023 మార్చి నెలలో కేంద్ర ఆర్థిక కార్యదర్శి టీవీ సోమనాథన్ కమిటీని నియమించగా ఆ కమిటీ సిఫార్సుల మేరకు యునైటెడ్ పెన్షన్ స్కీం ను అదే సంవత్సరం ఆగస్టు 24న కేంద్ర ప్రభుత్వం ఆమోదించినప్పటికీ కార్పొరేట్ కుట్రలో భాగంగా అమలు చేయలేదని ఆరోపించారు, ప్రతి నెల షేర్ మార్కెట్ కి ఎన్ పి ఎస్ ద్వారా రాష్ట్రం నుండి 600 కోట్ల రూపాయలు తరలి వెళ్తున్నాయని, రాష్ట్రంలో వసూలు చేసిన 10.50 లక్షల కోట్లు కార్పొరేట్ చేతుల్లోకి వెళ్తున్నాయని విమర్శించారు, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సెప్టెంబర్ 1న దేశవ్యాప్తంగా నిర్వహించే పెన్షన్ విద్రోహ దినంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ చేసిన డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి

**ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుని ప్రియ శిష్యుడు వంగపల్లి కి ఘన సత్కారం**




**రాజపేట, ఆగస్టు 25 (ప్రభాతవార్త):** ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ ప్రియ శిష్యులు రాష్ట్ర ఐవిఎఫ్ ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్, రేణుక ఎల్లమ్మ తల్లి ఉపాసకులు, కైలాసపురం ఆలయ వ్యవస్థాపక అర్చక స్వామి, డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి వరుసగా తొమ్మిదవ సారి రాజపేట మండలంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం రాజపేట మండల కేంద్రం లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఈ కార్యక్రమాన్ని వరుసగా తొమ్మిదవ సంవత్సరం కూడా నిర్వహించడం పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్తుతరాలకు మార్గద ర్శక నిర్దేశం, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో కూడా ఎనలేని కార్యక్రమాలు చేపడుతున్న వంగపల్లి అంజయ్య స్వామి మట్టి వినాయకుల ప్రతిమ పంపిణీ గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా చేనేత శాలువాలతో ఆయనను సత్కరించారు. పాల్గొన్న వారందరికీ ఐవిఎఫ్ వాణిజ్య విభాగం భువనగిరి అధ్యక్షులు కే. చంద్రశేఖర్, మహాలక్ష్మి గ్రానైట్ దేవరాజు, ఐవిఎఫ్ జిల్లా నాయకులు లింకలపల్లి శ్రీనివాసులు, ఐవిఎఫ్ నాయకులు ఉప్పగల హరిశంకర్ లతో కలిసి అంజయ్య స్వామి మట్టి వినాయకులను అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్, పాల చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్, మార్త జగదీశ్వర్, అంగన్వాడి టీచర్ రేపాక భాగ్యలక్ష్మి, పుల్లూరి శ్రీనివాసులు, బెజగం శ్రీనివా సులు, మెలుగు సోమలింగం, ఇమ్మడి నర్సింలు, ఉప్పల శ్రీనివాసులు, నాల్ల శేఖర్, నమిల సత్యనా రాయణ గౌడ్, బుడమ సత్యనారాయణ, తదిత రులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త




## కెనడా లో అత్యంత వైభవంగా యాదగిరిశుడి కళ్యాణం



**యాదగిరిగుట్ట, ఆగష్టు 25, (ప్రభాతవార్త):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి కల్యాణోత్సవం కెనడాలోని టొరంటోలో అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణ కెనడా అసోసియేషన్ ఆహ్వానం మేరకు, తెలంగాణ ప్రభుత్వం అనుమతులతో యాదగిరిగుట్ట ఆలయ అధికారులు ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆగష్టు ఇరవై నాలుగు ఆదివారం కెనడాలో స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవాలయ ఏఈఓ గజవెల్లి రఘు, రిటైర్డ్ ప్రధాన అర్చకులు నల్లందిగల్ నరసింహచార్యులు పర్యవేక్షణలో ఈ కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు, సంప్రదాయ దుస్తులతో కెనడాలో తెలంగాణ ప్రజలు కల్యాణోత్సవంలో టొరంటో ఎం.పి.పి. దీపక్ ఆనంద్, అశేష సంఖ్యలో భక్తులు శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి సేవలో పాల్గొన్నారు.

## కమీషను చెల్లించాలని రేషన్ డీలర్ల నిరసన



**రాజాపేట, ఆగస్టు 25, (ప్రభాతవార్త):** ఐదు నెలల రేషన్ కమిషన్ చెల్లించాలని మండలంలోని రేషన్ డీలర్లు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం అధ్యక్షులు కనకుంట్ల పోచయ్య మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 300 రూపాయల కమిషన్, 5000 రూపాయల గౌరవవేతనం వెంటనే చెల్లించా లని డిమాండ్ చేశారు. కమీషను రాక 5 నెలలో నుంచి హమాలి కూలీ కూడా ఇవ్వలేని దీన పరిస్థితిలో ఉన్నామని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ ఇంద్రకర్ అనితకు వినతి పత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం డీలర్ల సంఘం అధ్యక్షులు పోచయ్య, బి. బీరయ్య, ఎం. యాదగిరి, జి. శివశంకర్, ఎస్. రాజు, ఎం. బాపు రెడ్డి, జి. విజయ, టి. విజయబాయి, టీ. పోచమ్మ, కె. కిష్టయ్య, డి. బాల స్వామి, సి హెచ్. బాలస్వామి, ఎం. జాన్, టి. అనంతలక్ష్మి, జి. బాలచందర్, బి. సత్యలక్ష్మి తదితరులు ఉన్నారు. రేషన్ డీలర్ల ఆందోళనకు రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ సంఘీభావం తెలిపి న్యాయమైన కోరికలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రేషన్‌డీలర్ల కు పాత పద్ధతి లోనే కమిషన్లు విడుదల చేయాలి

**మోటకొండూర్, ఆగస్టు 25, (ప్రభాతవార్త):**



రేషన్ డీలర్ల కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే కమిషన్లు ఐదు నెలలుగా విడుదల చేయడం లేదని మోటకొండూర్ మండలంలోని రేషన్ డీలర్ల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పద్ధతిలోనే రేషన్ డీలర్లకు కమిషన్లు ఒకేసారి విడుదల చేయాలని అన్నారు కమిషన్లు విడుదల చేయకపోవడం వల్ల డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తాసిల్దార్ నాగదివ్య కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు మైసయ్య, మదర్, ఉపేందర్, విజయకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**యాదగిరిగుట్ట ఆగష్టు 25 (ప్రభాతవార్త):**



యాదగిరిగుట్ట మండలం బాపుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని అవి నిర్మాణ దశలో ఉన్నాయ ఇప్పటి వరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరిగాయని జరిగినంత వరకు లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ కూరయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కావాల్సిన సిమెంటు, ఇటుక, స్టీల్ కూడా తక్కువ ధరలకు ఇచ్చేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూడా ప్రభుత్వమే ఇస్తుందన్నారు, మేస్త్రీలు కూడా నిర్ణయించిన ధర ప్రకారమే డబ్బులు తీసుకోవాలని ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకు మేలు జరుగుతుందని మేస్త్రీ లకు ఎక్కువ ధర డబ్బులు ఇవ్వకూడదని ఇందిరమ్మ ఇంటి మంజూరీ కోసం నిర్మాణంలో ఉన్న ఇండ్లకు అకౌంట్లలో డబ్బులు జమ అయ్యేటప్పుడు ఎవరైన అడిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## నూతన బస్సు సర్వీస్ కు స్వాగతం పలికిన తండావాసులు

**కృతజ్ఞతలు తెలిపిన ప్రయాణికులు**


**రాజాపేట, ఆగస్టు 25, (ప్రభాతవార్త):**



యాదగిరిగుట్ట డిపో నుండి రాజపేట పుట్టగూడెం తండా వయా కొన్రెడ్డి చెరువు దౌలాపూర్ జగదేపూర్ వరకు సోమవారం నూతన బస్ సర్వీస్ ప్రారంభం అయిన సందర్భంగా పుట్టగూడెం తండావాసులు ఘనంగా స్వాగతం పలికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా కండక్టర్ డ్రైవర్లు వివరాలు చెప్పారు ఉదయం 7:00 సాయంత్రం 5:00 గంటలకి సదుపాయం ఉంటుందని వివరిం చారు. తొలిరోజు బస్సుకి తోరణాలు కట్టి కొబ్బరి కాయ కొట్టి పూజలు చేశారు. కోరిన వెంటనే బస్సు సౌకర్యం కల్పించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి పుట్టగూడెం ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ మూడావత్ రాంజీ నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మాన్య నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు, నరసింహ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గోర్యా నాయక్, చందునాయక్, రమేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, సీతారామ్ నాయక్, అజయ్ నాయక్, కీర్య నాయక్, నగేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, విజయ్ కుమార్ రేఖియా తుకారాం తదితరు లు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా జీవిలికపల్లి రాములు ఎన్నిక

**మోటకొండూర్, ఆగస్టు 25, (ప్రభాతవార్త):**



మోటకొండూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం నాయకులు జీవిలికపల్లి వెంకటేష్ అధ్యక్షతన సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కుమ్మర సంఘం గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నుకు న్నారు. మోటకొండూర్ కుమ్మర సంఘం నూతన గ్రామశాఖ అధ్యక్షు లుగా జీవిలికపల్లి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు ధన్యవా దాలు తెలిపారు. కుమ్మర సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జీవిలికపల్లి మల్లయ్య, జీవిలికపల్లి యాదగిరి, పోతుగంటి బిక్షపతి, జీవిలికపల్లి పాండు, జీవిలికపల్లి శ్రీను, శనిగరం ప్రదీప్, పోతుగంటి సందీప్, జీవిలి కపల్లి శేఖర్, జీవిలికపల్లి ప్రవీణ్, కొరటూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన రాంజీ నాయక్ చౌహాన్

**రాజాపేట, ఆగస్టు 25, (ప్రభాతవార్త):** రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్యా శంకర్ నాయక్ కుమార్తె భూక్యా మైన ఇటీవల అనారోగ్యం తో మరణించగా కుటుంబానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ మూడావత్ రాంజీ నాయక్ చౌహాన్ పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్. ఎస్టీ సెల్ అధ్యక్షులు మాన్య నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్ మాజీ ఉప సర్పంచ్ గోర్యా నాయక్, శ్రీకాంత్ నాయక్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ముందు ఖాళీ బిందెలతో ధర్నా చేసిన గ్రామస్తులు

*.నూతనకల్.. ఆగస్టు 25 ప్రభాతవార్త.*

.మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి మిషన్ భగీరథ నుండి వచ్చే త్రాగునీర గత కొన్ని రోజుల నుండి సరఫరా కాకపోవడంతో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో గ్రామస్తులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుద్ధమైన తాగునీటిని అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ హామీ ఒలికిపోతున్న నేపథ్యంలో,గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు తాగునీటి హామీలతో మా వద్దకు వచ్చే నాయకులు,ఇప్పుడు మాకు కనీసం తాగునీరు కూడా అందించలేకపోతున్నారన్నారు. మిషన్ భగీరథ కింద నీళ్లు రావాలి అంటే ఇలా ధర్నా చేయాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోంది?అంటూ వారు ప్రశ్నించారు.మహిళలు,వృద్ధులు,చిన్న పిల్లలు సైతం ఈ నిరసనలో పాల్గొన్నారు.పంచాయతీ సిబ్బంది,అధికారులపై నిరసనకారులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఎన్నిసార్లు ఈ విషయాన్ని



అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యం అవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు ధర్నా చేపట్టినట్లు వారు తెలిపారు.అధికారులు తక్షణమే స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.గ్రామానికి త్రాగునీరు వెంటనే అందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీగాడుదుల రజిత లింగరాజు యాదవ్,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య,మాజీ వార్డ్ మెంబర్లు నారాయణ,అనిల్,లింగయ్య, ఎస్ఎంసి మాజీ చైర్మన్ అంజయ్య,రామస్వామి,సందీప్ కుమాం ్,వెంకటయ్య,లింగయ్య, మహేష్,ఉపేంద్ర,సూరమ్మ, సైదమ్మ ,గౌరమ్మ, పద్మ,మల్లమ్మ, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టై, బెల్టులు, పౌచ్ కిట్స్ అందజేయడం అభినందనీయం

*నూతనకల్.. ఆగస్టు 25 ప్రభాతవార్త.*

.అక్షర ఫౌండేషన్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో డాక్టర్ రాజమనోహర్ రెడ్డి, బాలాజి హాస్పిటల్ సూర్యాపేట వారి సౌజన్యంతో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై,బెల్టులు,పౌచ్ కిట్స్ మండల విద్యాధికారి బానోతు రాములు నాయక్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలని, సామాజిక సేవలో ఉన్న ఆనందం ఎక్కడ దొరకదని తెలిపారు.విద్యార్థుల చదువుకు ప్రాథమిక పాఠశాలే పునాది అని చక్కటి భవిష్యత్తు ఇక్కడే ప్రారంభమవుతుందని, విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులదే అన్నారు. విద్య, వైద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక



రంగాలలో విశేష సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్ ను,బాలాజీ హాస్పిటల్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామనిపల్లి విద్యాసాగర్,అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు యాస రాంకుమార్ రెడ్డి,మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ గౌతమ్,డాక్టర్ స్పందన,ఇరుగు సోమయ్య, యాదగిరి,నాగిరెడ్డి శ్రీలత, నాగం ాజు,రేణుక,జయమ్మ,సిరి చందనలు పాల్గొన్నారు.

# బోనమెత్తిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

*.మోతె, ఆగస్టు 25 ప్రభాతవార్త..*

.మండలంలోని సిరికొండ గ్రామంలో సోమవారం ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోనం ఎత్తి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో కుల, మత భేదాలు లేకుండా ఐక్యతతో దేవతలను పూజిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వం అందించే అవకాశాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పి.పుల్లారావు, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుధన్ రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్



పులిఈథయ్యా, సతీష్ బాబు, కృష్ణారెడ్డి, బొర్ర మధుసూదన్, మామిడి వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, మండల సోషల్ మీడియా కన్వీనర్ అర్వపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

*మద్దిరాల/ ఆగస్టు 25:ప్రభాతవార్త:*



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం పనుల జాతర 2025 పనుల ప్రారంభోత్సవం కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భావన నిర్మాణానికి శంకుస్థాపన, ముకుందాపురం, ఎంజిఎన్ఆర్ జిఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవం,తూర్పు తండా గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు మందుల సామెల్ పాల్గొన్నారు. ఈ మేరకు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ…గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వంలో పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క పనుల జాతర ద్వారా పనుల జాతర 2025 కార్యక్రమం చేపట్టారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ద్వారానే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రతి గ్రామంలో అవసరమైన పనులను ప్రాధాన్యతగా గుర్తించి, వాటి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కొత్త దిశగా సాగుతుంది అని ప్రజలకు అవసరమైన ప్రతి పని పూర్తి అయ్యే వరకు కృషి చేస్తాం" అని తెలిపారు.గత ప్రభుత్వంలో శిలాఫలకాలకే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి,వ్యవసాయ తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అవిలమల్లు యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న, జిల్లా నాయకుల సుంకరీ జనార్ధన్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి శ్యామ్ రెడ్డి, మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు ఎల్లు స్వప్న మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాక అమృత, ముకుందాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సౌడం శ్రీను,కొమ్ము అంజయ్య, రేసు లింగయ్య, తునికి మల్లయ్య, పాల్వాయి సత్తయ్య, గంట నాగార్జున,ఆయా గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి ఆగస్టు 25 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఎంపీ నిధులతో అంచనా విలువ 20 లక్షల రూపాయలతో నిర్మించు సిసి రోడ్లకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం నాడు శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో గత పదివేల నుండి ఎన్నడూ చేయలేని అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 20 నెలలోనే జరుగుతున్నాయని ఆయన చెప్పారు ఈ తాటిపాముల గ్రామానికి మన జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో సిసి రోడ్లు చెక్ డాం బ్రిడ్జి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామన్నారు తుంగతుర్తి నియోజకవర్గం ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ బి హరిచంద్ర ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ ప్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య చెరుకు సోమయ్య నాయని కృష్ణ బోయపల్లి కృష్ణయ్య గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కమీషన్ నిధులు విడుదల చేయాలని రేషన్ డీలర్ల వినతి

*.మోతె, ఆగస్టు 25 ప్రభాతవార్త..*



.రేషన్ డీలర్లకు పెండింగ్‌లో ఉన్న కమీషన్‌ను తక్షణం విడుదల చేయాలని మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నయాబ్ తహసీల్దార్ పుష్పకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు కొరిపెల్లి విక్రమ్ మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా కమీషన్ రాకపోవడంతో డీలర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్లు గాంధీ, మహేందర్ , గోపయ్య, నారాయణరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల కొట్టాల చెక్కుల పంపిణీ

*మోతె, ఆగస్టు 25 ప్రభాతవార్త..*

.మండలంలోని కరక్కాయగూడెం గ్రామంలో సోమవారము పశువుల కొట్టాల నిర్మాణ నిధుల చెక్కులను పంచాయతీ కార్యదర్శి రాము లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెక్కులు అందుకున్న రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండూరు సత్యం, కటికం శ్రీను, బాలకృష్ణ, ఎలినేని అంజయ్య, లక్ష్మీ ్మనారాయణ, సైదులు, ఉప్పయ్య, ఉపేందర్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# గౌరవం లేని కాడ ఉండకండి

పౌరుషాల గడ్డ ప్రతిష్టను నిలిబెట్టుకో
అడిగితే మంత్రి పదవి రాదు..
ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టు
కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై మండిపడ్డ బూర నర్సయ్యగౌడ్



*చౌటుప్పల్, ఆగస్టు 25 ప్రభాతవార్త*

అడిగితే వచ్చేది మంత్రి పదవి కాదు.. విలువలు లేని కాడ ఉండకుండా తక్షణమే రాజీమానా చెయ్.. పౌరుషాల అడ్డ నల్లగొండ గడ్డ ప్రతిష్టను నిలబెట్టు.. ముందు నియోజవకర్గ సమస్యలపై దృష్టి పెట్టు అంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశించి బిజెపి సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు డా౹౹బూర నర్సయ్యగౌడ్ తనదైన శైలిలో ఘాటైన వ్యాఖ్యలు చేశారు. సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ కార్యాలయాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు వర్షిత్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా పౌరుషాల గడ్డ అని, ఇంతటి చరిత్ర కలిగిన నల్లగొండ వాసివై ఉండి ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ నాయకులను మంత్రి పదవిపై అడుక్కోని ప్రతిష్ట దిగజారు వ్యాఖ్యలు చేస్తూ కాలం వెల్లదీసుకునే ఆలోచనకు తక్షణమే స్వస్తి చెప్పాలన్నారు. మునుగోడు నియొజవకర్గంలో ప్రజా సమస్యలు పరిష్కారంకు నోచుకోకుండా పేరుకపోతున్నాయని, ముందు వాటిపై దృష్టి పెట్టాలని కోమటిరెడ్డికి హితవు పలికారు. మంత్రి పదవి కోసం సొంత పార్టీ నేతలపైనే అక్కసు వెల్లగక్కుతూ కాలం వెళ్లదీయకుండా ఈ ప్రాంతానికి సాగునీరు అందించే నక్కలగండి, శివన్నగూడెం ప్రాజెక్టుల సాధన కోసం, 100 సడకల ఆస్పత్రి ప్రజా సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టాలని రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశించి బూర నర్సయ్యగౌడ్ నిప్పులు చెరిగారు. దమ్ముం.. ధైర్యం ఉంటే తక్షణం తన పదవికి రాజీనామా చేసి సొంతంగా నిలబడి సత్తా చాటాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో కాషాయం జెండా ఎరిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా చొరవ చూపాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అసమర్ధ పాలనతోనే యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కేంద్రం నుంచి ఎంత రావాలో ఆ మోతాదుల్లో రాష్ట్రానికి యూరియా వస్తుందని, అదికారుల తప్పుడు నివేధికలు, ప్రభుత్వ అసమర్ధతతోనే నేడు రైతులు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. తక్షణం యూరియా కొరత లేకుండా చూడాలన్నారు. రానున్న రోజుల్లో బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు కె.అశోక్, మున్సిపల్ అద్యక్షురాలు కడారి కల్పన, సీనియర్ నాయకులు శాగ చంద్రశేఖర్‌రెడ్డి, దూడల భిక్షం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు యాదయ్య, బత్తుల జంగయ్యగౌడ్, చినుకని మల్లేశం, వెంకటేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, రమనగోని శంకర్, పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె చిరంజీవి, కాయితి రమేష్, కృష్ణ, యాస అశోక్‌రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, శేఖర్, బాలరత్నం, మల్లేశం, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసచారి, నాగరాణి, మాదవి, భాస్కర్, సత్యనారాయణ, స్వామి, సంజీవ, సహదేవ్, రాదారపు సత్తయ్య, లగ్గోని పాండు తదితరులున్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

*. త్రిపురారం. ప్రభాతవార్త:*

ఉద్యోగుల,ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ ప్రయోజనం పొందకుండా చేసే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం( సిపిఎస్ ) రద్దు కొరకు సెప్టెంబర్ 1 నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని పి ఆర్ టి యు టీ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కే. రామ నర్సయ్య అన్నారు. మహాధర్నా విజయవంత సన్నాహా క సమావేశంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో మహాధర్నా పోస్టర్ ను ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలంటూ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు చేపడుతున్న పలు నిరసన కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ మహేష్, పంచాయతీ కార్యదర్శులు జల్లా ఉపేందర్, అజ్మత్, లింగం రాధిక, పుల్లారెడ్డి తదితరులున్నారు.

## కష్టాల్లో ఉన్నాం.. కమిషన్ డబ్బులు ఇప్పించండి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

ఉన్నత విద్యాభ్యాసాలు చేసి, నిరుద్యోగులుగా ఉన్న తమకు రేషన్ షాప్ నిర్మాణ ద్వారా అందుతున్న అ ర కోర ఆర్థిక వనరులతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమకు ఐదు నెలలుగా అందుకున్న కమిషన్లు వెంటనే ఇప్పించాలని మండల రేషన్ డీలర్ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం తహశీ ల్దార్ గాజుల ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు షేక్ యూసుఫ్ బాబా, ధర్మా నాయ లు మాట్లాడుతూ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ఆదేశాల మేరకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు కమిషన్ డబ్బులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు రేషన్ పంపిణీ చేస్తున్నప్పటికీ ప్రతినెల కమిషన్ డబ్బులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి తమ పెండింగ్ కమిషన్ డబ్బులను వెంటనే తమ ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రేపాల నాగేశ్వరరావు, షేక్ హుస్సేన్, రాంబాబు, రాములు తదితరులున్నారు.

## తరగతి గదుల మంజూరి కొరకు ఎమ్మెల్యే కు వినతిపత్రం అందచేత

*మాడుగులపల్లి, ఆగస్టు 25ప్రభాత వార్త*

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పాములపాడు నందు తరగతి గదులు సిథిలావస్థ లోఉన్నాయని, గతంలో దాదాపు యాభై సంవత్సరాలకు ముందు నిర్మించిన గదులు కావడం తో సిద్ధిలావస్థకు చేరాయని, విద్యార్థుల సౌకర్యార్థం ల్యాబ్, గ్రంధాలయం, తరగతి గదులకు పోను, అదనంగా రెండు తరగతి గదుల మంజూరి కొరకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి కి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నంద్యాల లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో, పాఠశాల ఉపాధ్యాయులు, కోటి రెడ్డి, సుమతి, పి డి కస్తూరి రవీందర్ లతో కలసి వినతిపత్రం అందచేశారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

*బీబీనగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త*



:ప్రజలు ముఖ్యంగా యువత రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడాలని బ్రహ్మకుమారిస్ రీట్రీట్ సెంటర్ నిర్వాహకులు కోరారు. మండలంలోని మహాదేవపురం గ్రామ పరిధిలో గల బ్రహ్మకుమారీస్ రీ ట్రీట్ సెంటర్ లో సోమవారం అంతర్జాతీయ బ్రదర్ హుడ్ డే, రాజయోగిని దాది ప్రకాష్ మణిజీ వర్ధంతి సందర్భంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువకులు పాల్గొని రక్త దానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు రక్తం కోసం ఎందరో ఇబ్బందులకు రావుతున్నారని, రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చు అని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల దాతల ఆరోగ్యం మరింత మెరుగు పడుతుందని, యువతలో మానవత విలువలు పెరుగుతాయని అన్నారు.

## రేషన్ డీలర్ ల కమిషన్ విడుదల చేయాలి

*బీబీనగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:*



రేషన్ డీలర్ల ఐదు నెలల కమిషన్ వెంటనే విడుదల చేయాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోసుకొండ సంజీవరావు అన్నారు. మండల తహసిల్దార్ కు సోమవారం రేషన్ డీలర్ లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు ఐదు నెలలుగా కమిషన్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. స్పందించిన తహసీల్దార్ వెంటనే విడుదల చేయాలని జిల్లా అధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అనురాధ, ఎం. బాలమణి, జేరిపోతుల జ్యోతి,సందెల శారద, శివకోటి ప్రభాకర్ చారి, ముత్యాలు, బాల మల్లేష్, బుర్రి రవి, రమేష్, ఎంవ రవీందర్, కే శారద తదితరులు పాల్గొన్నారు.




## మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

*చౌటుప్పల్, ఆగస్టు 25 ప్రభాతవార్త*



మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. భారత్ సేవా సహకార ఫోరం చౌటుప్పల్ ఆధ్వర్యంలో బసవరాజు శ్రీనివాస్ సౌజన్యంతో బిఎస్ఎస్ఎఫ్ ట్రస్టు సభ్యులు బొబ్బిళ్ల మురళి ఆద్వర్యంలో సమకూర్చిన మట్టి వినాయకులను స్థానిక ట్రినిటీ స్కూల్ వద్ద వెన్‌రెడ్డి రాజు చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందరన బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకుని పూజించాలన్నారు. భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో కరోనా సమయం నుంచి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంమలో ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ప్రిన్సిపల్ డా౹౹ఉజ్జిని మంజుల, దేవీ కెబుల్ అధినేత పోలోజు శ్రీనివాసచారి-శ్రీలత దంపతులు, పాఠశాల ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ చర్చీ నిర్మాణాన్ని కూల్చివేయాలని తహశీల్దార్‌కు వినతి

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో అక్రమంగా నిర్మిస్తున్న చర్చిని అడ్డుకోవాలని, అన్యమత ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ మండల ఉపాధ్యక్షులు రాసమల్ల ముత్యాలు, ప్రదాన కార్యదర్శి పట్నం బాలక్రిష్ణ, విహెచ్‌పి కార్యకర్తలు నర్సింగ్ కిషోర్, నందగిరి జగత్, చెదురువెల్లి సాయి, ఏనుగు శివ, నూకం వంశీ, కొండా నవీన్, చెదురువెల్లి మహేష్, బోయిని కిరణ్, అజయ్‌లు మాట్లాడుతూ గ్రామకంఠంకు చెందిన భూమిని ఆక్రమించుకుని చేపడుతున్నా నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలన్నారు. వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులకు బిర్యానీ, వళ్లు నొప్పులకు ఉచితంగా మందులు ఇస్తామంటూ వారికి మాయ మాటలు చెప్పి వారితో అక్కడ ప్రార్ధనలు చేయిస్తున్నారన్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ముస్తాబవుతున్న వినాయక మంటపాలు

*మిర్యాలగూడ. ఆగస్టు 25 ప్రభాతవార్త*

ఆది దేవుడు, విగ్నలకు అధిపతి అయిన వినాయకున్ని ప్రసన్నం చేసుకునేందుకు భక్తులు ఉత్సాహం చూపుతున్నారు. బుధవారం గణేష్ చతుర్థి పురస్కరించుకొని మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు భక్తులు ఉత్సవ కమిటీ లు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజక వర్గం లోనే అత్యంత వైభవంగా జరిగే గణేష్ మార్కెట్లో ఈ ఏడాది 50వ వార్షికోత్సవం జరుగుతుంది. ఉత్సవాలను పురస్కరించుకొని తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయం నమూనాలో ఏర్పాటు చేసిన సెట్టింగ్ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. వాడ వాడలా గణేష్ ప్రతిమలు ప్రతిష్టించేలా ప్రత్యేక షామియానాలు ఏర్పాటుతో పండుగ వాతావరణం నెలకొంది.

## నానో యూరియాతో రైతులకు మేలు

పెన్ పహాడ్, ఆగష్టు 25( ప్రభాత వార్త )

రైతులు సాధారణ యూరియా వాడకని తగ్గించి నానో యూరియాని వాడితే ఖర్చులు తగ్గుతాయని మండల వ్యవసాయ అధికారి బానోత్ అనిల్ కుమార్ అన్నారు. ఆయన సోమవారం చిదెళ్ళ, వ్యవసాయ సహకార సంఘం, అనంతరం ఆగ్రో రైతు సేవ కేంద్రం సందర్శించి వారి సందర్భంగా మాట్లాడుతూ ఒక ఎకరానికి నానో యూరియా 500 సరిపోతుంది.సాధారణ యూరియా చల్లడం వలన 35 శాతం మాత్రమే నత్రజని మొక్కలకు అందుతుంది మిగతాది ఆవిరైపోతుంది. నానో యూరియా పిచికారి చేయడం వలన 80 నత్రజని మొక్కలకు అందుతుంది.ఇది నేరుగా పిచికారి చేస్తాం కాబట్టి మొక్కల్లో ఉన్న ప్రతి భాగానికి భాగాలకు ఇది సులభంగా చేరుతుంది. నానో ఏరియా రసాయన ఎరువుల వాడకాన్ని కూడా తగ్గిస్తుంది. నానో యూరియా ని పిలకలు ఏర్పడే దశలో లేదా ముందు దశలో 2 నుంచి 4 మిల్లీమీటర్ల లీటర్ నీటిలో



కలుపుకొని పిచ్చకారి చేసుకోవాలి. నానో యూరియాని మూడు దశలలో పిచికారి చేసుకోవచ్చు. నాటు వేసిన 20 నుంచి 25 రోజుల కు మరియు పూత ప్రారంభ దశలో 45 నుంచి 50 రోజులలో తర్వాత 70 నుంచి 90 రోజులలో మూడు దఫాలుగా పిచికారి చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి వికాస్ మరియు పిఏసిఎస్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా మారం పవిత్ర

పెన్ పహాడ్, ఆగష్టు 25( ప్రభాత వార్త )



జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గ్రహీతగా మారం పవిత్ర నిలిచింది. కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తం మీద 45 మంది టీచర్లను ఉత్తమ ఉపాధ్యాయు లుగా ఎంపిక చేస్తే తెలంగాణ రాష్ట్రంలో ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలిగా మారం పవిత్ర నిలిచారు. ఈమె ప్రస్తుతం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. వీరికి సెప్టెంబర్ 5న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డులు ప్రధానం చేయనున్నారు. వీరికి 50 వేల రూపాయలు నగదు, వెండి పతాకంతో సత్కరిస్తారు. వీరిని మండల విద్యాధికారి, స్థానిక ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు వీరిని అభినందించారు.

## సొంత భవనంలోకి సంసాయి బజాజ్ సర్వీస్ షోరూం

సూర్యాపేట టౌన్, ఆగష్టు 25, ప్రభాతవార్త:



సంసాయి బజాజ్ సర్వీస్ సెంటర్ ను సొంత భవనంలోకి మార్చడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కలెక్టరేట్ రోడ్డు, త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా సంసాయి బజాజ్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ 90 సంవత్సరాల పైన బజాజ్ షోరూం కంపెనీ వాళ్లకు అనుభవం ఉందని తెలిపారు. 70 దేశాలకు పైగా బజాజ్ షోరూం విస్తరించి ఉందని, ప్రపంచంలోనే నెంబర్ వన్ కంపెనీ బజాజ్ షోరూం అని తెలిపారు.ఇక్కడ శిక్షణ పొందిన మెకానికులు ఉంటారని బజాజ్ సంబంధించిన బండ్లకు ఏటువంటి సమస్య ఉన్న ఈ షో రూమ్ లో పరిష్కారం ఉంటుందని తెలిపారు. మంచి సర్వీసు ఇచ్చి కస్టమర్ల మన్ననలను పొందాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, నాగుల వాసు, మాజీ కౌన్సిలర్లు వేములకొండ పద్మ, పోలగాని బాలు గౌడ్, మద్దేబోయిన శ్రీనివాస్, కోమరాజు శివ,సంజయ్, బజాజ్ సర్కిల్ హెడ్ రాజేష్ కుమార్, బజాజ్ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ మోహన్, వినీల రెడ్డి, ఏఎస్ఎం వెంకట బాలాజీ, ఏజీఎం రాజేష్, సర్వీస్ మేనేజర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకునేలా.. అవగాహన కలిగించేలా

..మోతె ఆగష్టు 25 ప్రభాతవార్త..



.విద్యార్థులు కనీస అభ్యసన స్థాయిలు సాధించేలాబోధనాభ్యసన సామగ్రి ఎంతో దోహదం చేస్తుందని మండల విద్యాధికారి కే గోపాల్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి టీఎల్ఎం మేళా ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు సామగ్రిని సృజనాత్మకంగా తయారు చేసి ప్రదర్శించారు. జిల్లా స్థాయి పోటీలకు 10 ప్రదర్శనలు ఎంపిక చేసినట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి బి ఎల్ ఎన్ చారి , కాంప్లెక్స్ హెచ్ఎం లు శోభ బాయ్ , శోభన్ బాబు , పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు ,పాల్గొన్నారు

## క్రీడలతో విద్యార్థులలో మానసిక సంతృప్తి కలుగుతుంది

తుంగతుర్తి . ఆగష్టు 25.ప్రభాతవార్త:

ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో జరిగిన కబడ్డీ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం కోసం రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.క్రీడలతో విద్యార్థులలో మానసిక సంతృప్తి కలుగుతుందని అన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు క్రీడలు శారీరక దారుఢ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని



పెంపొందిస్తాయని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, క్రీడల కన్వీనర్ కొండ గడుపుల యాకయ్య పి డి లు మల్లేష్ ,పుల్లయ్య ,యాదయ్య ,అంబేద్కర్ ,శ్రీనివాస్ ,కబడి క్రీడల దాతలు గాజుల యాదగిరి ,శ్రీకాంత్ ,అంజయ్య ,చంద్రయ్య, చంద్రమౌళి, గ్రామ సెక్రెటరీ వీరేందర్ ,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పి ఈ టి లు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల కమిషన్ బకాయిలను వెంటనే చెల్లించాలి

తుంగతుర్తి . ఆగష్టు 25.ప్రభాతవార్త..



రేషన్ డీలర్లకు ప్రభుత్వం ఇస్తున్న కమిషన్ 5 నెలల నుంచి రాకపోవడంతో డీలర్లము ఇబ్బంది పడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ వెంటనే చెల్లించాలని రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు ఒర్సు వెంకన్న అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ రాకపోవడంతో డీలర్లు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులకు అనుగుణంగా ప్రజలకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేస్తున్నామన్నారు .రేషన్ డీలర్లకు ప్రభుత్వం నుండి ఏప్రిల్ నెల నుండి కమిషన్ రావడంలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి రేషన్ డీలర్లకు కమిషన్ సకాలంలో చెల్లించాలని కోరారు .ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల ఉపాధ్యక్షులు అబ్బ గాని శోభారాణి, గౌరవాధ్యక్షులు ఈగల లక్ష్మయ్య ,రేషన్ డీలర్లు రేణుక ,ఉప్పలమ్మ,శ్రీధర్, వెంకట నరసయ్య,విజయ్ కుమార్ ,వేణు,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరకు బారులు తీరిన రైతులు

త్రిపురారం. ప్రభాతవార్త:

పంటల ఎదుగుదలకు ప్రస్తుతం అవసరమైన యూరియారైతుల డిమాండ్ కనుగు నం గా సప్లై లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో బోర్లు బావు ల కింద వేసిన వరి నాటతోపాటు ఆయకట్టు సాగునీటి విడుదల అనంతరం వేసిన నాట్లకు మొదటి రెండవ దోసు యూరియా ఎకరాకు రెండు కట్టల చొప్పున ప్రస్తుత తరుణంలో అందించాల్సిన రైతులకు ఏరియా సకాలంలో మార్కెట్డ్ ద్వారా సరిపడా లభించకపోవడం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ యూరియా కొరకు పనులు మానుకొని ఉదయం 6 గంటలకే పంపిణీ కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. మండల కేంద్రంతో పాటు, పెద్దదేవుల పల్లి, బాబు సాయి పేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా అంది చాల్సిన యూ రియా రైతుల అవసరాలకు సరిపడా లేకపోవడంతో వ్యవసాయ అధికారులు, పోలీసుల పహారాల మధ్య మనిషికి రెండు బస్తాలచొప్పున యూరియా లోడ్ వచ్చిందంటే ముందు వరుసలో ఉన్న రైతులకు మాత్రమే అది కాస్త అందుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఫాక్స్ ద్వారా ఇప్పటివరకు 28 0 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, పెద్దదేవులపల్లి, 200, బాబు సాయి పేట 139 మెట్రిక్ అన్నలు యూరియా ఇప్పటివరకు పంపిణీ చేయగా ఇంకా సుమారు వెయ్యి టన్నుల యూరియా అవసరం ఉందని అధికారులు తెలిపారు. పాక్సుల ద్వారా అందించే యూరియా కాక రిటైల్ షాపుల వద్ద కూడా వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో యూరియా పంపిణీ జరుగుతున్నట్లు సమాచారం. యూరియాకు ఎలాంటి కొరత లేదని అధికారులు చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందని రైతులు వాపోతున్నారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా, సమాజం వారి పట్ల జాలి చూపకుండా అవసరమైన సహాయాన్ని అందిస్తే వారు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారని ఎస్ ఐ కైగూ రి నరేష్ అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ ఎస్ ఈ టి ఐ సహకారంతో ఎనేబుల్ ఇండియా బ్లూ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు వ్యాపార నైతిక అభివృద్ధిపై నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడుతూ వికలాంగులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా, స్వయంకృషి, పట్టుదలతో దాతలు అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని శిక్షణ ను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఆత్మాభిమానంతో మంచి వ్యాపారాలు సాగించుకొని సమాజంలో గౌరవప్రదంగా జీవించాలన్నారు. వికలత్వం పేరుతో కలిగే హేళనను సహించుకొని సమాజం చూపే జాలి పై ఆధారపడ కుండా పట్టుదలతో స్వయం సమృద్ధి దిశగా పయనించాలన్నారు. వారి హక్కులకు భంగం కలిగిస్తే చట్టప్రకారం శిక్షి స్తామని, అదేవిధంగా మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ పోలీసులకు శాంతిభద్రతల పర్యవేక్షణలో తమ వంతు సహకారం అందించాలన్నారు. అవసరం ఉంటే 100 కాల్ కు ఫోన్ చేయాలని సమాజ హితం కొరకు పని చేయాలన్నారు. శిక్షణ సమన్వయకర్త పూల శ్రీకాంత్, రిసోర్స్ పర్సన్ మేదరి కిరణ్ కుమార్ తదితరులున్నారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 25 :** ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులను సమర్పిస్తారని, అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను ఫిర్యాదు దారుకు తెలియజేయాలని చెప్పారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం వల్ల ఫిర్యాదుదారులకు మేలు జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కాని వాటిని పై స్థాయికి పంపించాలని, ఆ విషయాన్ని ఫిర్యాదుదారుకు తెలియజేయాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను కూడా సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎక్కడ జాప్యం చేయొద్దని, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఇదే వరవడిని కొనసాగించాలని చెప్పారు. కాగా సోమవారం మొత్తం 85 ఫిర్యాదులు రాగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 50, ఇతర శాఖలకు సంబంధించి 35 పీర్యాదులు వచ్చాయి. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు నోడల్ అధికారిగా గృహ నిర్మాణ శాఖ పీడి చొరవ తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ. ప్రభాతవార్త. ఆగస్టు 25

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మెటీరియల్ విషయాలలో ఇబ్బందులు కలుగకుండా నోడల్ అధికారిగా గృహ నిర్మాణ శాఖ పీడి చొరవ తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక ట్యాక్స్ ను పంచాయతీ రాజ్ శాఖ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మిర్యాలగూడ నియోజక వర్గ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు 1000 మెట్రిక్ టన్నుల ఇసుకను ఇచ్చేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ తీర్మానించింది. అలాగే మూసి పూర్తిస్థాయిలో ప్రవహిస్తున్నందున పరివాహక ప్రాంతంలో అందుబాటులో నదీ తీర ప్రాంతం నుండి ఇసుకను తతీసేందుకు కమిటీ తీర్మానించింది. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మైన్స్ శాఖ సహాయ సంచాలకులు జాకబ్, డిపిఓ వెంకయ్య, గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ,గ్రౌండ్ వాటర్ డి డి రమాదేవి, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఇంజనీర్ శాంతకుమారి, టీజీఎండిసి పిఓ మధు, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




**భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం మినీ మీటింగ్ హాల్లోఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల పురోగతి పై యం పి డి ఓ, మున్సిపల్ కమిషనర్లు, యం పి ఓ లు, హౌసింగ్ సిబ్బంది తో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని మండలాల వారీగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వవిప్, ఆలేరు శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లా లో ప్రతి మండలం లో ఇంది రమ్మ ఇండ్లకు సంబదించిన పురోగతి పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జిల్లా లో 9398 ఇండ్లు మంజూరు కాగా,వాటిలో 7719 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గుల పోసుకోవడం జరిగిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లబ్ధిదారులకు నీడ కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యం తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే విధంగా లబ్దిదారులును ప్రోత్సహించాల్సి న అవసరముందని అన్నారు. ఇప్పటి వరకు మంజూరు అయిన ఇళ్లన్ని 100శాతం పనులు ప్రారంభం కావాలని తెలిపారు. చాలా మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులు పూర్తి చేసుకోవడానికి ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణపు పనుల బట్టి వారి ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జెడ్పి సీఈవో శోభారాణి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, ఏ ఈ శ్రీరాములు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**ఆలేరు ఆగస్టు 25 ప్రభాతవార్త** ఆలేరు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్ట్రీట్ ఫుడ్ ఆహార పదార్థాలను, మహిళలు తయారు చేసిన వివిధ వస్తువులను, స్టాల్స్ రూపంలో ఏర్పాటు చేయగా ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ ప్రజా పాలనలో ముందుకు వెళుతున్నారని ప్రతి రంగంలో మహిళలకు ప్రతి పథకంలో మహిళలకు ఈ ప్రభుత్వంలో పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ జగన్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ముది గొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, అంగడి ఆంజనేయులు, సుంకరి విక్రమ్, ఎస్ సి సెల్ నీలం వెంకట స్వామి,జెల్లీ సిద్దులు, తుంగ కుమార్, కుళ్ళ సిద్దులు, ఆర్ సి లు ధనలక్ష్మి, సమ్మక్క, యామిని పాల్గొన్నారు.



# బుద్ధవనం సందర్శన అద్భుతమైన అనుభూతి

## ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త ఆగస్టు 25:** నాగార్జునసాగర్ తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధవనం సందర్శన అద్భుతమైన గొప్ప అనుభూతిని ఇస్తుందని ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు. సోమవారం నాగార్జునసాగర్ ను ఆయన సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ మ్యూజియాన్ని, నాగార్జునసాగర్ డ్యాం ను, బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధ చరితవనం, ధ్యానవనం,స్థూప వనాలను సందర్శించారు. అనంతరం మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. బుద్ధవనం విశేషాలు తెలిపే వీడియోని వీక్షి ంచారు.. వీరికి బుద్ధవనం అధికారులు శాసన, రవిచంద్ర లు బుద్ధవనం విశేషాలను తెలియజేసి పంచశీల కండువాలతో సత్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ బుద్ధవనం సందర్శన మానసిక ఆనందాన్ని ఇస్తుందని, మహా అద్భుతమైన అనుభూతిని అందజేసింది అన్నారు. అలనాటి మహాయాన బౌద్ధ సంప్రదాయాన్ని పునర్ సృష్టి చేయడం గొప్ప విషయమని ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వాన్ని, టూరిజాన్ని అభినందిస్తున్నామన్నారు. బుద్ధ వనంలోని శిల్పకళ పురాతన భారతీయ బౌద్ధ సంప్రదాయాన్ని గుర్తుకు చేస్తున్నాయన్నారు. వీరితోపాటు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సలహాదారులు పోసాని వెంకటేశ్వర్లు, విజిల్ మీడియా ప్రతినిధి సుభాకర్, డాక్టర్ జయకుమార్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలి

## జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

**భువనగిరి ,ఆగస్టు 25 ప్రభాతవార్త:**



మట్టి గణపతులను ప్రతిష్ఠించడంతో పర్యావరణం కాలుష్యం కాకుండా ఉంటుందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.సోమవారం ఈ నెల 27 జరగనున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ అధికారి, బీసీ సంక్షేమ శాఖ సహకారంతో జిల్లాకు సరఫరా చేసిన రెండు వేల వినాయక మట్టి ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పూజలకు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి జల కాలుష్య నివారణకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమం రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు భాస్కరరావు, జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ వెంకన్న, బీసీ సంక్షేమ అధికారి సాహితి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి

**నడిగూడెం, ఆగస్టు 25, ప్రభాత వార్త:**

మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రణబోతు వెంకటరెడ్డి ఇటీవల మృతి చెందగ సోమవారం గ్రామంలో జరిగిన దశ దినకర్మ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. సంతాపం తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని మొదటి నుంచి పార్టీలో ఉండి క్రియాశీలకంగా పని చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరము పాటు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయింది అన్నారు. అదేవిధంగా రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసింహారావు విద్యుత్ ఘాతంతో మృతి చెందటం అత్యంత బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. రత్నవరం గ్రామంలోని మృతుడు నివాసంలో నరసింహారావు చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయన మృతి చెందటం గ్రామానికి, పార్టీకి తీరని లోటని అన్నారు. నరసింహారావు



కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు దున్న శ్రీనివాస్, మాజీ ఎంపీపీ యాతాకల జ్యోతి మధుబాబు, పిఏసీఎస్ చైర్మన్ గోనుల రాజేష్, మాజీ సర్పంచులు పగడాల పద్మా ప్రభాకర్‌రెడ్డి, రామిని విజయవర్ధన్ రెడ్డి, పసుపులేటి వినయ్ వర్ధన్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, మొక్కా బిక్షపతి, గడ్డం మల్లేష్ యాదవ్, సోమగాని రవి, వేల్పుల సోమయ్య, పోలంపల్లి వీరయ్య, కటికల పుల్లయ్య, ఉమా రఘువీర్, మొలుగూరి ఉపేందర్, కలకొండ ఉపేందర్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యురాలు గా వేనేపల్లి శృతి

**కోదాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త:**




ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యురాలిగా పట్టణానికి చెందిన గా వేనేపల్లి శృతి ఎంపికయ్యారు. అహ్మదాబాద్ లో జరిగిన జాతీయ సమ్మేళనం లో జరిగిన ఎన్నిక ల్లో వేనేపల్లి శృతి జాతీయ కార్యవర్గ సభ్యురా లుగా ఎన్నికైనట్లు ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు సహదేవ్ యాద వ్ ప్రకటించారు. వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కు విశేషంగా సేవలు అందించిన వేనేపల్లి శృతి ప్రస్తుతం ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖకు అధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు. జాతీయ కార్య వర్గానికి ఎన్ని కైన వేనేపల్లి శృతి కి జాతీయ, రాష్ట్ర శాఖల ఆఫీస్ బేరర్స్ అభినందనలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షులు సహదేవ్ యాదవ్ తో పాటు జాతీయ నాయకత్వానికి వేనేపల్లి శృతి కృతజ్ఞతలు తెలిపారు.

## పాడి రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**భువనగిరి మదర్ డైరీలో నిరసన**

**మోటకొండూర్ ,ఆగస్టు 25, ప్రభాతవార్త:**



మోటకొండూర్ మండలం లో కాటేపల్లి గ్రామంలో మదర్ డైరీ పాల కేంద్రం లో మూడు నెలలుగా ఆరు బిల్లులు బకాయి చెల్లించడం లేదు అని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న మదర్ డైరీ కార్యాలయంలో సోమవారం కాటేపల్లి గ్రామ పాడి రైతులు నిరసన వ్యక్తం చేశారు కాటేపల్లి మదర్ డైరీ చైర్మన్ సూదగాని విజయ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల్లో పాడి రైతులకు బకా యిలు డబ్బులు మొత్తం చెల్లించా లని లేని పక్షంలో మ సొసైటీలో ఉన్న సభ్యు లతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్ర మం చేపడతామని తెలిపారు ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ మంత్రి రాజు మాజీ మదర్ డైరీ చైర్మన్ శివరాత్రి రాములు, మాజీ ఎం పీ టీ సీ సభ్యులు ఏను గు నాగిరెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కానుగుంటి కొమరయ్య, డైరెక్టర్లు గంధమల్ల ఎల్లయ్య గంధమ ల్ల ,అనంతుల సతీష్ రెడ్డి, సుధాగాని రమేష్ గౌడ్, కాను గుంటి సిద్దులు, మంత్రి దేవుడు కానుగుంటి రామ్ చంద్రు, అయి లయ్య, మామిడి మదర్ కొడుతాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట ,ఆగస్టు 25, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని రైతు వేదికలో పీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించి నటువంటి అజీవ మహిళ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ యొక్క 8వ సర్వ సభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, మాట్లాడుతూ. రైతులంతా కెమికల్ వ్యవసాయం కాకుండా ప్రకృతి వ్యవసాయం చేయలని సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేయాలని, తక్కువ ఖర్చు తో ఎక్కువ పంట పండించాలని కోరుతూ మహిళలు అన్ని రంగాల తో పాటు వ్యవసాయ రంగం లో కూడా ముందంజలో ఉండాలని ఎమ్మెల్యే కొనియాడారు.

## రాహుల్ గాంధీకి పోస్టు కార్డులు

**రాజాపేట, ఆగస్టు25, ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ రాహుల్‌గాంధీ కి పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా సోమవారం పోస్ట్ కార్డులు పంపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారుల మాట ఎత్తడం లేదని మాట్లాడుతూ ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉండి ఉద్యమకారులకు వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో రాజాపేటలో తెలం గాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు మారోజు కుమారస్వామి, ఉపాధ్యక్షుడు, పెంట సత్యనారాయణ, ఆకిరెడ్డి నరసింహులు, సందుల భాస్కర్, వేముల గోపి, మంచాల స్వరూప, బండి కల్పన, బోళ్ల వాణి, రంగ నరేష్, జల్లావెంకటయ్య, నీల బిక్షపతి, మాధోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**నడిగూడెం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**



సమస్యలు పరిష్కరించాలని నడిగూడెం మండల రేషన్ డీలర్లు సోమవారం తహశీల్దార్ రామకృష్ణారెడ్డికి తహశీ ల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఐదు నెలలుగా డీలర్లకు చెల్లించే కమిషన్ చెల్లించడం లేదని, పెండింగ్ లో ఉన్న తమ సమస్యలు పరిష్కారంతోపాటు కమిషన్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## శివాకేశవులకు రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 25, ప్రభాతవార్త:**



శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం కొండపైన కొలువుదీరిన శ్రీ పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం శివుడికి ప్రీతికరమైన రోజు కావడంతో శివుడికి అభిషేక పూజలు, రుద్ర హోమ పూజలు శాస్త్రోక్తంగా పండితులు నిర్వహించగా భక్తులు, స్థానికులు పాల్గొని శివకేశవుల దర్శనం చేసుకున్నారు. ఉపవాసాలతో ఉన్న భక్తులు శివదర్శనం, ప్రత్యేకపూజలు చేసి తమ మెక్కుబడులను చెల్లించారు. ఉదయం శివాలయంలో అర్చకులు అభిషేక పూజలు, శివాలయంలో జరుగు నిత్యపూజలో భాగంగా ఆలయ ఆవరణలో రుద్రహోమ పూజలను అర్చకులు, పండితులు శాస్త్రానుసారం నిర్వహించగా, సాయంత్రం శివాలయ ఆవరణలో మంగళ వాయిద్యాల నడుమ వేదమంత్రోచ్చరణ గావిస్తూ శివుడిని ఊరేగించగా భక్తులు దర్శించుకున్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పెండింగ్ నిధులను వెంటనే చెల్లించాలి

**తుర్కపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పెండింగ్ నిధులను వెంటనే చెల్లించాలని పిలుపు సమస్త ఆధ్వర్యంలో ప్రజాసంఘాల కూలీలు సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధి కొండల్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడిన 2023 24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులైన ఒక్కొక్క కుటుంబానికి రెండు విడుదలగా 12 వేల రూపాయలను ఆర్థిక సహాయము అందించాలని ఈ పథకం 2025 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న భూమిలేని కుటుంబాలు వ్యవసాయ కూలీ పని మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని ,ఎలాంటి భరోసా లేని కుటుంబాలు మావి అని, రైతులకు రైతు భరోసా ఇస్తున్నారని అన్నారు. కానీ కూలీలకు కూడా భరోసా కల్పించాలని, ప్రమాదవశాత్తు కూలీకి ఏమైనా జరిగితే బీమా వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిలుపు సంస్థ సిబ్బంది జానకి, రామారావు, స్వప్న, మండల కూలీలు 20 మంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తుర్కపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన బుర్రకాయల సందీప్ అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబానికి మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ పాల్గొన్నారు.

## మండలానికి యంత్ర పరికరాల కేటాయింపు

**నడిగూడెం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

2025-26సంవత్సరానికి గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు 40 నుంచి 50 వరకు సబ్సిడీ పై అందజేస్తున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారి దేవప్రసాద్ తెలిపారు. మండలానికి వ్యవసాయ యంత్ర పరికరాలను కేటాయించారన్నారు. ఎస్సీ ఎస్టీ, మహిళ సన్న, చిన్న కారు రైతులకు 50 శాతం సబ్సిడీపై, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ పై ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలానికి 182 బ్యాటరీ, చేతిపంపులు, 27 తైవాన్ స్ప్రేయర్లు, 8 రోటవేటర్లు, రెండు విత్తనాలు ఎరువులు వేసే సీడ్ ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్లు, వీల్స్, డిస్క్ హీరోలు 12, ట్రాక్టర్ తో గట్లు కాలువలు చేసే బండ్ ఫార్మర్ ఒకటి, పవర్ వీడర్ ఒకటి, బ్రష్ కట్టర్లు రెండు, పవర్ టిల్లర్లు ఒకటి, మొక్కజొన్న విత్తనాలు వలిసే మిషన్ ఒకటి, వరిగడ్డి కట్టే యంత్రాలు మూడు సబ్సిడీపై మండల రైతులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 6 వరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు చేసుకున్న వారికి మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ఆయా గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. దరఖాస్తులకు ఏమిజత చేయాలో అధికారులను తెలుసుకోవాలన్నారు. రైతు వేదికల్లో సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

## దూరవిద్య ,ఉజ్వల భవిష్యత్తు దిశగా అడుగులు : డిప్యూటీ డైరెక్టర్



**ఆలేరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
దూరవిద్య ద్వారా ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్తు సాధ్యం" అని కోయ,ఆదివాసులకి , ఫిడికల్ హ్యాండీక్యాప్డ్ వాళ్లకి ఉచిత విద్య అందించడం జరుగుతుందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ ధర్మనాయక్ అన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు, స్టడీ సెంటర్ ను సందర్శించిన ఆయన మాట్లాడుతూ అవసరమైన సౌకర్యాలపై వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతానని ధర్మనాయక్ చెప్పారు. అలాగే ప్రతి కౌన్సిలర్ కనీసం 50 అడ్మిషన్లు తీసుకురావాలని కోరారు. "కౌన్సిలర్స్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి మూలస్తంభాలు" అని ఆయన పేర్కొన్నారు.యూనివర్సిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని పిలుపునిచ్చారు.స్టడీ సెంటర్-058 లోని ఆలేరు కళాశాల ప్రిన్సిపాల్ జె. రాజారామ్, కోఆర్డినేటర్ ఎస్. జ్యోతి మాట్లాడుతూ, ఈ నెల 30 వరకు డిగ్రీ ప్రవేశాలు కొనసాగుతాయని తెలిపారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించే ఈ ఓపెన్ యూనివర్సిటీ ఉద్యోగులు, గృహిణులు, ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో పనిచేసే వారికి చదువు కొనసాగించేందుకు ఎంతో ఉపయోగకరమని వివరించారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కోసం ఈ యూనివర్సిటీ డిగ్రీ ఇతర విశ్వవిద్యాలయాల డిగ్రీలతో సమానమని స్పష్టం చేశారు.సెకండ్ ఇయర్, థర్డ్ ఇయర్ విద్యార్థులు ట్యూషన్ ఫీజులు చెల్లించడానికి కూడా ఈ నెల 30 వరకు చివరి అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం స్టడీ సెంటర్ జాక్ట్ కె. ఉపేంద్ర 9550633401 సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పాల చైర్మన్ భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు



**రాజాపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్, పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు రాజపేటలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ నాయకులు రాజపేట మండలంలోని పలువురు ప్రముఖులు ఆర్యవైశ్య సంఘ జిల్లా నాయకులు జర్నలిస్టులు సందిల భాస్కర్ గౌడ్ కు పూలమాలలు, శాలువాలు, పుష్పగుచ్ఛంతో సత్కారం చేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

# గణేష్ ఉత్సవాలు శాంతి యుతంగా జరుపుకోవాలి



**మోటకొండూర్, ఆగస్టు 25 , ప్రభాతవార్త:**
మోటకొండూర్ మండలంలో గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవా లని ఎస్సై డి అశోక్,సబ్ రిజిస్టర్ తాసిలా ్దర్ నాగదివ్య అన్నారు.సోమవారం తహసి ల్దార్ కార్యాలయం లో అఖిల పక్ష రాజకీ య పార్టీలతో,వివిధ ప్రజా సంఘాలతో ప్రభుత్వ అధికారులలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర పోలీసు వెబ్‌సైట్ లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపు లకు అనుమతి కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని,గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమని బంధనలు పాటించాలని, గణేశ్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదేనని,అన్నారు.నిర్దేశించిన సమయానికి నిమర్జనం పూర్తి చేయాలని తెలిపారు.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని,మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతి పొందాలని, గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు ,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలని తెలిపారు.రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియో గించాలని,డి.జే లు ఏర్పాటు చేయ రాదని, గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వ హకులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన ను దృష్టిలో వుంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలని, గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్ల ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండ పాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, కించప రిచే విధంగా ప్రసంగాలు చేయడం పాటలు పాడటంపై పూర్తిగా నిషేధమని తెలిపారు. పోలీసుతనిఖీలకుసహకరిం చాలని పాయిం ట్ బుక్ ఏర్పటు చేసుకోవాలని,మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదం గా వ్యక్తులు కనిపించి నట్లుయితే తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులను నమ్మకూడదని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధి త పోలీసు వారికి 100 కి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో,ఎంపీడీఓఇందిర, విద్యుత్ ఏఈ,రెవిన్యూ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు,వివిధ కులసంఘాల నాయకులు,వివిధ గ్రామాల పెద్దలు, యువజనసంఘాలనాయకులుపోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో విఫలమైన ప్రభుత్వం



**తుర్కపల్లి ,ఆగస్టు 25, ప్రభాతవార్త:**
ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి జిల్లా నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్ అన్నారు. తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామం నుండి తుర్కపల్లి మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయం వరకు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాదయాత్రను నిర్వహించారు .అనంతరం తహసిల్దార్ దేశ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండల కేంద్రంలో 250 ఎకరాల్లో ఐటీ పార్క్, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, మండలంలోని బస్తీ దావఖానాల సమస్యలను పరిష్కరించి సౌకర్యాలను పెంచి, డాక్టర్లను అందుబాటులో ఉంచాలని, గంధ మల్ల ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి 45 లక్షలు చెల్లించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సైదులు, చాంద్ పాషా ,బొల్లు నరసింహ యాదవ్, మాలోతు రమేష్ నాయక్, జక్కుల వెంకటేష్, గుండెబోయిన మల్లేష్ ,శంకర్ నాయక్, ఏడుమూల ఆంజనేయులు ,మోత్కుపల్లి బిక్షపతి ,మేకల లావణ్య, మేకల పాండు యాదవ్ ,ఆకుల భాస్కర్, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమిషన్ ను వెంటనే విడుదల చెయ్యాలి



**తుర్కపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త:**
రేషన్ డీలర్ల కమిషన్ను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు నవీన్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల రేషన్ డీలర్ల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ దేశ నాయక్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము రేషన్ డీలర్లకు ఇస్తానన్న గౌరవ వేతనం ఇవ్వడం లేదని కనీసం ప్రతినెల డీలర్లకు రావలసిన కమిషన్ కూడా ఐదు నెలల నుండి రాకపోవడంతో డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన అన్నారు. మూడు నెలల బియ్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే నెలలో అమ్మాలని ఆదేశాలు ఇవ్వడంతో ఎన్నో సాధక బాధకాలు భరించి కూడా ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జులై ఆగస్టు సెప్టెంబర్ మూడు నెలల బియ్యాన్ని ప్రజలకు అందించామని తెలిపారు. ఆ మూడు నెలల కమిషన్ తో పాటు అంతకుముందు రెండు నెలల కమిషన్ కలుపుకొని ఇప్పటివరకు డీలర్లకు ఐదు నెలల కమిషన్ రాకపోవడంతో డీలర్లు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన ఆవేదన వెలిబుచ్చారు రేషన్ డీలర్ల రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తాసిల్దార్ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## రక్తదాన శిభిరం



**యాదగిరిగుట్ట, ఆగష్టు 25, ప్రభాతవార్త:**
క్తదానం చాలా గొప్ప ప్రాణదానము రక్తం దొరకకపోతే ఒక జీవితమే సమాప్తి అయిపోతుందని మానవతా దృక్పథంతో అందరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని యాదగిరిగుట్ట బ్రాహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించి నటువంటి రక్తదాన శిబిరం లో యాదగిరిగుట్ట పట్టణ వాసులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిభీరాన్ని విజయవంతం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని బ్రాహ్మకుమారీస్ తెలిపారు ప్రతి రోజుకు పన్నెండు వేల మందికి బ్లడ్ అవసరం అవుతుందని మూడు సెకండ్లకు ఒకసారి రక్తం దొరకక ఎంతో మంది అమాయక ప్రజలు చనిపోతున్నారని, ఈ విషయాన్నీ ప్రతి ఒక్కభారతీయ పౌరుడు ద్రుష్టి సరించాలని మూడు నెలలకు ఒకసారి పద్దెనిమిది సంవత్సరాల నుంచి అరవై సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తులు ఎవరైనా రక్తదానం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎం ఆర్ ఓ గణేష్ నాయక్,మునిసిపల్ కమీషనర్ లింగస్వామి, బ్రహ్మకుమారీస్ లక్ష్మీ వెంకట్ రెడ్డి, రాజ్యలక్ష్మి, బ్రహ్మకుమారి,నిర్వాహకులు నాగలక్ష్మి, జానకిరామ్,మల్లేశం, నరహరి,రామేశ్వర్,తదితరులు, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**తుర్కపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :**



విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన ఘట న నాగయిపల్లి గ్రామంలో సోమ వారం జరిగింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన ఎల్లమైన బిక్షపతి రోజు మాదిరిగా తన పాడి గేదెలను మేతకు మేపడానికి వెళ్లే క్రమంలో పొలం ప్రక్కన గల ట్రాన్స్ఫర్మర్స్ వద్ద ఉన్న పచ్చిక గడ్డిని మేస్తుండగా కరెంట్ షాక్ కొట్టి గేదె అక్కడికక్కడే మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు సుమారు 6 లీటర్ల పాలు ఇచ్చే లక్ష రూపాయల విలువగల పాడ గేదే మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. తమ జీవనోపాధి దెబ్బ తిన్నదని ప్రభుత్వం, అధికారులు, పాలకులు తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తంచేశారు.

## సెంటు జోసఫ్పాఠశాలను సందర్శించిన సుపీరియర్ జనరల్స్..

***నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 25***
స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల ను సోమవారం ఇటలీకి చెందిన అంతర్జాతీయ జే ఎం జె సొసైటి సుపీరియర్ జనరల్ రెవరెండ్ సిస్టర్ మేరీ,భారతీయ , సుపీరియర్ జనరల్ రెవరెండ్ సిస్టర్ ట్రీజ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికారు ఆ తరువాత వారు పాఠశాల యొక్క పనితీరు, విద్యా ప్రణాళిక ను, క్రమశిక్షణను కొనియాడారు. విద్యార్థులకు భావి జీవితానికి కావలసిన నూతన నైపుణ్యాలను నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచనలు, సలహాలు అందచేశారు.

# వినాయక మండపాలకు అనుమతి పత్రం.. క్యూఆర్ కోడ్ తప్పనిసరి

### ఆన్లైన్లో దరఖాస్తు.. పరిశీలన తర్వాతే అనుమతి!!
### పోలీసు అనుమతులుంటేనే ఏర్పాటుకు అవకాశం

*గట్టుప్పల్ ప్రభాతవార్త 25 , ప్రభాతవార్త :*

వినాయక నవరాత్రి ఉత్స వాలు సమీపిస్తుండటంతో జిల్లాలో మండపాల నిర్మాణాలు ఊపందు కున్నాయి. ప్రధాన రహదారులు, కూడళ్లు, వీధులు, బస్తీల్లో.. గణనాథులను ప్రతి ష్ఠించేందుకు వీలుగా మండపాల నిర్మాణాలు తుదిదశకు చేరాయి. నిర్వాహకులు భారీ వినాయక ప్రతిమలను తెచ్చి మండపాల్లో ప్రతిష్ఠి స్తున్నారు. వాటిని అందంగా తీర్చిదిద్దే పనులను కొనసాగిస్తున్నారు. నవరాత్రి ఉత్స వాలు శాంతియుత వాతావరణంలో కొనసాగేలా.. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు మండపాల నిర్వా హకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వ హిస్తున్నారు. మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. వినాయక మండపాలకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ ను జారీచేయనున్నారు. ఆన్లైన్ లో వచ్చే దరఖాస్తులను పరిశీలించి, అన్నింటినీ నిర్ధారించు కొని పోలీసులు ఈ ప్రక్రియ చేపట్టనున్నారు. దీనికోసం మండవ నిర్వాహకులు విధిగా దరఖాస్తు చేయాలి. ప్రతిష్ఠించే విగ్రహం ఎత్తు, మండప ప్రదేశం, నిమజ్జనం తేదీ, నిమజ్జన ప్రదేశం తదితర వివరాలతో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. అన్నీ సక్రమంగా ఉంటే అనుమతితో పాటు క్యూఆర్ కోడ్ నుజారీచేస్తారు. అంతా ఆన్లైన్ లోనే... మండప ఏర్పాటుకు పోలీసుశాఖ అనుమతి పొందడానికి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సి న పనిలేదు. [illegible] వెబ్సైట్ లో అనుమతి కోసం వివరాలను నమోదు చేసుకోవాలి. ఇది ఓ రకంగా దరఖాస్తు ప్రక్రియే. వీటి ఆధారంగా అనుమతులు జారీ అవుతాయి. అనంతరం ఆయా మండపాల్లో పోలీసుల అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, పోలీసు సూచనలను విధిగా ప్రదర్శించాలి. మండపాల వద్ద తప్పనిసరి నిబంధనలు.. జాగ్రత్తలివీ..!! జిల్లాలో వర్షాలు కురుస్తున్న తరుణంలో మండపాల నిర్మాణానికి నాణ్యమైన టార్పాలిన్లతో పాటు ఇతర భద్రత పరికరాలను వాడాలి.!! రాకపోకలకు ఇబ్బందులు కలిగేలా రోడ్డుకు అడ్డుగా మండపాలు ఏర్పాటు చేయకూడదు.!! తప్పనిసరిగా విద్యుత్తు శాఖ అధికారుల అనుమతితో పాటు వారు సూచించిన విధంగానే కనెక్షన్ తీసుకోవాలి.!! నాణ్యతగల వైర్లు వినియోగించాలి. విద్యుదాఘాతానికి అవకాశం లేకుండా చూడాలి.!! అగ్నిప్రమాదాల నివారణకు నీటి బకెట్లు, ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలి.!! మండపం వద్ద ఏర్పాటుచేసే ఫ్లెక్సీల్లో కమిటీ సభ్యుల పేర్లు, బాధ్యత వహించే వ్యక్తుల ఫోన్ నంబర్లు ఉండాలి. 24 గంటల పాటు కనీసం ఒక వాలంటీర్ అయినా మండపంలో అందు బాటులో ఉండాలి.!! నిమజ్జన సమయం లో ప్రతి విగ్రహానికి ఐదుగురు బాధ్యులుగా ఉండాలి.!! రెండు స్పీకర్లు మాత్రమేవినియోగించాలి. మండపం వద్ద పోలీసు తనిఖీ కోసం పాయింట్ పుస్తకం ఉంచాలి.!! రాత్రి పది తర్వాత సౌండ్ బాక్సులను వాడొద్దు.



సాంస్కృ తిక కార్యక్రమాలు చేపట్టొద్దు.!! మండపాల్లో మద్యం తాగడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం, అసభ్య నృత్యాలు, ఇతరులను కించపరిచే పాటలు ప్రసంగాలు నిషేధం.!! అను మానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలి. వినాయక ఉత్స వాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి గట్టుప్పల్ ఎస్ఐ ఎం సంజీవరెడ్డి వినాయక నవరాత్రి ఉత్స వాలు ప్రశాంత వాతా వరణంలో అందరూ సంతోషంగా నిర్వ హించుకోవాలి. పోలీసుశాఖ తరపున అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం. మండప నిర్వాహకులుఖి విధిగా అనుమతులు పొందాలి. నిబంధనలను పాటించాలి. పుకార్లను వ్యాప్తి చేయకుండా, మత సామరస్యానికి పాటు పడాలి. ఉత్సవ సమయంలో ప్రజలు, కమిటీ సభ్యులు, పోలీసు శాఖకు సహకరించాలి. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ పోలీసుల సూచనలను పాటించాలి. అత్యవసర వేళల్లో పోలీసులకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటాం.

# మేకల చోరీలకు పాల్పడుతున్న నలుగురు దొంగల అరెస్ట్

*కట్టంగూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త*

గ్రామ శివారులో రాత్రి సమయాల్లో మేకల చోరీలకు పాల్పడుతున్న నలుగురు సభ్యులు గల దొంగల ముఠాను కట్టంగూరు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వీరి వద్ద నుంచి రూ.30 వేలనగదు, ఆరు మేకలను, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఇట్టి ముఠా అరెస్టుకు సంబంధించిన వివరాలను కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ తెలిపారు. ఆదివారం రాత్రి కట్టంగూర్ లోని జాతీయ రహదారిపై నల్గొండ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ వైపు వెళ్తున్న కారులో నలుగురు యువకులు అనుమానాస్పదంగా కనిపించడం తో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా మేకల చోరీలకు పాల్పడిన విషయం వెల్లడైందని చెప్పారు. సూర్యాపేట జిల్లా మోతే మండలం సిరికొండ గ్రామానికి చెందిన కాంపాటి అజయ్ కుమార్, కాంపాటి హుస్సేన్, మట్టి సురేష్, కోడిశ వంశీకృష్ణలు గత కొంతకాలంగా హైదరాబాదులో ఉంటూ డ్రైవర్లు, ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తున్నారు. ఆ సంపాదన సరిపోక సులభంగా డబ్బు సంపాదించేందుకుగాను మేకల దొంగతనాలకు పాల్పడినట్లు చెప్పారు. ఇదేవిధంగా గత నెలలో మండలంలోని చెరువుఅన్నారం లో మూడు, పరడలో నాలుగు జీవాలను చోరీ చేశారని, ఇదే తరహాలో సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో రెండు చోట్ల, నార్కటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకచోట చోరీలకు పాల్పడినట్లు చెప్పారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# మన గ్రోమోర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



*గరిడేపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త*

:గరిడేపల్లి మండల కేంద్రంలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటుచేసిన మన గ్రోమోర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ కోరారు. నూతనంగా గరిడేపల్లిలో ఏర్పాటుచేసిన మన గ్రోమోర్ సెంటర్ ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో నాణ్యమైన ఎరువులు రైతులకు అత్యంత కీలకమని, అందుకు గాను మన గ్రోమోర్ సెంటర్ రైతులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతు కష్టపడి పండించే పంటకు నాణ్యమైన ఎరువులు అవసరమన్నారు. సరైన ఎరువులు సమయానికి అందితే పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ దిశగా నిర్వాహకులు పారదర్శకంగా, నాణ్యతతో కూడిన ఎరువులు సరఫరా చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఎరువులు అందించేందుకు ఇలాంటి కేంద్రాలు ఎంతో తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. రైతులు సరసమైన ధరలకు నాణ్యమైన ఎరువులు పొందేలా చూడడం ప్రతి నిర్వాహకుడి బాధ్యత అని గుర్తుచేశారు.

# ప్రభుత్వం ఆశాలకు ఫిక్స్డ్ వేతనం18 వేలు నిర్ణయించాలి

### 1న చలో హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ఎదుట ధర్నాకు పిలుపు

*నల్గొండ టౌన్ ఆగస్టు 25, ప్రభాతవార్త:*

ఆశాలకు పనిభారం, టార్గెట్స్ తగ్గించాలి.సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ. దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిక్స్డ్18 వేల వేతనం నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాటికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ..డిఎంహెచ్ఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేసి వినతిపత్రం అందజేయగా తన పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తానని డిఎంహెచ్ఓ హామీ ఇచ్చారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం కనీస



వేతనం26 వేల ఇవ్వాల్సి ఉండగా 9,500/ పారితోషకాలు మాత్రమే ఇస్తూ ఆశాల శ్రమను ప్రభుత్వాలే దోపిడీ చేస్తున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా ఆశాలకు ఒకే జాబ్ చార్ట్ ఉండాలని, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఎన్ హెచ్ ఎం స్కీము ను బలోపేతం చేయాలని అనేక ఉద్యమాలు ఆశాలు చేశారని తెలిపారు. జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనడంతో భయపడిన ప్రభుత్వం పార్లమెంట్ లో1500 /పారితోషికాలు పెంచుతామని ఈ మాత్రం ప్రకటనైనా చేసిందని అన్నారు. ఫిక్స్డ్ వేతనం వచ్చేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే 18 వేల ఫిక్స్డ్ వేతనం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆశాలు పనిచేయడం లేదని వాళ్ళ పారితోషకాలు తగ్గించాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇచ్చిన హామీ అమలు కోసం భవిష్యత్తు లో పోరాడుతామని అన్నారు. జిల్లాలో ఆశా వర్కర్లపై తీవ్రమైన పని భారం పెరిగిందని దీంతోపాటు అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. టీవీ స్పుటం డబ్బాలు, ఏఎన్ సి టార్గెట్స్, సబ్ సెంటర్ డ్యూటీలు, పల్లె దావకాన లో ఊడ్చే పని, టాయిలెట్ లో నీళ్లు పెట్టడం, ఆన్లైన్ వంటి పనులతో వేధింపులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి మానుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. లెప్రసీ పెండింగ్ బిల్లులు, ఎన్నికల డ్యూటీల డబ్బులు వెంటనే ఇప్పించాలని కోరారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ధర్నాకు ఆశాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి మహేశ్వరి, టీ వెంకటమ్మ, సిఐటియు జిల్లా నాయకులు అవుటర్ రవీందర్, పి సత్యనారాయణ, ఏ సుధీర్, పెంజర్ల సైదులు, యూనియన్ నాయకురాలు వసంత, స్వర్ణ, ఎస్ జ్యోతి, ఎల్ వెంకటమ్మ, బి అనూష, కవిత, పుష్పలత, ఎండి అఫీజ, ఎస్.కె సలీమా, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫ్యూచర్ స్టార్ టీం బెంచీలు బహుకర

*ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ ఆగస్టు 25:*

మండలంలోని నాయకుని తండా ప్రాథమిక పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం టీం లీడర్ మేరావత్ శివ ఆధ్వర్యంలో నాయకుని తండా ఫ్యూచర్ స్టార్ టీం బెంచీలు బహుకరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులు మేరావత్ ముని నాయక్ హాజరు అయి, వారు మాట్లాడుతూ ఫ్యూచర్ స్టార్ టీం సొంత ఊరుకి సేవ చేయాలని తపన తో దాతలుగా ముందు వచ్చి స్కూల్ పిల్లలకు సుమారు 50,000 వేల రూపాయలతో 50బెంచీలు బహుకరించినందుకు వారికి అభినందనలు తెలియజెసినారు.ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లో మరెన్నో చేపట్టాలని టీం ను సూచించారు. అదేవిధంగా ప్రధాన ోపాధ్యాయులు అంజిబాబు ఫ్యూచర్ స్టార్ టీం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిచ్యాలు నాయక్, నాగేందర్ నాయక్, బిచ్యా నాయక్, శౌరి నాయక్, రంగసాయి, పాండు, ఫ్యూచర్ స్టార్ టీం రమేష్, కృష్ణ, ముని,రాజశేఖర్, ఉపాధ్యాయులు రాజేష్, తావుర్య, మృదుల, ఆయా బుజ్జి,బురి తదితరులు పాల్గొన్నారు.



# భూములని కేటాయించెంత వరకు ఉద్యమిస్తాం

*ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ ఆగస్టు 25:*

భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్ట్ సీపీఎం తిరుమలగిరి సాగర్ మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం మండల తాసిల్దార్ ని కలిసి కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసి మండల అభివృద్ధి చేయాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సుమారు 2 సంవత్స రాలు గడుస్తున్న కాలయాపన చేస్తున్నారు కానీ ఒక్క కార్యాల యానికి కూడా నాంది పలకకుండ అద్దె భవనాల్లో కాలం దాటవెస్తున్న వైనం ప్రభుత్వ భూముల మీద 2 నెలల క్రితం తిరుమలగిరి తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది రెండు నెలలు గడుస్తున్న కనీసం పట్టించుకోకుండా నిమ్మకు నీరేతినట్టుగా నిరక్ష ్యప్ప నీడలో తాసిల్దార్ ప్రవర్తన ఇంతవరకు పనులు ప్రారంభించని వైనం అన్నారు. సోమవారం తాసిల్దార్ ని కలిసి ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు గురించి కబ్జాలో వున్న ప్రభుత్వ బూముల పని ఎంత వరకు వచ్చింది అని అడిగితే అడిగినా ప్రతి సారి సర్వేర్లు వచ్చేవారం వస్తారు అని నిరక్ష ్య సమాధానం చెప్పి తప్పించుకోవడం జరుగుతుంది అన్నారు ఇలాంటి నిరక్ష ్యంగా వ్యవహరించే తాసిల్దారుపై తగు చర్యలు తీసుకోనీ ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసి మండల అభివృద్ధిలో తోడ్పడవలసిందిగా కోరారు

## దూరవిద్య ద్వారా ఉజ్వల భవిష్యత్తు ధర్మానాయక్

*భువనగిరి, ఆగష్టు 25 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్తు సాధ్యం మని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ ధర్మనాయక్ అన్నారు. భువనగిరిలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి డిగ్రీ కాలేజ్ స్టడీ సెంటర్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే విద్యాసంవత్సరం నుండి కొత్త కోర్సులు ప్రవేశపెడతామని తెలిపారు. సైన్స్ ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన సౌకర్యాలపై వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతానని ధర్మనాయక్ చెప్పారు. అలాగే ప్రతి కౌన్సిలర్ కనీసం 50 అడ్మిషన్లు తీసుకురావాలని కోరారు. కౌన్సిలర్స్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి మూలస్తంభాలు అని ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని పిలుపునిచ్చారు. స్టడీ సెంటర్-144లోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ, ఈ నెల 30 వరకు డిగ్రీ ప్రవేశాలు కొనసాగుతాయని తెలిపారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించే ఈ ఓపెన్ యూనివర్సిటీ ఉద్యోగులు, గృహిణులు, ప్రైవేట్ , ప్రభుత్వ రంగాల్లో పనిచేసే వారికి చదువు కొనసాగించేందుకు ఎంతో ఉపయోగకరమని వివరించారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కోసం ఈ యూనివర్సిటీ డిగ్రీ ఇతర విశ్వవిద్యాలయాల డిగ్రీలతో సమానమని స్పష్టం చేశారు. అదేవిధంగా సెకండ్ ఇయర్, థర్డ్ ఇయర్ విద్యార్థులు ట్యూషన్ ఫీజులు చెల్లించడానికి కూడా ఈ నెల 30 వరకు చివరి అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం స్టడీ సెంటర్ జాక్ట్ బొజ్జ బాలయ్య 9000 590545 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బి. బాలయ్య, లెక్చరర్లు పి. బాల్ రెడ్డి, కే. కిష్టయ్య, ఎన్. సత్యనారాయణ, ఎన్. సుధా, బి. పాండురంగం, కే. బాలరాజు, ఎండి. ఆసిఫ్ అలీ, ఎస్. లింగమూర్తి, ఎస్.ఎస్.వి.ఎన్. శివప్రసాద్, ఎండి. అత్తర్ ఫారిన్, డి. పాండురంగం, ఆర్. బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

*భువనగిరి , ఆగష్టు 25 ప్రభాతవార్త*

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు తో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 44, జిల్లా పంచాయతీ 7, ఆలేరు మున్సిపాలిటీ, భువనగిరి మున్సిపాలిటీ , విద్యా, డి



ఆర్ డి ఓ, దేవాదాయ, సర్వే ల్యాండ్, కోపరేటివ్, సివిల్ సప్లై శాఖలకు ఒక్కొకటి చొప్పున ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చాలని కలెక్టరేట్ ముందు ఆశ వర్కర్ల ధర్నా

*భువనగిరి రూరల్ ఆగష్టు 25 ప్రభాతవార్త*



: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశాలకు 18 వేలు వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని, సబ్ సెంటర్ డ్యూటీలను రద్దు చేయాలని సోమవారం ఆశ వర్కర్లు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆశా వర్కర్లు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్నారని మాట్లాడిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేశారని, నేటికి రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు చేయలేదని విమర్శించారు. ఒక వైపు ఆశాలకు అదనపు పని భారం మోపుతూ జాబ్ చాట్ లో లేని అనేక పనులు చేయిస్తూ ఆశలను పని ఒత్తిడికి గురిచేస్తున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఆశా వర్కర్లకు 62 ఏళ్ల వరకు పని భద్రత కల్పిస్తూ, రిటైర్మెంట్ తర్వాత లక్షా యాభై వేల గ్రాట్యూటీ ఇస్తూ, నూటా ఎనభై రోజుల(6 నెలలు) పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఎందుకు అమలుచేయడం లేదని ప్రశ్నించి వెంటనే ఆశా వర్కర్లకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనంతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఏఎన్సి టార్గెట్లను, సబ్ సెంటర్ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముక్కర్ల వెంకటమ్మ, కసగోని లలిత , జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష, కోశాధికారి పుష్ప, మోటకొండూరు పీహెచ్ సి నాయకులు సీస కవిత, అర్బన్ పి హెచ్ సి జమున, నర్సమ్మ, మల్లేశ్వరి, అరుణ, సుజాత, పావని, సౌభాగ్య, శోభ, కలమ్మ, హేమలత, బాలమణి, అరుణ , రమ , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బీమా పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

*భువనగిరి రూరల్ ఆగష్టు 25 ప్రభాతవార్త:*

ఆర్థిక సేవల శాఖ మార్గదర్శకాల మేరకు సోమవారం భువనగిరి మండలం కూనూర్, వలిగొండ మండలం ఆరూర్ గ్రామాలలో జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో జననసురక్ష బీమా పథకాలు , స్వయం సహాయక సంఘాలు, వ్యవసాయ రుణాల మీద అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు కెనరా బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ అనురాధ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడమే కాకుండా, ప్రధానమంత్రి జనధన్ యోజన, ఖాతాలను తెరవడం , ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనలో నమోదు ప్రక్రియలపై, లబ్ధిదారుల ఖాతాల రీకేవైసీ ప్రాముఖ్యత, సైబర్ మోసాల నుంచి రక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు, ఆర్బిఐ అధికారులు బ్యాంకు సిబ్బంది, సిఎఫ్ఎల్ సిబ్బంది సహకారంతో వేర్వేరు కౌంటర్ల ద్వారా బీమా పథకాల నమోదు శిబిర నిర్వహణను పర్యవేక్షి ంచి, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి బ్యాంకింగ్ సౌకర్యాల లభ్యతపై ఆరా తీశారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంకు, హన్మకొండ రీజినల్ మేనేజర్ శ్రీ శాంతి కుమార్ , లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ , అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి జంగారెడ్డి, డీపీఎంలు ప్రభాకర్, రవీందర్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ , భువనగిరి మండల ఏపీఎం మల్లేశం, కెనరా బ్యాంకు, కూనూర్ , భువనగిరి , ఆరూర్ మేనేజర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు గ్రామస్థులు, లీడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్ 17 జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

*రామన్నపేట, ఆగష్టు 25 ప్రభాతవార్త*



కేంద్రంలో ఎస్ జి ఎఫ్ సోమవారం నిర్వహించిన అండర్ 17 మండల స్థాయి క్రీడా పోటీల్లో వివేకానంద పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి వాలీబాల్ టీంకు ఈశ్వర్ ఎంపిక, కబడ్డీ విభాగంలో మహేశ్వరం భరత్, నోముల విశ్వజ్ఞాన్, దూలం వినీత్ కబడ్డీ టీంకు, గుడిసె చరణ్ తేజ్ ఖో ఖో విభాగంలో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ తిరుగుడు మల్లికార్జున్ అభినందించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని బిజెపి నిరసన

### తహసిల్దార్ కు వినతి

*భువనగిరి రూరల్ ఆగష్టు 25 ప్రభాతవార్త*



:భువనగిరి మండల పరిధిలోని గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పలు గ్రామాల సమస్యలు పరిష్కరించాలని మండల తహసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లపల్లి గ్రామంలో చిన్న ఏరు పై వంతెన నిర్మాణము, నందనం నుండి బొల్లెపల్లి రోడ్డు మధ్యగల సిరివెనుకుంట చిన్నవాగు మీదుగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. బి ఎన్ తిమ్మాపురం భూనిర్వాసితులకు న్యాయం చేయాలని, అర్హులైన నిరుపేదలకు కొంతమందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో జాప్యం జరిగిందని అన్నారు. పలు గ్రామాలలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మత్తులు పూర్తిచేయాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత వహించాలని తహసిల్దార్ స్పందించి సంబంధిత శాఖల ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బూరి సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటేశం, మట్ట ఆంజనేయులు గౌడ్, బూరుగు మణికంఠ, నల్ల మాస రాజు, బబ్బూరి శంకర్, బి సిద్దు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా గాండ్ల రవి

*బీబీనగర్, ఆగష్టు 25 ప్రభాతవార్త:*



జాతీయ మానవ హక్కుల కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గా కొండమడుగు గ్రామానికి చెందిన గాండ్ల రవి నియమిస్తూ నియామక పత్రాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి సోమవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు మహ్మద్ యాసీన్ (అడ్వకేట్), రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో భువనగిరి సదానందం గౌడ్, చీర అయిలయ్య, చెరుకు భాస్కర్ గౌడ్, కనకబోయిన నాగరాజ్, పెంటబోయిన వేణు, అరుముళ్ల శ్రీకాంత్, కొంగల నర్సింగ్ రావు, జల్లి మల్లికార్జున్, పద్మ వెంకటేష్, మేకల మహేష్ గౌడ్, అజ్గర్ అలీ, జల్లి సిద్దు, కుర్మిండ్ల ప్రేమ్ చంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరగాలి

*భూదాన్ పోచంపల్లి, ప్రభాత వార్త:*

మండల వ్యాప్తంగా ఇలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని స్థానిక ఎస్ఐ కంచర్ల భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరదిలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో, మండల వ్యాప్తంగా వినాయక నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, విద్యుత్ ఎఈ శ్రీనివాస్, దుర్గ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ

*భువనగిరి రూరల్ ఆగస్టు 25 ప్రభాతవార్త*



:ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరై మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు పట్ల అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలందరినీ కోరారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి, కుక్కటపు చంద్రశేఖర్, ఐవిఎఫ్ పట్టణ అధ్యక్షుడు,కార్యదర్శి బిజ్జాల శ్రీనివాస్, ట్రెజరర్ జంగాల హనుమంత్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు లెంకల పల్లి శ్రీనివాస్,ఐ వి ఎఫ్ నాయకుడు బెజ్జాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 25 ప్రభాతవార్త:*



ఆత్మకూరు(ఎం) మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో అసంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని కుమ్మరి సంఘం మండల సమావేశాన్ని మండలం కన్వీనర్ కొత్తపల్లి గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షుడుగా మారుపాక శేఖర్, ఉపాధ్యక్షునిగా మారుపాక అంజయ్య, కార్యదర్శిగా మారుపాక మత్స్యగిరి, కోశాధికారిగా మారుపాక మానస, ప్రధాన కార్యదర్శిగా మారుపాక మమతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రేషన్ డీలర్ల కమిషన్ చెల్లించాలి

*అడ్డగూడూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త:*



రేషన్ షాప్ డీలర్ల కమీషన్ అందించాలని అడ్డగూడూరు మండల రేషన్ షాప్ డీలర్లు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాప్ డీలర్ల మండల అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ. ప్రతిరోజు ఉదయం 7 నుండి రాత్రి 10 గంటల వరకు పారదర్శకంగా బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గత ఐదు నెలల నుండీ తమకు రావలసిన కమిషన్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామన్నారు. ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగష్టు నెలల రేషన్ షాప్ డీలర్ల కమీషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, సైదులు, రమేష్, యాదగిరి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన

*అడ్డగూడూరు, ఆగస్టు 25 ప్రభాత వార్త:*

మండల పట్టణ కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కాంచనపల్లి కస్తూర్బా గాంధీ విద్యార్థులకు సోమవారం అడ్డగూడూరు ఎస్ఐ వెంకట్ రెడ్డి ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థలు ర్యాగింగ్ పాల్పడడం అనేది తీవ్రమైన నేరమని, ఈ చర్యలతో విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడుతుందన్నారు. ర్యాగింగ్ నియంత్రణకు ప్రతి విద్యార్థిని సహకరించాలని కోరారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

*గుండాల, ఆగస్టు 25 ప్రభాతవార్త*



పార్టీ పిలుపు మేరకు బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు .మండల అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం నాయకులు ఎమ్మార్వో కు వినతిపత్రంఅందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ:గుండాల ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకలతో అభివృద్ధి చేసి, 24 గంటల వైద్య సేవలు అందించాలన్నారు. స్థానిక యువత చదువు కోసం ప్రభుత్వ ఇంటర్ కాలేజ్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిరుపయోగంగా ఉన్న అతిథి గృహం, బస్టాండు, సబ్ మార్కెట్ యార్డులు వాడుకలోకి రావాల్సిందిగా కోరారు. నూనె గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా గుర్తించాలి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనేక గ్రామాలలో శిలాఫలకాలకే పరిమితమైన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు నిర్మించాలని డిమాండ్ చేశారు. పపడాల శ్రీనివాస్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలని, అలాగే రైతు భరోసా నిధులను సంపూర్ణంగా అందించాల ని ఆయన డిమాండ్ చేశారు .అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గుండాలలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, 24 గంటల వైద్య సేవల కేంద్రాన్ని తిరిగి పునరుద్ధరించాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ ఇంటర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని, అతిథి గృహం, బస్టాండు, సబ్ మార్కెట్ యార్డులను వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. నూనె గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా గుర్తించాలని ,శిలాఫలకాలకే పరిమితమైన పనులను తక్షణమే ప్రారంభించాలని,అన్ని గ్రామాలకు సౌకర్యవంతమైన రహదారుల నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీజేపీజిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్యగుప్తా, జిల్లా కమిటీ సభ్యులు చేడ నాగయ్య, పార్టీ నాయకులు దివాకర్ రెడ్డి ,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## అంతర్జాతీయ స్థాయిలో క్రీడలు నిర్వహించడం అభినందనీయం

*భువనగిరి, ఆగస్టు 25, ప్రభాతవార్త*

అంతర్జాతీయ స్థాయిలో జిల్లా కేంద్రంలో టెన్నిస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన న్యూ డైమెన్షన్ టెన్నిస్ అకాడమీ సారథ్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించారు అండర్18 విభాగంలో బాలురు, బాలికల కోసం జరుగుతున్న ఈ పోటీల్లో దేశ, విదేశాల నుంచి 180 మంది క్రీడాకారులు పోటీ పడుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంబం అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, భువనగిరిలో ఇంత ప్రతిష్టాత్మక అంతర్జాతీయ స్థాయి టోర్నమెంట్ జరుగుతుండటం గర్వకారణమని,ఇది జిల్లా క్రీడా రంగానికి కొత్త ఊపిరి పోస్తుందన్నారు. ఈ క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంచి, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్లను తయారు చేస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అశోక్‌కుమార్ ప్రత్యేక అతిథిగా పాల్గొని, రాష్ట్రంలో టెన్నిస్ క్రీడ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను




వివరించారు. ఎన్‌డీటీఏ మేనేజింగ్ డైరెక్టర్ పులి మామిడి సుబాష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల కోసం క్రీడా వసతులను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యక్షుడు దిద్దీ బాలాజీ ప్రసంగిస్తూ తెలంగాణలో టెన్నిస్‌కు పునాదులు వేసిన ప్రముఖ ఆటగాడు రాజా నర్సింహరావు జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్‌లో అమెరికా, దక్షి ణ కొరియా, ఫ్రాన్స్ వంటి పలు దేశాల నుండి ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లు పాల్గొంటున్నారన్నారు. .

## పెండింగ్ కమిషన్ నిధులను విడుదల చేయాలని వినతి

*గుండాల, ఆగస్టు 25 ప్రభాతవార్త*

పెండింగ్ లో ఉన్న కమిషన్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు రేషన్ డీలర్లు నిరసన వ్యక్తం చేసి అనంతరంతహసిల్దార్ ఎస్.హరికృష్ణకు రేషన్ డీలర్ల సమస్యల వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడుహరికిషన్ మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుంచి పెండింగ్ లో ఉన్న కమిషన్ విడుదల చేయకపోతుండడంతో తాము తీవ్ర ఇబ్బం దులకుగురవుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి డీలర్ కు 5 వేలగౌరవ వేతనం,300 రూపాయల కమిషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూరపాటి పురుషోత్తం, స్వామి,అంజయ్య,నగేష్,మనోహర్, శ్రీరాములు, సువర్ణ, సరస్వతి, కౌసల్యతదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కుల పంపిణీ

త్రిపురారం. ప్రభాతవార్త: మండలంలోని పెద్దదేవు లపల్లి గ్రామానికి చెందిన ఇరువురి బాధితులకు రూ 80,000/ల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధిచెక్కులను సోమవారం ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన చందనబోయిన సాయి కుమార్ కు రూ 60000/, గుండాల కోటేష్ కు 20వేల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన ప్రైవేట్ కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయని ది పథకం పేదలకు వరం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబటి రాము, మాజీఉప సర్పంచ్ రామయ్య యాదవ్, గణేష్ నాయిని సంతోష్ కుమార్ తదితరులున్నారు.



## అభివృద్ధి పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యం

*మిర్యాలగూడ. ఆగస్టు 25 ప్రభాతవార్త:*



ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథకాల అమలే లక్ష్ యంగా పనిచేస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) అన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పథకాల అమలులో భాగంగా చేపట్టిన పనుల జాతరలో సోమవారం నియోజకవర్గం లోని మండలాలలో ని వివిధ గ్రామాలలో నూతనంగా నిర్మి స్తున్న అంగన్వాడి కేంద్రాల భవనాలకు శంకుస్థాపనలు చేశారు. అడవిదేవులపల్లి మండలంలోని బంగారి కుంట తండా, మొలక చర్ల, దామరచర్ల మండలంలోని బె ట్టే తండా, మిర్యాలగూడ మండలంలో తక్కెళ్ళపాడు, గ్రామాలలో నిర్మిస్తున్న అంగన్వాడి నూతన భవనాలకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా వేములపల్లి మండలంలోని సల్కునూర్, మాడుగులపల్లి మండలంలోని పాములపాడు గ్రామాలలో లో నూతన గ్రామపంచాయతీ భవనాలతో అంగన్వాడి భవనాలకు తక్కెళ్ళపాడు గ్రామంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో శాశ్వత వనరుల కల్పన కొరకు గ తేడాది వినూత్నంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల సమన్వయ సహకారంతోప్రవేశపెట్టిన పనుల జాతర కొనసాగింపులో భాగంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని అందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ ఆర్.మమత ఎంపీడీవో శేషగిరి శర్మ. డి ఈ వెంకటేశ్వరరావు. ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ వరలక్షి ్మ. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్. మండల కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్ గౌడ్. గ్రామ కార్యదర్శి కోడి రెక్క శైలజ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ అంతా నానో టెక్నాలజీదే

*నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 25 :*

భవిష్యత్ అంతా నానో టెక్నాలజీదేనని హైదరాబాద్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీకి చెందిన ప్రొఫెసర్ టి. రాధాకృష్ణన్ అన్నారు. సోమవారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో జీవశాస్త్రాల విభాగాల ఆధ్వర్యంలో"సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు జీవాశాస్త్రాల పాత్ర" అనే అంశంపై జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సదస్సు సావనీర్ ను ఆవిష్కరించారు. "నానోమెటీరియల్స్ అండ్ ది కెమిస్ట్రీ కనెక్షన్" అనే అంశంపై మాట్లాడారు. తన ప్రసంగంలో, ప్రొఫెసర్ రాధాకృష్ణన్ నానోటెక్నాలజీ ప్రయాణాన్ని వివరించారు. దీని మూలాలను వూట్జ్ స్టీల్, లైకర్గస్ చాలిస్ వంటి ప్రాచీన ఆవిష్కరణల నుండి నేటి ఆధునిక నానోసైన్స్ మరియు టెక్నాలజీ వరకు ఆయన వివరించారు. "పరిమాణం ముఖ్యమైనది" అని ఆయన ఉద్ఘాటించారు, ఎందుకంటే పదార్థాల లక్షణాలు నానోస్థాయిలో గణనీయంగా మారుతాయి. స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ, వంటి అధునాతన పరికరాలు అదృశ్య నానో ప్రపంచాన్ని అన్వేషించడానికి మార్గాలని ఆయన పేర్కొన్నారు.నానోపార్టికల్స్ సంశ్లేషణలో రసాయన శాస్త్ర అనుసంధానం, నానోకాంపోజిట్ల అభివృద్ధి, మరియు ఉత్ప్రేరకం, సెన్సార్లు, ఆరోగ్య సంరక్షణ, మరియు స్థిరమైన ఇంధన పరిష్కారాలలో వాటి విస్తృత శ్రేణి అనువర్తనాలపై కూడా వివరించారు. అంతకుముందు ప్రారంభ సమావేశంలో సభాధ్యక్షులు డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ ఫ్యాకల్టీ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ను అభినందించారు. సదస్సు సంచాలకులు డా. ఎం. అనిల్ కుమార్ సదస్సు లక్ష్యాలను వివరిస్తూ ఈ సదస్సు పరిశోధకులకు, అధ్యాపకులకు, మరియు విద్యార్థులకు అర్థవంతమైన విద్యా అవగాహనకు వేదికగా నిలుస్తుందని అన్నారు. నానోమెటీరియల్స్ మరియు స్థిరమైన అభివృద్ధి రంగంలో మరింత ఆవిష్కరణలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. తరువాత హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డా. రామాచారి స్థిరమైన అభివృద్ధికి జీవశాస్త్రాల పాత్ర మీద మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. అంతటి శ్రీనివాస్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. రవికుమార్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. ప్రసన్నకుమార్, బి. నాగరాజు, డా. బొజ్జ అనిల్ కుమార్, డా. జ్యోత్స్న, అధ్యాపకులు శివరాణి, డా. వెల్దండి శ్రీధర్, డా. భాగ్యలక్ష్మి ్మ, డా. మల్లేశం, సుధాకర్, డా. మునిస్వామి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతాంగానికి అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి

*నల్గొండ రూరల్ ఆగస్ట్ 25, ప్రభాతవార్త:*

రైతాంగానికి అవసరమైన యూరియాను అందించి పంట పొలాలను రక్షి ంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. సోమవారం నల్లగొండ మండల ఏవో శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కావలసినంత యూరియా సరఫరా చేయక వివక్ష చూపుతోందని, నెలరోజులుగా నాట్లు వేసిన రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సొసైటీలకు వచ్చిన యూరియాను అధికార పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు స్వాధీనం చేసుకుంటున్నారని,మార్కెట్లో యూరియా బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు విక్రయమవుతోందనిఆరోపించారు పైగా రైతులను పురుగు మందులు బలవంతంగా కొనాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని, తెలంగాణ ప్రభుత్వం



రైతుల కోసం పోరాడాలని వారు డిమాండ్ చేశారు. ఖరీఫ్‌కు ముందు యూరియా స్టాక్ సరిపడా ఉందని అధికారులు చెప్పినా, ఇప్పుడు అది ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. అక్రమ నిల్వలు చేస్తున్న దళారులు, వ్యాపారస్తులపై తనిఖీలు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న, మానుపాటి ఎల్లయ్య, కుడుతాల భూపాలు, వెంకన్న, నరసింహ, రాములు తదితరులున్నారు.

# ప్రభుత్వం ఆశాలకు ఫిక్స్డ్ వేతనం18 వేలు నిర్ణయించాలి

*నల్గొండ టౌన్ ఆగస్టు 25, ప్రభాతవార్త:*

ఆశాలకు పనిభారం, టార్గెట్స్ తగ్గించాలి.సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ ్మనారాయణ. దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల ్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిక్స్డ్18 వేల వేతనం నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ ్మనారాయణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాటికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ..డిఎంహెచ్ఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేసి వినతిపత్రం అందజేయగా తన పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తానని డిఎంహెచ్ఓ హామీ ఇచ్చారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం కనీస వేతనం26 వేల ఇవ్వాల్సి ఉండగా 9,500/ పారితోషకాలు మాత్రమే ఇస్తూ ఆశాల శ్రమను ప్రభుత్వాలే దోపిడీ చేస్తున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా ఆశాలకు ఒకే జాబ్ చార్ట్ ఉండాలని, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఎన్ హెచ్ ఎం స్కీము ను బలోపేతం చేయాలని అనేక ఉద్యమాలు ఆశాలు చేశారని తెలిపారు. జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనడంతో భయపడిన ప్రభుత్వం పార్లమెంట్ లో1500/పారితోషికాలు పెంచుతామని ఈ మాత్రం ప్రకటనైనా చేసిందని అన్నారు. పిక్స్డ్ వేతనం వచ్చేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే 18 వేల ఫిక్స్డ్ వేతనం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆశాలు పనిచేయడం లేదని వాళ్ళ పారితోషకాలు తగ్గించాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇచ్చిన హామీ అమలు కోసం భవిష్యత్తు లో పోరాడుతామని అన్నారు. జిల్లాలో ఆశా వర్కర్లపై తీవ్రమైన పని భారం పెరిగిందని దీంతోపాటు అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. టీవీ స్ఫుటం డబ్బాలు, ఏఎన్ సి టార్గెట్స్, సబ్ సెంటర్ డ్యూటీలు, పల్లె దావకాన లో ఊడ్చే పని, టాయిలెట్ లో నీళ్లు పెట్టడం, ఆన్లైన్ వంటి పనులతో వేధింపులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

# నాయకునితండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఫ్యూచర్ స్టార్ టీం బెంచీలు బహుకరణ

*ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ ఆగస్టు 25:*

మండలంలోని నాయకుని తండా ప్రాథమిక పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం టీం లీడర్ మేరావత్ శివ ఆధ్వర్యంలో నాయకుని తండా ఫ్యూచర్ స్టార్ టీం బెంచీలు బహుకరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులు మేరావత్ ముని నాయక్ హాజరు అయి, వారు మాట్లాడుతూ ఫ్యూచర్ స్టార్ టీం సొంత ఊరుకి సేవ చేయాలని తపన తో దాతలుగా ముందు వచ్చి స్కూల్ పిల్లలకు సుమారు 50,000 వేల రూపాయలతో 50బెంచీలు బహుకరించినందుకు వారికి అభినందనలు తెలియజెసినారు.ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లో మరెన్నో చేపట్టాలని టీం ను సూచించారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు అంజిబాబు ఫ్యూచర్ స్టార్ టీం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయ క ులు బిచ్యాలు నాయక్, నాగేందర్ నాయక్, బిచ్యా నాయక్, శౌరి నాయక్, రంగసాయి, పాండు, ఫ్యూచర్ స్టార్ టీం రమేష్, కృష్ణ, ముని,రాజశేఖర్, ఉపాధ్యాయులు రాజేష్, తావుర్య, మృదుల, ఆయా బుజ్జి,బురి పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు భూములని కేటాయించెంత వరకు ఉద్యమిస్తాం సిపిఎం

*ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ ఆగస్టు 25:*

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సీపీఎం తిరుమలగిరి సాగర్ మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం మండల తాసిల్దార్ ని కలిసి కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసి మండల అభివృద్ధి చేయాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సుమారు 2 సంవత్సరాలు గడుస్తున్న కాలయాపన చేస్తున్నారు కానీ ఒక్క కార్యాలయానికి కూడా నాంది పలకకుండ అద్దె భవనాల్లో కాలం దాటవేస్తున్న వైనం ప్రభుత్వ భూముల మీద 2 నెలల క్రితం తిరుమలగిరి తాసిల్దార్ కి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇలాంటి నిరక్ష ్యంగా వ్యవహరించే తాసిల్దారుపై తగు చర్యలు తీసుకోనీ ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసి మండల అభివృద్ధిలో తోడ్పడవలసిందిగా కోరారు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ తిరుమలగిరి సాగర్ కమిటీ పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కార్యదర్శి రవి సీనియర్ నాయకులు పల్లన్న కమిటీ సభ్యులు జగదీష్ శివ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల జన్మదిన వేడుకలు

*నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 25 :*



నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ సంప్రదాయ నృత్యాలు, సంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. వివిధ పండ్లతో తయారుచేసిన గజమాలను క్రేన్ సాయంతో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి అలంకరించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ప్రారంభించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రవీందర్ కుమార్, జడ్పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు, బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు, గాదరి కిషోర్ కుమార్, నల్లమోతు భాస్కరరావు, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్ కుమార్, రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, చకిలం అనిల్ కుమార్, హుజూర్ నగర్ పార్టీ ఇంచార్జ్ వంటెద్దు నరసింహారెడ్డి, కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్ యాదవ్ కేక్ కట్ చేసే కంచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, నిరంజన్ వలి, కంచనపల్లి రవీందర్ రావు, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ మాజీ ఎంపీపీ, ఎస్కె కరీం పాషా, నారబోయిన బిక్షం, మైనం శ్రీనివాస్, లోడంగి గోవర్ధన్ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, దోటి శ్రీనివాస్, రావుల శ్రీనివాసరెడ్డి గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, కందుల లక్ష ్మయ్య, బడుపుల శంకర్, జమాల్ ఖాద్రి, రంజిత్, యాట జయప్రద రెడ్డి, వనపర్తి జ్యోతి, కోండ్ర స్వరూప, మర్రి రేణుక, కొప్పోలు విమలమ్మ తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# లెప్రసీ హెల్త్ సెంటర్ లో అన్నదానం

*నల్లగొండ, ప్రభాతవార్త,*



ఆగస్టు 25:నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలోని 8వ వార్డు లెప్రసీ హెల్త్ సెంటర్ సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి ముఖ్యఅతిథిగా హాజరై జనపాల గణేష్ రవి నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పెన్నులు, బహుకరించారించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనపాల గణేష్, రవి నాయక్, రాజు, అభిలాష్, సాలయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

## ..ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి డిండి సీఐ బీస

*చందంపేట ప్రభాత వార్త ఆగస్ట్ 25*

వినాయక చవితి సందర్భంగా ఉమ్మడి చందంపేట మండలం అని గ్రామపంచాయతీ లోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చందంపేట ఎస్సై లోకేష్ డిండి ఎస్ఐ నేరడిగుమ్ము ఎస్ఐ నాగేంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు పెట్టేవారు పోలీస్ స్టేషన్లో ఖచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలు పెట్టకూడదని సూచించారు. రాత్రి వేళల్లో గుంపులుగా ఉండి ప్రజలను ఇబ్బందులకు గురిచేయొదన్నారు. విద్యుత్ వైర్ల కింద మండపాలు, విగ్రహాలు పెట్టకూడదన్నారు.